ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం 5
శనివారం 23, మార్చి 2024


ఎమ్మెల్యే రాంబాబుతోపాటు ప్రచారంలో వలంటీర్ జమ్ముల బాబు

వైసీపీ ప్రచారంలో తాడివారిపల్లె వలంటీర్లు

ఎమ్మెల్యే రాంబాబుతో కలిసి పర్యటన

తర్లుపాడు, మార్చి 22 : మండలంలోని తాడివారిపల్లెలో మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇద్దరు వలంటీర్లు పాల్గొన్నారు. అన్నా రాంబాబు వెంట ఉండి తాడివారిపల్లె వలంటీర్లు ఆవులమంద వెంకటేశ్వర్లు, జమ్ముల బాబు ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వలంటీర్లు ఎలాంటి ప్రచార కార్యక్రమంలో పాల్గొనకూడదనే ప్రభుత్వ ఆదేశాల ఉన్నప్పటికీ వలంటీర్లు లెక్కచేయకుండా వైసీపీ నాయకులకు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాజకీయ వలంటీర్లు

- జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రచారం
- అధికార పార్టీ సేవల్లో పునీతులవుతున్నారు
- రాజకీయ నాయకులకన్నా ముందుంటున్నారు
- కోడ్ ఉల్లంఘన అని తెలిసీ పట్టించుకోని వైనం
- అధికారికంగా నలుగురి మీదనే వేటు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 22 : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా వలంటీర్లు పట్టించుకుంటున్న పరిస్థితి లేకుండాపోయింది. వలంటీర్లు రాజకీయ నాయకులతో కలిసి పర్యటించరాదని స్పష్టమైన ఆదేశాలు సీఈసీ ఇచ్చినా లెక్కచేయడం లేదు. నిబంధనలు తమకు వర్తించవనే ధృక్పథంతో అధికారపార్టీకి అనుకూలంగా ప్రచార కార్యక్రమంలో మునిగితేలుతున్నారు. అధికారం నాయకుల చేతుల్లో ఉందని, తమను ఎవ్వరు ఏమి చేయలేరన్న అహంకారంతో వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని పలుప్రాంతాల్లో అధికారపార్టీ ముఖ్యనాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాల్లో పార్టీ కండువాలు వేసుకుని మరీ పాల్గొంటున్నా వలంటీర్లపై చర్యలు మాత్రం శూన్యంగా ఉంది. నాలుగైదు రోజుల నుంచి పొదిలి, మార్కాపురం, దర్శి, కొమరోలు, సింగరాయకొండ, పీసీపల్లి, తాళ్లూరు తదితర మండలాల్లో వలంటీర్లు ఆ పార్టీ నాయకుల తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అది భిన్నం. వలంటీర్లు గ్రామాల్లో కేవలం ప్రభుత్వ కార్యకలాపాలను మాత్రమే నిర్వహించాలి. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత వారు ఆ కార్యకలాపాలకు దూరంగా ఉంచాలని అధికారులను సీఈసీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వారు అధికారిక కార్యకలాపాలు నిర్వహించడం లేదు. డివైస్‌లు కూడా వెనక్కి ఇచ్చారు. అధికారుల ఆదేశాలను ధిక్కరించి ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించడంతోపాటు కుటుంబాల వారీగా ఏ పార్టీకి చెందిన వారు అనే విషయాన్ని కూడా వెల్లడిస్తున్నారు. వలంటీర్లు అనుసరిస్తున్న విధానాలపై రోజు పత్రికల్లో ఫొటోలతో సహా వార్తలు వస్తున్నా వారిపై చర్యలు తీసుకునే విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 30మందికిపైగా వలంటీర్లు కోడ్‌ని ఉల్లంఘించి ప్రచారంలో పాల్గొన్నారు. వారిపై చర్యలు శూన్యం. మండల స్థాయిలో వలంటీర్లను తొలగించినట్లు మండల స్థాయి అధికారులు పత్రికా ప్రకటనలు ఇస్తున్నా జిల్లా స్థాయికి మాత్రం ఆ నివేదికలు పంపని పరిస్థితి ఏర్పడింది. అధికారికంగా జిల్లా స్థాయి నుంచి కేవలం నలుగురు వలంటీర్లు మాత్రమే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినట్లు ఎన్నికల కమిషన్‌కు జిల్లా అధికారులు నివేదించారంటే జిల్లాలో పరిస్థితి ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు. పొదిలి, తాళ్లూరు, సింగరాయకొండ మండలాల్లో మాత్రమే నలుగురు వలంటీర్లు ఎన్నికల్ కోడ్‌ను ఉల్లంఘిస్తే తొలగించినట్లు ఉన్నతాధికారుల నివేదికను బట్టి తెలుస్తోంది. వాస్తవ రూపంలో చూస్తే ఇప్పటివరకు వందల మందికిపైగా వలంటీర్లు అధికారపార్టీ సేవల్లో కొనసాగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. వలంటీర్లు ద్వారా వైసీపీ నేతలు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నా అడ్డుకట్ట వేయడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వైసీపీ కండువా కప్పుకున్న వలంటీర్‌పై వేటు

సస్పెండ్ చేసిన ఎంపీడీవో

పుల్లలచెరువు, మార్చి 22 : మండలంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వలంటీర్‌పై ఎంపీడీవో విలియమ్స్ శుక్రవారం వేటు వేశారు. గురువారం ఎర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నరజాముల తాండ పంచాయతీలోని మురికిమల్ల వలంటీరు రమావత్ వెంకటేశ్వరనాయక్ పార్టీ కండువ కప్పుకున్నాడు. దీనిపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. ఈ నేపథంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కింద ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పుల్లలచెరువు ఎంపీడీవో విలియమ్స్ వలంటీరును విధుల నుంచి శాశ్వతంగా తొలగించారు. అధికారులు, వలంటీర్లు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్‌ఈసీ కన్నెర్రతో కదలిక



పోలీసులను అప్రమత్తం చేసిన ఎస్పీ

పెండింగ్ ఫిర్యాదులపై ఆరా

ఒంగోలు(క్రైం), మార్చి 22 : జిల్లాలో శాంతిభద్రతలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎస్‌ఈసీ) కన్నెర్ర నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. గిద్దలూరు మండలంలో జరిగిన టీడీపీ నేత మునయ్య హత్య రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు పుట్టించిన విషయం తెలిసిందే. హత్యోదంతాన్ని సీరియస్‌గా పరిగణనలోకి తీసుకున్న ఎస్‌ఈసీ నేరుగా ఎస్పీ పరమేశ్వరరెడ్డి తన ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఈ మేరకు వివరణ తీసుకుంది. కాగా అందరూ అప్రమత్తంగా ఉండాలంటూ పోలీసు అధికారులకు ఎస్పీ పరమేశ్వరరెడ్డి మౌఖిక హెచ్చరికలు గురువారం జారీచేశారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కోరారు. గత ఐదు నెలల్లో రాజకీయ వివాదాలకు సంబంధించి పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదులు పెండింగ్ ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు. ఫిర్యాదులు ఉంటే విచారణ చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీచేశారు. హింసాత్మక ఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. గత 15 ఏళ్లలో ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనల ఆధారంగా ఆయా గ్రామాలపై దృష్టిసారించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసి అక్రమ మద్యం, గంజాయి, ఓటర్లను ప్రలోభపరిచే ఇతర సామగ్రిని జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.

డ్రగ్ మాఫియా వైసీపీదే!

- టీడీపీపై విషప్రచారం సహించం
- యువత భవితను చిదిమేస్తున్న జగన్
- దామచర్ల జనార్దన్ విమర్శ


దామచర్ల జనార్దన్

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 22 : మాఫియాగా మారిన వైసీపీ వారు రాష్ట్రాన్ని డ్రగ్ అడ్డాగా మార్చేశారని, కానీ సోషల్ మీడియా ద్వారా సీఎం జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగా ఆ వ్యవహారాన్ని తెలుగుదేశం పార్టీకి ఆపాదించే కుట్ర చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ ధ్వజమెత్తారు. ఇలాంటి విషప్రచారాన్ని సహించబోమని హెచ్చరించారు. వైసీపీ పాలకులు యువత భవిష్యత్‌ను చిదిమేశారని శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. విశాఖలో దొరిగిన భారీ కొకైన్ మాఫియా అంతా జగన్ పార్టీవారేనన్నారు. పూర్ణచంద్రరావు వైసీపీ సీనియర్ నాయకుడని, కూనం కుటుంబం మొత్తం వైసీపీ వ్యవస్థాపక సభ్యులే అని ఆయన పేర్కొన్నారు. వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం వైసీపీ సీనియర్ నేత అని, అతనికి విజయ్‌సాయిరెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. డ్రగ్ మాఫియాతో ఎలాంటి సంబంధం లేకుండానే బ్రెజిల్ దేశాధ్యక్షుడికి విజయ్‌సాయిరెడ్డి ఎందుకు ట్వీట్ చేశారని ప్రశ్నించారు. సీబీఐ అధికారుల విధులకు ఏపీ పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు ఆటంకాలు కల్పించారని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో మొదటిస్థానంలో ఉన్న ఏపీని జగన్‌రెడ్డి గంజాయి, డ్రగ్స్ రవాణాలో మొదటి స్థానానికి చేర్చాడన్నారు. గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్లు విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి కీలకంగా వ్యవహరించాడన్నారు. ఇప్పుడు ఏకంగా డ్రై ఈస్ట్‌తో కలిపి రూ.50వేల కోట్లు విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొన్న విషయాన్ని మరువొద్దని చెప్పారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలోనే ఉన్నాయన్నారు. బ్రెజిల్ నుంచి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారని తెలిసి జగన్‌రెడ్డి తన అధికారులను పంపారా? అని ప్రశ్నించారు. వీటితోపాటు జగన్ డ్రగ్ మాఫియాపై 23 అంశాలపై దామచర్ల విమర్శలు చేశారు.


చెరువుకొమ్ముపాలెం వద్ద ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి సాగిస్తున్న నిర్మాణాలు

పేదల ముసుగులో కబ్జా

ఒంగోలులో వైసీపీ నేతల భూకబ్జాలు మళ్లీ మొదలయ్యాయి. కొద్దినెలల క్రితం వరకు నగరలో ఖాళీస్థలం కనిపిస్తే కాజేసిన అధికారపార్టీ నేతలు ఆంధ్రజ్యోతి వరుస కథనాలతో అడ్డంగా బుక్కయ్యారు. అయితే గతం వారంరోజులుగా ఒకవైపు అధికారులు ఎన్నికల విధుల్లో హడావుడిగా ఉండగా, మరోవైపు నేతలంతా ప్రచారంలో మునిగిపోయారు. దీంతో సందట్లో సడేమియా అన్నట్లుగా ఆక్రమణలకు తెరలేపారు. అయితే పేదల ముసుగులో భూఆక్రమణకు తెరలేపడం గమనార్హం. ఏకంగా మేయర్ గంగాడ సుజాత ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లో ఈ ఆక్రమణల తంతు నడుస్తోంది. దాదాపు రూ.5కోట్ల విలువైన భూమిని పేదలకు స్థలాల పేరుతో కాజేసే యత్నం జరుగుతోంది. అడ్డుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తిచూడకపోవడం గమనార్హం.

- మేయర్ ఆధ్వర్యంలో మళ్లీ ఆక్రమణలు..!
- ఎన్నికల వేళ ఇష్టారాజ్యంగా ఇళ్ల నిర్మాణాలు
- ఆ స్థలం విలువ రూ.5 కోట్లు పైమాటే
- చెరువుకొమ్ముపాలెం రోడ్‌లో వారంరోజులుగా పనులు

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 22: మేయర్ గంగాడ సుజాత ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లో మళ్లీ ఆక్రమణల పర్వం నడుస్తోంది. చెరువుకొమ్ముపాలెం వెళ్లే మార్గంలో జాతీయ రహదారి పక్కనే పెళ్లూరు సర్వే నెం.196లో 2.30 ఎకరాల స్థలంపై కన్నుపడింది. సుమారు రూ.5కోట్లు విలువ చేసే భూమిని కాజేందుకు గత వారం రోజులుగా రేయింబవళ్లు పనులు జరుగుతున్నాయి. అయితే మేయర్ ఇటీవల వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో త్రోవగుంట వద్ద మండువవారిపాలెం పంచాయతీ పరిధిలో మహానాడు నిర్వహించిన భూమిని ఆక్రమించి కాజేసే ప్రయత్నం చేయగా, ఆంధ్రజ్యోతి ఆ అక్రమాన్ని వెలుగులోకి తెచ్చింది. తామేమీ ఆక్రమించలేదని, కేవలం బాధితునికి సహాయపడటానికి మాత్రమే జీపీఏ రాయించుకున్నామని ఆమె ప్రెస్‌మీట్లు పెట్టి మరీ బుకాయించిన విషయం తెలిసిందే. చివరకు పైనుంచి ఒత్తిళ్లు పెరగడంతో ఆ జీపీఏను రద్దుచేసుకుంటున్నట్లు ప్రకటించారు. అలాగే ఇటీవల కాలంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇటీవల కాలంలో సచివాలయ సెక్రటరీలను సమావేశానికి పిలిచి గిఫ్టులతో పాటు వస్త్రాలు అందజేయడం, దీనిపై ఎన్నికల కమిషన్ సీరియస్ అవ్వడం తెలిసిందే. ఈ క్రమంలోనే నిబంధనలు ఉల్లంఘించిన పలువురు సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. పెద్దల ప్రాపకం కోసం చిరుద్యోగులను ఆమె బలిచేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

యథేచ్ఛగా పనులు.. కన్నెత్తిచూడని అధికారులు

తాజాగా చెరువుకొమ్ముపాలెం వెళ్లే మార్గంలో ఉత్తరం వైపున గతంలో కోర్టు వివాదంలో ఉన్న భూమిలో ఇళ్లు నిర్మించి, ఆక్రమించేందుకు ఆమె పూర్తి సహకారం అందించారు. ఇదే విషయాన్ని పలువురు ప్రశ్నించినా, అధికారాన్ని అడ్డుపెట్టుకుని మరీ యథేచ్ఛగా పనులు చేస్తుండటంపై ఇప్పుడు నగరంలో చర్చనీయాంశమైంది. అయితే రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులకు అన్నీ తెలిసినా కనీసం ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంపైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సాధారణంగా ఎవరైనా ఇల్లు నిర్మించుకుంటే వారి మధ్య ఒకటి, రెండు అడుగుల హద్దుల వివాదం నడుస్తుంటే అధికారులు ఇట్టే వచ్చి వాలిపోతారు. తాము పరిశీలించి, వాస్తవాలు తేల్చేవరకు నిర్మాణాలు చేపట్టకూడదంటారు. అలాంటి అధికారులు ఇప్పుడు పత్తా లేకుండాపోయారు. కళ్ల ముందు కోట్లు విలువ చేసే భూమి కబ్జాకు గురవుతుంటే కనీసం కన్నెత్తి చూడకపోవడంలో ఆంతర్యం ఏమిటనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో ఆ అధికారులకు వాటాలు ఉన్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకించి ప్రథమ మహిళ హోదాలో ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన మేయర్ ఏకంగా ఆక్రమణలకు అన్నీతానై అండదండలు అందించడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. వాస్తవానికి ప్రభుత్వ భూములకు రక్షణ కంచెలు వేసి, కాపాడాల్సిన అధికారులే మౌనం వహిస్తున్నారు. గత కొద్దిరోజులుగా గుట్టుచప్పుడు కాకుండా జరిగిన ఆక్రమణలు ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఇక రెండు నెలలు తమను పట్టించుకునేవారు ఉండరు. ఆ వైపు వచ్చేవారు ఉండరనే ధీమాతో యథేచ్ఛగా పనులు చేపడుతున్నారు.

పేదలకు ఇళ్లు ఇవ్వాలన్నదే ఉద్దేశం: మేయర్

ఆక్రమణలపై మేయర్ గంగాడ సుజాతను వివరణ కోరగా, డివిజన్‌లోని చెరువుకొమ్ముపాలెంలోని కొందరు పేదలు తమకు సొంతిళ్లు లేవని, పట్టాలు ఇవ్వాలని తనను కోరారని తెలిపారు. పరిశీలించి అర్హులైన వారికి ఇస్తామని మాట ఇచ్చానని వెల్లడించారు. అందులో భాగంగానే వారు ఆ స్థలంలో ఇళ్లు నిర్మించుకుంటున్నారని స్పష్టం చేశారు. పట్టాలు కోరిన వారి ఆధార్, రేషన్‌కార్డు ఇవ్వాలని అడిగామన్నారు. వారి జాబితాను తహసీల్దారుకు పంపించి, అర్హులను గుర్తించి పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. అధికారులు సర్వే చేసి, లేఅవుట్ వేసి, పట్టాలు ఇచ్చిన తర్వాత ఇళ్లు కట్టుకోవాలి కదా.. ఇలా ఏమీ లేకుండా కోడ్ వచ్చాక ఆగమేఘాలపై నిర్మాణాలు చేపట్టడం ఆక్రమణల కిందకు వస్తుంది కదా అని అడగ్గా, అది వాస్తవమే కానీ, పట్టాలు ఇచ్చేవరకు వారు ఆగడం లేదని మేయర్ పేర్కొన్నారు. పైగా కొప్పోలు రోడ్‌లో కోన్నేళ్లుగా ఆక్రమణలు జరుగుతున్నాయి. చాలాసార్లు ఫిర్యాదులు కూడా వచ్చాయి. మరి దాని గురించి ఎవరూ మాట్లాడటం లేదని మేయర్ ఎదురు ప్రశ్నించడం గమనార్హం.

ఆత్మీయ సమావేశాలు..

సాదర ఆహ్వానాలు

- పాత వారిని కదిలిస్తూ...కొత్త వారిని చేర్చుకుంటూ
- సాయంత్రం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం
- దూసుకెళ్తున్న టీడీపీ అభ్యర్థులు

ఒంగోలు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో టీడీపీ అభ్యర్థులు జోరు మీద ఉన్నారు. రాత్రింబవళ్లు ఎన్నికల సంబంధ కార్యక్రమాలతోనే గడుపుతున్నారు. ఒకవైపు ఇప్పటికే పార్టీలో ఉన్న కార్యకర్తలు, క్షేత్రస్థాయి నాయకులను కదిలిస్తూ, మరోవైపు పార్టీలోకి వచ్చేవారికి సాదర ఆహ్వానం పలికి చేర్చుకుంటున్నారు. ఇలా పగటిపూట గడుపుతూ సాయంత్రమయ్యేసరికి ఏదో ఒక ప్రాంతంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలన, అభివృద్ధి లేమిని అలాగే టీడీపీ తరఫున ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ సాగుతున్నారు. వివిధ వర్గాల ప్రజల నుంచి సానుకూల స్పందన లభించడంతోపాటు ఇప్పటివరకు స్తబ్ధతగా ఉన్న కేడర్ కూడా ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. జిల్లా అంతటా శుక్రవారం కూడా ఇలాంటి వాతావరణమే కనిపించింది. శుభకార్యాలు అధికంగా ఉండటంతో వాటికి హాజరవుతూనే ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కూడా సీరియస్‌గానే నిర్వహిస్తున్నారు. ఒంగోలులో మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఉదయం 8, 9 డివిజన్లలో విడివిడిగా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. సాయంత్రం నగరంలోని అన్నవరప్పాడు ప్రాంతంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కొండపి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ స్వామి సింగరాయకొండ, జరుగుమల్లి మండలాల్లో నాయకులతో సమావేశాలు నిర్వహించగా యువనేత దామచర్ల సత్య టంగుటూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. టీడీపీ లోక్‌సభ అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న మాగుంట రాఘవరెడ్డి కూడా పాల్గొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో వివిధ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ ఆ సమయంలోనే స్థానిక నేతలతో భేటీలు నిర్వహించారు. గిద్దలూరులో మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సమక్షంలో భారీగా వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు. బేస్తవారపేట మండలం జేసీ అగ్రహారానికి చెందిన 50 కుటుంబాలు అలాగే అర్థవీడు మండలం పెద్దకందుకూరుకు చెందిన మాజీ సర్పంచ్ చేగిరెడ్డి సుబ్బారెడ్డితోపాటు మరో 60 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. వైపాలెం అభ్యర్థి ఎరిక్షన్‌బాబు సమక్షంలో పుల్లలచెరువు మండలం కవలకుంట్లకు చెందిన పలువురు వైసీపీకి చెందిన వారు టీడీపీలో చేరారు. మార్కాపురంలో అక్కడి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరగ్గా పార్లమెంట్ అభ్యర్థి రాఘవరెడ్డి కూడా పాల్గొన్నారు. కనిగిరి నియోజకవర్గంలో కనిగిరి పట్టణం, పామూరులలో స్థానిక నేతలు బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు.


ఎంపీ మాగుంట సమక్షంలో టీడీపీలో చేరిన కేశవరాజు కుంటవాసులు

ఓపెన్ కాపీయింగ్

- కొన్ని కేంద్రాలలో అక్రమాలు
- పాస్ గ్యారెంటీ పేరుతో భారీగా వసూలు
- సహకరిస్తున్న పరీక్షల అధికారులు

ఒంగోలు(విద్య), మార్చి 22: జిల్లాలో జరుగుతున్న ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో కొన్ని కేంద్రాల్లో జోరుగా కాపీయింగ్ జరుగుతోంది. కాపీయింగ్‌ను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకున్నామని అధికారులు చెప్తున్నా యథేచ్ఛగా అక్రమాలు జరుగుతూనే ఉంది. పరీక్షల ప్రారంభం రోజే సింగరాయకొండ, కంభం, రావిపాడు, గిద్దలూరు ప్రాంతాల్లో జోరుగా కాపీయింగ్ జరిగింది. కొందరు దళారులు ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల నుంచి పాస్ గ్యారెంటీ పేరుతో రూ.10వేల నుంచి రూ.15వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. పరీక్ష ప్రారంభం కాగానే ప్రశ్నపత్రాలలో వచ్చిన ప్రశ్నలు బయటకు తెచ్చి వాటికి సమాధానాలు రాసి లోపలకు పంపుతున్నారు. జిల్లాలో ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ 10వ తరగతి పరీక్షలకు 16,60 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరికి తొమ్మిది కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాపీయింగ్ నిరోధించేందుకు తొమ్మిది ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ఇంటర్ పరీక్షలకు 5,258 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరికి 25 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓపెన్ స్కూలు సొసైటీ పరీక్షలపై ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. అదేవిధంగా పరీక్షల్లో కాపీయింగ్, ఇతర అవకతవకలకు పాల్పడితే యాక్ట్ 25 ప్రకారం జైలుశిక్ష, ఇతర కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నా లెక్కచేయడం లేదు. కొన్ని కేంద్రాల్లో చీఫ్‌లు, డీఓలు, ఇన్విజిలేటర్లు కాపీయింగ్‌కు సహకరిస్తూ పరీక్షల ప్రక్రియను ప్రహసనంగా మార్చారన్న విమర్శలు ఉన్నాయి.

ప్రశాంతంగా పది పరీక్షలు

ఒంగోలు(విద్య), మార్చి 22 : జిల్లాలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శుక్రవార గణితం పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 29,287 మందికి గాను 28,987 మంది హాజరు కాగా 300మంది గైర్హాజరయ్యారు. ప్రైవేటు విద్యార్థులు 870 మందికి గాను 292మందికిగాను 578 మంది గైర్హాజరయ్యారు. 75 కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. పరీక్షల పరిశీలకులు ఎంఆర్. ప్రసన్నకుమార్ ఏడు కేంద్రాలను, డీఈవో సుభద్ర ఐదు కేంద్రాలను తనిఖీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు 93 కేంద్రాలను సందర్శించారు. పరీక్షల్లో ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో తెలిపారు.

సమష్టిగా పనిచేద్దాం..టీడీపీని గెలిపించుకుందాం !

- ఒంగోలు అభ్యర్థి దామచర్ల పిలుపు
- 8, 9 డివిజన్లలో విస్తృత పర్యటనలు
- తెలుగుదేశం శ్రేణులతో సమావేశాలు


కమ్మపాలెంలో మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్


అన్నవరప్పాడులో ప్రచారం నిర్వహిస్తున్న దామచర్ల, నాయకులు

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 22: త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీ ఓటమే ధ్యేయంగా, తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తీసుకురావడం కోసం ప్రతి డివిజన్‌లోనూ ప్రజల్లోకి వెళ్ళాలని ఆ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనార్దన్ స్పీడు పెంచారు. నిరంతరం శ్రేణులతో కలిసి నగరంలో పర్యటిస్తూ బిజీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక 8వ డివిజన్ కమ్మపాలెంలోను, అలాగే 9వ డివిజన్‌లోని కొప్పోలురోడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి పార్టీ నాయకులతో సమావేశమైన దామచర్ల మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సైకో పాలనలో టీడీపీ శ్రేణులను అన్ని విధాలుగా ఇబ్బందులు పెట్టారని ఆరోపించారు. అన్యాయంగా కేసులు పెట్టి ప్రశ్నించే గొంతులను అణిచివేశారని విమర్శించారు. అయితే సైకోపాలనకు చరమ గీతం పాడే సమయం వచ్చిందని, వైసీపీని శాశ్వతంగా ఇంటికి పంపేందుకు అందరూ సన్నద్ధం కావాలని కోరారు. ఇందు కోసం టీడీపీకి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం కార్యకర్తలు అందరూ కష్టపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకించి టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి పొత్తుతో ప్రజల మధ్యకు వెళుతున్నామని, కూటమిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజలకు సంక్షేమం అందించేందుకు పెట్టుకున్న పొత్తులను వివరించాలని తెలిపారు. ఇదే సమయంలో గడిచిన ఐదేళ్ళ వైసీపీ పాలనలో ప్రజలు పడిన ఇబ్బందులను వారికి గుర్తు చేస్తూ, టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు చేరువ చేయాలని కోరారు. అందరి ముందు ఉన్న ఏకైక లక్ష్యం టీడీపీ ప్రభుత్వాన్ని తీసుకురావడమే అన్నారు. ఆయా డివిజన్‌లలో జరిగిన సమావేశాల్లో నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, ఎఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, సంద్రపాటి వర్ష్‌వర్ష్, నాయకులు బైరపునేని తిరుపతి రావు, సీతయ్య, క్లస్టర్ ఇన్‌చార్జులు పాలూరి వెంకటేశ్వర రెడ్డి, షేక్ కపిల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

15వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం

ప్రజలకు సేవ చేసేందుకు, నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం కల్పించాలని టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ కోరారు. జనం కోసం జనార్దన్ కార్యక్రమాన్ని శుక్రవారం 15వ డివిజన్‌లోని అన్నవరప్పాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల ఇంటింటి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల ఆశీస్సులతో తాను 2014లో ఎమ్మెల్యేగా గెలిచానని, ఒంగోలుకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తనకు మరో అవకాశం కల్పించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే టీడీపీ అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్ళు ఇస్తామన్నారు. సొంతిల్లు లేని వారికి 2 సెంట్లు భూమి కూడా ఇస్తామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని, అయితే వైసీపీ వాటిని రద్దు చేసిందని విమర్శించారు. విజ్ఞులైన ఓటర్లు టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరరావు, మంత్రి శ్రీనివాసరావు, బండారు మదన్, పోగుల శివ ప్రసాద్, గడ్డం మహేష్, లక్కవరపు అరుణ, మల్లిబాబు, మలగా రమేష్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై
నిరంతరం పర్యవేక్షించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 22 : సి-విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కారం అవుతున్న తీరును కలెక్టర్లు నిరంతరం వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. ఎన్నికల సంబంధిత అంశాలపై శుక్రవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఓటరను ప్రభావితం చేసేలా వినియోగించే అవకాశం ఉన్న డబ్బు, ఇతర వస్తువులను సీజ్ చేసే విషయంలో ఎస్పీలతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారం అప్పగించేందుకు తక్షణమే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఎంసీసీ నివేదికలను సమగ్రంగా ప్రతిరోజు ఉదయం తమ దృష్టికి తీసుకోవాలన్నారు. పెండింగ్ క్లెయిమ్స్‌ను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ జిల్లాలో ఫారం-6 దరఖాస్తులు 5850 ఉన్నాయని కమిషన్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈనెల 16వతేదీ వరకు ఫారం-7 దరఖాస్తులు 884, ఫారం-8 దరఖాస్తులు 865 పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వీటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సెక్టార్ ఆఫీసర్లకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారాలు అప్పగించేందుకు సంబంధించిన ప్రతిపాదనలను కాన్ఫరెన్స్ అనంతరం సీఈవో కార్యాలయానికి కలెక్టరేట్ నుంచి అధికారులు పంపించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డీఆర్వో ఆర్.శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలి


మాట్లాడుతున్న వీరయ్యచౌదరి

నాగులుప్పలపాడు, మార్చి 22 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సంతనూతలపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయాలని ఆ పార్టీ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కోరారు. శుక్రవారం రాత్రి తిమ్మసముద్రంలో టీడీపీ కార్యకర్తల సమావేశం గ్రామ అధ్యక్షుడు మంగమూరి మధుబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వీరయ్యచౌదరి మాట్లాడుతూ ఓటమి భయంతో వైసీపీ చేస్తున్న ఎత్తుగడలను చిత్తుచేయాలన్నారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళాలని సూచించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ జగన్ సైకో పాలనను సాగనంపాలన్నారు. బీఎన్.విజయ్‌కుమార్‌ను గెలిపించుకునేందుకు అందరూ పాటుపడాలని చెప్పారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంట్యాల సురేష్, నాయకులు తేళ్ళ శేషుబాబు, మన్నె శివయ్య, కదుళ్ళ వెంకట్రాయుడు, తేళ్ళ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు


కవాతులో పాల్గొన్న సీఐ దుర్గాప్రసాద్, బలగాలు

చీమకుర్తి, మార్చి22: సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించటంలో భాగంగా మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఎస్‌ఎఫ్ దళాలు, పోలీసులు శుక్రవారం కవాతు నిర్వహించారు. చీమకుర్తి పట్టణంతో పాటు గాడిపర్తివారిపాలెం, పల్లామల్లి, చంద్రపాడు, నేనునంబాదు గ్రామాల్లో బీఎస్ఎఫ్ దళాలు కవాతు నిర్వహించాయి. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతాయని ప్రజల్లో నమ్మకాన్ని కలిగించటానికి కవాతు నిర్వహిస్తున్నట్లు సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు

సంతనూతలపాడు: ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలని, ఎవరైనా ఓటర్లను భయపెట్టినా, ప్రలోభాలకు గురిచేసినా కేసులు తప్పవని ఎస్సై దేవకుమార్ తెలిపారు. మైనంపాడు, ఎండ్లూరు గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఓటర్లకు ఎన్నికలపై అవగాహన కల్పించారు.

తెలుగుదేశం విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

- ఎస్ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్ పిలుపు


నాయకులతో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మార్చి 22: త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా అందరం కలిసి పని చేద్దామని తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం సంతనూతలపాడులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రతీ గ్రామంలో ప్రతీ కార్యకర్తతో కలిసి మాట్లాడాలని, క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉందని, అదే మనకు శ్రీరామరక్ష అని చెప్పారు. రాష్ట్రంలో వైసీపీపై ప్రజలు అసహనంతో ఉన్నారని, బయటకు చెప్పకుండా వారి కోపాన్ని ఓటురూపంలో చూపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో టీడీపీ కార్యకర్త నుంచి నాయకుల వరకు ఉమ్మడి కృషితో ప్రజలతో మమేకమై పనిచేస్తే రానున్న ఎన్నికల్లో విజయం సాధ్యపడుతుందన్నారు. 73 ఏళ్ల వయసులో కూడా అధినేత చంద్రబాబు ప్రజలబాగు కోసం అహర్నిశలు కష్టపడుతుంటే, మనం కష్టపడలేమా అని బీఎస్ శ్రేణులను ఉత్సాహ పరిచారు. ఎన్నికల సమయం కొద్దిరోజులు మాత్రమే ఉన్నాయని, ఈ సమయంలో గ్రామాల్లో ప్రజలతో సఖ్యతగా ఉండి ఓటు టీడీపీకి పడేలా కృషి చేయాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే జరిగే ఉపయోగాలను తెలపాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు, మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, నాయకులు టి.శ్రీనివాసరావు, ఆర్.అంకారావు, రంగనాయకమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారవేత్త శిద్దా వెంకటకృష్ణారావు మృతి

రామతీర్థంలోని ఆర్యవైశ్యసత్రం బావిలో మృతదేహం • మృతిపై పలు అనుమానాలు • కేసు విచారణ చేస్తున్న పోలీసులు


వెంకటకృష్ణారావు మృతదేహం ఉన్న బావిని పరిశీలిస్తున్న పోలీసులు


శిద్దా వెంకటకృష్ణారావు(ఫైల్)

చీమకుర్తి, మార్చి 22: చీమకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సోదరుడు శిద్దా వెంకటకృష్ణారావు(74) శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహం రామతీర్థం పుణ్యక్షేత్రంలో ఉన్న ఆర్యవైశ్య సత్రం ఆవరణలోని బావిలో పడి ఉండటాన్ని సత్రంలో పనిచేసే సిబ్బంది గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. వెంకటకృష్ణారావు శుక్రవారం మధ్యాహ్నం సత్రం వద్దకు వెళ్లారు. కాసేపు విశ్రాంతి తీసుకుంటానని సత్రంలో పనిచేస్తున్న వారికి చెప్పారు. ఆయన సత్రం లోపల గల హాలులోకి విశ్రాంతి నిమిత్తం వెళ్లగానే అక్కడ పనిచేసేవారు సైతం ఎవరి పనికి వారు వెళ్లారు. వారు తిరిగి సాయంత్రం వెంకటకృష్ణారావుకు టీ ఇద్దామని లోపలికి వచ్చి చూడగా అక్కడ ఆయన కనిపించకపోవడంతో కంగారుపడ్డారు. ఆయన ఆచూకీ కోసం వెతుకుతూ ఆవరణలో ఉన్న బావిలో చూడగా వెంకటకృష్ణారావు విగతజీవిలా కనిపించారు. ఆయన బంధువులకు సమాచారం ఇచ్చిన సిబ్బంది మృతదేహన్ని బయటకు తీశారు. మృతుడు కృష్ణారావుకు ఐదుగురు కుమారులు కాగా ఒక కుమారుడు చనిపోయాడు. మిగతా నలుగురు వివిధ వ్యాపారాలు చేస్తున్నారు. వెంకటకృష్ణారావు భార్య చనిపోవటంతో ఒక్కడే చీమకుర్తిలో ఉన్న తన స్వగృహంలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆయన మృతి పట్ల పలు అనుమానాలున్నాయి. వైరాగ్యంతో ఆత్మహత్యకు ఒడికట్టటం జరిగిందా లేదా పొరపాటున బావిలో పడిపోయారా లేదా మరేదైనా కోణం దాగి ఉందా అనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. సీఐ దుర్గాప్రసాద్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వెంకటకృష్ణారావు సత్రంలో జరుగుతున్న పనులను పరిశీలించటానికి వెళ్లి పొరపాటున బావిలో జారిపడి మృతి చెందినట్లు బంధువులు ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని సీఐ వెల్లడించారు.

టీడీపీలోకి 50 కుటుంబాలు చేరిక

- స్వాగతించిన ఎంపీ మాగుంట


ఎంపీ మాగుంట, రాఘవరెడ్డిలను సత్కరిస్తున్న ముస్లింలు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 22: ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేశవరాజుకుంటకు చెందిన రాయపాటి అంజయ్య ఆధ్వర్యంలో ఆ కాలనీకి చెందిన 50 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారందరికీ మాగుంట పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

ఎంపీ మాగుంటకు పలువురి సత్కారం

వివిధ వర్గాలకు చెందిన ప్రజానీకం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని శుక్రవారం ఒంగోలు నగరం రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో కలిశారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని పలు నియోజకవర్గాలకు చెందిన వైసీపీ నాయకులు, టీడీపీ నాయకులు మాగుంటను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు పలికారు. ఇక రంజాన్‌మాసం సందర్భంగా నగరానికి చెందిన ముస్లింలు కపిల్‌బాషా ఆధ్వర్యంలో ఎంపీ మాగుంట, ఆయన తనయుడు రాఘవరెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారితో శ్రీనివాసులురెడ్డిచర్చించారు.

విద్యార్థులతో పరిచయ వేదిక

కాగా స్థానిక శ్రీహర్షిణీ డిగ్రీ కాలేజీలో శుక్రవారం విద్యార్థులతో యువ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డితో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్, నాయకులు తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

పొదుపు రుణాల గోల్‌మాల్‌పై స్పందన కరువు

ఆసరా నగదు నిలిపేస్తామని అధికారుల బెదిరింపు
నిందితులను వదిలేసి మహిళలను ముంచేస్తున్న వైనం
వాపోతున్న ఒమ్మెవరం పొదుపు సభ్యులు



నాగులుప్పలపాడు మార్చి 22: మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో పొదుపు రుణాల అక్రమాలపై నిగ్గు తేల్చడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఈ అక్రమాల్లో వీవోఏ అనిత ఇటీవల మృతి చెందారు. ఇక ప్రధాన నిందితులు ఆమె కుమారులు కోట వంశీకృష్ణ, నితిన్ మాత్రం యధేచ్ఛగా గ్రామాల్లో తిరుగుతున్నారు. ఈ అక్రమాల్లో వెలుగు సీసీ, ఏపీఎంల పాత్రతో పాటు మరో గ్రామ వీవోఏ పాత్ర కూడా ఉందనే ఆరోపణలున్నాయి. ఇదే విషయాన్ని ప్రధాన నిందితులైన కోట వంశీ, నితిన్ గ్రామంలోని పలువురు పొదుపు మహిళలకు తెలియజేసినట్లు తెలిసింది. అయితే ప్రధాన నిందితులను విచారిస్తే వీరి పాత్ర కూడా బయటపడే అవకాశం ఉంది. అయితే ఈ కేసులో వారిని విచారించకుండా అక్రమాలకు పాల్పడ్డ అధికారులు అడ్డుకుంటున్నట్లు సమాచారం.

ముందే ఫిర్యాదు చేసినా..

పొదుపు రుణాల అక్రమాలపై నాటి వెలుగు ఏపీఎం రవికుమార్, సీసీ కవిత, ఉప్పుగుండూరు యూనియన్ బ్యాంకులోని ఓ ఉద్యోగి పాత్ర కూడా ఉందని గతంలోనే గ్రామస్థులు వెలుగు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై పోలీస్‌స్టేషన్‌లో కూడా వారు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు మాత్రం తమ విచారణ అనంతరం అధికారుల భాగస్వామ్యం ఉంటే పేర్లు నమోదు చేస్తామన్నారు. అయితే నేటి వరకు దీనిపై విచారించలేదు.

గుట్టుగా...

గ్రామంలో మొత్తం రూ.35 లక్షల వరకు నిధులు పక్కదారి పట్టగా, ఈ నిధులను గుట్టుగా పొదుపు మహిళల నుంచే రికవరీ చేసేందుకు అధికారులు యత్నిస్తున్నారు. ఓ పొదుపు మహిళ అకౌంట్‌ను బ్యాంకు ద్వారా ఇప్పటికే వెలుగు అధికారులు సీజ్ చేయించారు. ఇక పొదుపు మహిళలు రెగ్యులర్‌గా చెల్లించే లోన్ రుణాలకు ఈ గల్లంతైన సొమ్మును కూడా రికవరి చేస్తున్నారు. గ్రామంలోని శ్రీసరస్వతి గ్రూపు రుణం ఖాతాలో రూ.1.5 లక్షలు అదనంగా బాకీ ఉన్నట్లు బ్యాంకు సిబ్బంది నమోదు చేశారు. ఇక ఇటీవల ప్రభుత్వం ఆసరా నిధులు విడుదల చేసింది. ఈ గ్రామానికి ఆసరా నిధులు అందకుండా అధికారులు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. గ్రామంలో మహిళల పొదుపు ఖాతాలకు నిధులు జమకావాల్సి ఉండగా నేటికీ అలా జరగలేదు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి సీసీ కవిత గ్రామానికి వచ్చారు. గతంలో గోల్‌మాల్‌కు గురైన నిధులు గ్రామస్థులు చెల్లిస్తామని ఒప్పుకుంటేనే ఆసరా సొమ్ము వస్తుందని చెప్పడంతో ఆమెను గట్టిగా నిలదీశారు. దీంతో ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయారు.

రికవరీ జరిగేదెలా..?

పోలీసులు ఇప్పటికే ఈ అక్రమాలపై కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితులైన కోట వంశీకృష్ణ, నితిన్‌లు విచారించి స్వాహా చేసిన సొమ్మును రికవరీ చేయాలి. వీరితో అక్రమంగా భాగస్వాములైన అధికారులపై కూడా కేసు నమోదు చేయాలి. రుణాల రికవరీలో స్త్రీనిధి మేనేజర్, జిల్లా విచారణ అధికారులు కూడా కలగజేసుకోవాలి. నిందితులు పరారీలో ఉన్న సమయంలో రెండు రోజులు చుట్టపు చూపుగా వచ్చిన అధికారులు, పక్కత్రోవ పట్టిన నిధులను రికవరీ చేయకపోవడం గమనార్హం. వీరి కనుసన్నల్లోనే జిల్లావ్యాప్తంగా ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయా..? అన్న అభియోగాలు లేకపోలేదు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

అవీ..ఇవీ..

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మోహన్‌దాస్ ఏకగ్రీవం



మోహన్‌దాసు, సురేష్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 22: బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది నాగిశెట్టి మోహన్‌దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలులోని జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ జరిగింది. అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఐదుగురు నామినేషన్లు దాఖలు చేయగా నలుగురు ఉపసంహరించుకోవడంతో మోహన్‌దాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధానకార్యదర్శి పదవికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా అందులో ఒకరు ఉపసంహరించుకోవడంతో ఏల్చూరి సురేంద్రబాబులు ఏకగ్రీవమయ్యారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి ఒక నామినేషన్ దాఖలు కావడంతో నాగిశెట్టి సాంబశివరావు ఏకగ్రీమయ్యారు. ఉపాధ్యక్ష పదవికి మోటుపల్లి వీరవెంకట శేష వేణుగోపాల్, సలగల జగ్జీవన్‌రామ్, మహిళా రిప్రజంటివ్ పదవికి కాకర్ల ఆదిలక్ష్మి, తెలగపూడి జ్యోతి, జాయింట్ సెక్రటరీలుగా చందవరపు సురేష్‌బాబు, సానికొమ్ము రామిరెడ్డి, లైబ్రరీ సెక్రటరీ పదవికి పూసపాటి గోపాలరావు, పెద్దిరెడ్డి వెంకటేష్ కోశాధికారి పదవికి గోపిశెట్టి లక్ష్మీనారాయణ, హేలిన్ దీపలత పోటీలో ఉన్నారు. ఈనెల 28న పోలింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారి గుప్తా తెలిపారు.

వృద్ధులకు దుస్తుల వితరణ


వృద్ధులకు దుస్తులను అందజేస్తున్న ప్రతినిధులు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 22: దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు నగరం బలరాం కాలనీలోని వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ ఆధ్వర్యంలో నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు మాట్లాడారు. రంజాన్ మాసంలో చేసే ప్రతిదానం ఎన్నో రెట్లు ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్టు కార్యదర్శి షేక్ సర్దార్‌బాషా, నత్తల శ్రీనివాసరావు, జబీనా పాల్గొన్నారు.

రైజ్‌లో ముగిసిన వర్క్‌షాపు

ఒంగోలు(విద్య), మార్చి 22: ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఈసీఈ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఆర్డిన్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ వర్క్‌షాపు శుక్రవారంతో ముగిసిందని కళాశాల కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్‌వీ.నరేష్ విద్యార్థులకు కోడింగ్‌పై శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ఆర్డినో టెక్నాలజీ నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కేవీ.సుబ్రహ్మణ్యం, గౌరవ చైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్, ఈసీఈ విభాగాధిపతి ఎన్‌వీ.రవికుమార్, ఎస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

సువిధ పోర్టల్ ద్వారా అనుమతి పొందాలి

నాగులుప్పలపాడు మార్చి 22: ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు నిబంధనలు పాటించాలని తహసీల్దార్ అద్దేటి శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం నాగులుప్పలపాడులోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహణ, మైకు అనుమతికి ఆన్‌లైన్ ద్వారా సువిధ పోర్టల్‌లో 48 గంటలు ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆఫ్‌లైన్ ద్వారా సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారికి దరఖాస్తు చేసుకొని అనుమతి పొందవచ్చని చెప్పారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ ప్రమోద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ పరిశీలన:


చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నాగులుప్పల పాడులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ పక్కన జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను శుక్రవారం తహసీల్దార్ అద్దేటి శ్రీనివాసరావు, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎస్సై బ్రహ్మనాయుడు పరిశీలించారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావు సూచించారు. పారదర్శకంగా తనిఖీలు చేపట్టాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రమోద్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఎం.వేములపాడులో విద్యుత్ సమస్యలు

- పరిష్కారం కోసం స్థానికుల డిమాండ్


చిలకపాడు-ఎం.వేములపాడు రోడ్డులో కిందుగా ఉన్న కరెంటు తీగలు

సంతనూతలపాడు, మార్చి 22: సంతనూతలపాడు మండలం ఎం.వేముల పాడు గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రధానంగా గ్రామం నుంచి చిలకపాడు వెళ్లే ప్రధానరోడ్డులో తక్కువ ఎత్తులో కరెంటు వేలాడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వీడి పరిష్కారం చూపాలని చిలకపాడు, ఎం.వేములపాడు గ్రామస్థులు కోరుతున్నారు. ఈ రహదారిలో రైతులకు సంబంధించి ట్రాక్టర్లు, లారీలలో పంటలను తరలిస్తుంటారు. అయితే విద్యుత్ వైర్లు తక్కువ ఎత్తులో ఉండటంతో పలుమార్లు ప్రమాద సంఘటనలు జరిగినట్లు వారు వాపోతున్నారు. గత రెండు నెలల నుంచి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమస్యను విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎం.వేములపాడులో ఒకటో వార్డులో విద్యుత్ స్తంభం దాదాపుగా విరిగిపోయిందని, తక్షణమే కొత్తది ఏర్పాటు చేయాలని, లేకుంటే ప్రమాదం జరిగే అవకాశముందని టీడీపీ గ్రామ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.232

సంతనూతలపాడు, మార్చి 22: పేర్నమిట్ట సమీపంలో ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శుక్రవారం విక్రయానికి చీమకుర్తి నుంచి 846 పొగాకు బేళ్లు రాగా 706 బేళ్లు అమ్ముడయ్యాయి. అందులో 140 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. గరిష్ఠ ధర కేజీ రూ.230లు పలకగా, కనిష్ఠ ధర రూ.220లు పలికింది. సరాసరి ధర కిలో రూ.228.81 వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి

నాగులుప్పలపాడు, మార్చి 22 : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని వైసీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. మండలంలోని టి.అగ్రహారం, చీర్వానుప్పలపాడు గ్రామాల్లో పరిచయ కార్యక్రమాలను శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు నలమలపు కృష్ణారెడ్డి, కంచర్ల సుధాకర్, పోలవరపు శ్రీమన్నారాయణ, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కోమూరి కనకారావు, పరంధామిరెడ్డి ,పొద పవన్, పేరాల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

మిరపలో ఆర్మచురతో అధిక దిగుబడి

నాగులుప్పలపాడు మార్చి 22 : ప్రముఖ పురుగుమందుల కంపెనీ జీవాగ్రో లిమిటెడ్ ఉత్పత్తి చేసిన ఆర్మచుర తెగుళ్ళ మందు వాడిన కండ్లగుంట పరిధిలోని రైతుల మిరప పంటలను జీవాగ్రో, ఐటీసీ కంపెనీల ప్రతినిధులు శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జీవాగ్రో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మిరపపంటకు సోకుతున్న తెగుళ్ళను తట్టుకుని అధిక దిగుబడులు సాధించేందుకు ఆర్మచుర ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ఎకరానికి 240 మిల్లీ లీటర్లు పూత దశలో ఒకసారి, కాయ దశలో మరోసారి పిచికారీ చేయడం ద్వారా మొక్క ఎదుగుదల, అధిక కొమ్మలు, మంచి పూత, ధృడమైన తొడిమలు, బరువైన మంచి ఎరుపురంగు కలిగిన నాణ్యమైన కాయల దిగుబడి వస్తుందన్నారు. తాలు కాయలను సైతం గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐటీసీ ప్రతినిధులు కిషోర్ నాయుడు, విష్ణువర్ధన్, జీవాగ్రో జోనల్ మేనేజర్ మురళీ మోహన్, రీజనల్ మేనేజర్ బ్రహ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని పారదోలండి

- టీడీపీ గెలుపు కోరుతూ ఊరూరా దామచర్ల సత్య, మాగుంట రాఘవరెడ్డి విస్తృత ప్రచారం
- పలుచోట్ల ఆత్మీయ సమావేశాలు
- గ్రామ సమస్యలు తెలుసుకోవడంపైనే ప్రధాన దృష్టి

టంగుటూరు, మార్చి 22 : అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని పారదోలేందుకు తరలిరావాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో పలు గ్రామాల ఆత్మీయ సమావేశాలకు శుక్రవారం సత్యతో కలసి ఎంపీ మాగుంట తనయుడు రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ దమననీతిని అంతమొందించేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అనంతవరంలో...

మండలంలోని అనంతవరం గ్రామంలో టీడీపీ నాయకులు కసుకుర్తి భాస్కర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కసుకుర్తి బాలకోటయ్య, ఉప్పలపాటి రవీంద్రరాజులు ఎంపీ అభ్యర్థి రాఘవరెడ్డి, టీడీపీ నేత దామచర్ల సత్యలకు ఘన స్వాగతం పలికారు. అల్లూరి సీతారామరాజు, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉన్నారన్నారు. తనను ఎంపీగా, డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ అనంతవరం-తేటుపురం మధ్య ముసిపై వంతెన నిర్మించాలని కోరారు. అనంతవరంలో జగనన్న కాలనీలో అనుకూలంగా లేని చోట ఇవ్వడంతో ఒక్కరు కూడా ఇల్లు కట్టుకోలేదన్నారు.

వెలగపూడిలో...

వెలగపూడిలో టీడీపీ నాయకులు కోటపాటి వెంకటేశ్వర్లు, బొడ్డపాటి శేషయ్య, కాపు శ్రీనుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాఘవరెడ్డి, సత్యలు ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ ఎమ్మెల్యే స్వామి కృషితో తమ గ్రామాన్ని గత టీడీపీ ప్రభుత్వంలో మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్ది అభివృద్ధి చేశారన్నారు. అనంతవరం-వెలగపూడి రోడ్డు నిర్మించాలని కోరారు.

జయవరంలో..

జయవరంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు యరమోతు సుధాకరబాబు, నాయకులు కొల్లి వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మోపర్తి వెంకటేశ్వర్లు నేతృత్వంలో రాఘవరెడ్డి, సత్యలకు ఘన స్వాగతం పలికారు. సత్య మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ కాలంలో గ్రామంలో రూ.20కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ జయవరం-కారుమంచికి మధ్యలో ముసి ఏటిపై బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

కాకుటూరివారిపాలెం..

కాకుటూరివారిపాలెం చేరుకున్న టీడీపీ నేతలు రాఘవరెడ్డి, సత్యలకు సర్పంచ్ కొమ్మినేని రమణమ్మ, ఆమె తనయుడు వెంకట్రావులు పలు సమస్యలను వివరించారు. వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అడుగడుగునా గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్నారని, అధికారులు తమకు ఏమాత్రం సహరించడం లేదని చెప్పారు. తనపై ఇప్పటికి 13 కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

జమ్ములపాలెంలో

జమ్ములపాలెంలో టీడీపీ నాయకులు మక్కెన వెంకట్రావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాఘవరెడ్డి, సత్యలు గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమాల్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నేత బెజవాడ వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బ్రహ్మానందం, జనసేన నేత మనోజ్‌కుమార్, టీడీపీ నాయకుడు మక్కెన వెంకట్రావు, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లం రామక్రిష్ణ హాజరయ్యారు.




దామచర్ల సత్య, మాగుంట రాఘవరెడ్డికి ఆహ్వానం పలుకుతున్న గ్రామస్థులు, మాట్లాడుతున్న మాగుంట రాఘవరెడ్డి



సత్యను సన్మానిస్తున్న నాయకులు

ఇంటికున్నపసుపు రంగు మార్చాలని నోటీసు

- సంబంధం లేకపోయినా టీడీపీ కార్యకర్త పేరున అధికారుల అందజేత
- అందులో పార్టీ కార్యాలయం నడుపుతున్నారని ఆక్షేపణ

సింగరాయకొండ, మార్చి 22 : మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలోని టీపీనగర్‌కు చెందిన పొన్నం బ్రహ్మయ్య పసుపు రంగు మీద ఉన్న మక్కువతో ఎన్నికల కోడ్ రాకముందే సుమారు నెలరోజుల కిందట తన ఇంటికి పసుపురంగు వేయించుకున్నారు. ఈ తరుణంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు శుక్రవారం ఆ ఇంటికి సంబంధంలేని టీడీపీ కార్యకర్త శ్రీగంధం కోటేశ్వరరావు పేరున నోటీస్ ఇచ్చారు. అందులో అతను ఇంటిని అద్దెకు తీసుకొని టీడీపీ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నిక నియమావళి ప్రకారం నియోజకవర్గ ఎన్నికల అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయరాదని సూచించారు. అనుమతి తీసుకోకుంటే పసుపు రంగును తొలగించాలని అందులో పేర్కొన్నారు. దీనిపై కోటేశ్వరరావు స్పందిస్తూ ఆ ఇంటికి, తనకు ఎటువంటి సంబంధం లేకపోయినా తన పేరున నోటీసు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉందని చెప్పారు. మరో పక్క ఇంటి యాజమాని బ్రహ్మయ్య పసుపు రంగుపై ఉన్న ఇష్టంతోనే మనస్ఫూర్తిగా తన ఇంటికి రంగు వేసుకున్నానని తెలిపారు. వైసీపీ నాయకుల ఒత్తిడి వలనే ఇంటికి వేసిన రంగును అధికారులు తొలగించమంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



టీపీనగర్ పొన్నం బ్రహ్మయ్య ఇంటికి వేసి ఉన్న పసుపు రంగు

రూ.లక్ష సీజ్ చేసిన ఎస్ఎస్‌టీ బృందం

సింగరాయకొండ, మార్చి 22 : సింగరాయకొండ మండల పరిధిలోని కనుమళ్ల చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం ఎటువంటి బిల్లులు లేకుండా కందుకూరుకు చెందిన నీలిశెట్టి శివరామకృష్ణ తీసుకెళ్తున్న రూ. 1 లక్ష ఎస్ఎస్‌టీ బృందం సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీరామ్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ. 50 వేలు కంటే అదనంగా నగదును తరలిస్తుంటే అందుకు సంబంధించిన రశీదులను చూపించాలని తెలిపారు. సరైన ఆధారాలు చూపించని యెడల సీజ్ చేస్తారని ఎస్సై వివరించారు.

తాగునీటి సమస్య పరిష్కారం కోసం ధర్నా

- డ్రమ్మునీరు కొనాలంటే రూ.25 వెచ్చించాల్సిందే



రోడ్డుపై ధర్నా చేస్తున్న ప్రజలు

పొదిలి, మార్చి 22 : తాగునీటి సమస్య తీర్చాలంటూ శుక్రవారం నిర్మమహేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా ఒంగోలు, నంద్యాల, దర్శి ప్రధాన రహదారిపై సాగర్ నీటిసరఫరా సంపు వద్ద పలు గ్రామాల ప్రజలు ధర్నా చేశారు. మండలంలో తాగునీటి సమస్య రోజురోజుకు జఠిలం అవుతోంది. దీంతో పట్టణంతో పాటు గ్రామాల్లోనూ తాగునీటి ఎద్దడి తప్పడం లేదు. అధికారులు ఎప్పటికప్పుడు సమస్య పరిష్కరిస్తామని చెప్పి కాలాయపన చేయడం మినహా చేసిందేమి లేదు. దీంతో గత 15 రోజులుగా సాగర్‌నీరు రాకపోవడంతో ఒక్కసారిగా పలుగ్రామాల ప్రజలు సంప్ వద్దకు చేరుకున్నారు. అక్కడ అంతంత మాత్రంగా తాగునీరు వస్తుండటంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వేసవికాలం సమీపిస్తున్నా.., అధికారులు గ్రామాల్లో నీటి సమస్యకోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పట్టణ ప్రజలతోపాటు నిమ్మవరం, ఆముదాలపల్లి, అన్నవరం గ్రామాల నుండి వచ్చిన ప్రజలు ధర్నాకు దిగారు. 10 నుండి 12 కిలోమీటర్ల దూరం నుండి మోటార్‌బైకులపై వచ్చి తాగునీరు తీసుకెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నవరం, ఆముదాలపల్లి గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నీటి సమస్యపై ఎన్నిసార్లు రోడ్లపై రస్తారోకోలు చేసినా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులలో చలనం కలగడం లేదని నినాదాలు చేశారు. సమస్యపై ప్రజలు ఎన్నిసార్లు అధికారుల, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుండి సమస్యకు పరిష్కారం లభించలేదన్నారు. గ్రామాల్లో నీటి సమస్య ఉన్నా ట్యాంకర్ల ద్వారా సరఫరాను ఆపేశారని సాగర్‌నీరు కూడా 15రోజులకు ఒకసారి వస్తుందని తెలిపారు. నీటికోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, దాహర్తిని తీర్చా లంటూ నినాదాలు చేశారు. సుమారుగా అర గంటపాటు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. నీటిసమస్య తీవ్రంగా ఉందని సమస్యను ఎవరు పట్టించు కోవడం లేదని ట్యాంకర్లు నిలిపి వేయడంతో సమస్య తీవ్రమైంది. ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా డ్రమ్మునీరు రూ.25 వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తుందని వారంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.

అనుమతులు తీసుకోవాలి

గిద్దలూరు, మార్చి 22 : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూలు ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నట్లు గిద్దలూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి పి.నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీల వారు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు, అలాగే మైక్ పర్మిషన్ కోసం సువిధ ఆన్‌లైన్ పోర్టల్‌లో లేదా నేరుగా ఆన్‌లైన్‌లో గాని 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాల్‌పోస్టర్లు, జెండాలు, బ్యానర్లు, కరపత్రాలు ముందస్తు అనుమతి పొందిన తరువాతనే ప్రచార సంబంధ కార్యక్రమాలు నిర్వహించుకోవలసి ఉందన్నారు. అనుమతి లేకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తే, ఎన్నికల ప్రవర్తన నియమావళి, నియమ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎస్సీలను నిలువునా వంచించిన జగన్‌రెడ్డి

ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

జరుగుమల్లి(కొండపి), మార్చి 22 : అందరికీ అందుతున్న పథకాలే దళితులకూ వస్తున్నాయని, వారి అభ్యున్నతికి ప్రత్యేకంగా ఒక్క పథకమైనా, కనీసం ఒక్క రూపాయి అయినా సీఎం జగన్ అదనంగా కేటాయించలేదని ఎమ్మెల్యే స్వామి విమర్శించారు. జరుగుమల్లి మండలంలోని పాలేటిపాడు ఎస్సీ కాలనీకి చెందిన 15 కుటుంబాలు వారు టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో ఎమ్మెల్యే డాక్టర్ స్వామి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ దళితులను దగాచేసిన మోసకారి జగన్‌రెడ్డి అని విమర్శించారు. దళితుల ఓట్లు దండుకొని గద్దెనెక్కి ఒక పక్క నా ఎస్సీలంటూ.. కపట ప్రేమను ఒలకబోస్తూ మరోపక్క అథోపాతాళానికి తొక్కాడని దుయ్యబట్టారు. ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి స్లాబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన 27 రకాల సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితవాడలను అభివృద్ధి చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అక్రమ కేసుల బనాయింపు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో ముండా రామయ్య ఏల్చూరి రామాంజనేయులు, శ్రీనివాసులు, వెంకట శేషయ్య, కొర్లపాటి బాలరాజు, పలు కుటుంబాల వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర, రాజేష్ పాల్గొన్నారు. శుక్రవారం సింగరాయకొండ మండలం బింగినపల్లికి చెందిన వైసీపీ నాయకుడు పొందూరు కోటిరెడ్డి తూర్పునాయుడుపాలెంలో ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో గాలి హరిబాబు, సమిడిబోయిన మురళి, రమణయ్య పాల్గొన్నారు.



స్వామి సమక్షంలో టీడీపీలో చేరిన కార్యకర్తలు

ఔరా.. ఇదేం రాజకీయం మంత్రి గారు..!

- వద్దనే కొంది వైసీపీ కండువా కప్పారు
- మంత్రి ఆదిమూలపు సురేష్ నిర్వాహకం

సింగరాయకొండ, మార్చి 22 : వైసీపీ కార్యకర్తలకే ఆపార్టీ కండువాలు కప్పుతూ.. టీడీపీ చెందిన వారు పార్టీలో చేరినట్లు ప్రచారం చేసుకుంటూ కొండపి నియోజకవర్గంలో మంత్రి సురేష్ కొత్త విధానానికి నాంది పలికారు. ఇప్పటికే పలుమార్లు ఆధారాలతో టీడీపీ నాయకులు చేరికలను ఖండించడంతో అభాసుపాలయ్యారు. దీంతో వైసీపీ నాయకులు ట్రెండ్ మార్చి బలవంతంగా టీడీపీ నాయకులను తీసుకెళ్లి మంత్రి సురేష్ దగ్గర కండువా కప్పారు. వివరాల్లోకి వెళ్లే.. మండలంలోని శానంపూడి ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రావినూతల దావీద్‌పై వైసీపీ నాయకులు ఒత్తిడి తీసుకొచ్చి మంత్రి సురేష్‌ను ఒక్కసారి కలవాలని శుక్రవారం సింగరాయకొండలోని ఆయన క్యాంపు కార్యాలయానికి తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లిన తరువాత సురేష్ చేత దావీద్‌కు బలవంతంగా వైసీపీ కండువా కప్పించారు. అనంతరం ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఆ విషయం తెలుసుకొని విస్తుపోయిన దావీద్ శుక్రవారం రాత్రికి టీడీపీ గ్రామ నాయకులతో కలిసి వెళ్లి టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో ఎమ్మెల్యే స్వామిని కలిశారు. జరిగిన విషయాన్ని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా దావీదు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని చెప్పారు. తనపై ఒత్తిడి తీసుకొచ్చి సురేష్ దగ్గరకు తీసుకెళ్లారన్నారు. వద్దనే కొంది వైసీపీ కండువాను బలవంతంగా తన మెడలో కప్పారన్నారు. తనను వైసీపీ నాయకులు బెదిరించి, ప్రలోభాలకు గురిచేసినా భయపడేది లేదని చెప్పారు. వైసీపీ నాయకులు, మంత్రి సురేష్ చేసిన తంతును చూసి ఔరా.. ఇదేమీ రాజకీయం బాబో అని ప్రజలు నివ్వెరపోతున్నారు.



దావీద్‌కు కండువా కప్పుతున్న మంత్రి సురేష్

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

- రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 22: ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకుందామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక పూల సుబ్బయ్య భవన్‌లో ఏఐటీయూసీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. దేశప్రజలకు విశిష్టమైన సేవలందిస్తున్న రైల్వే, విమానయాన, నౌకాశ్రయాలు, ఎల్ఐసీ తదితర లక్షల కోట్ల రూపాయల విలువచేసే జాతి సంపదను మోదీ ప్రభుత్వం నష్టాలబాట చూపుతూ అంబానీ, అదానీలకు దోచిపెడుతోందన్నారు. కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఎన్డీఏ కూటమిని ఓడించాలన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా నడుస్తుందన్నారు. జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక లోకం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటరెడ్డి, కాశీం, పెద్దన్న, సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్

ఉద్యోగాల ఎర

- నగరంలో ప్రకాశం జిల్లా యువకుడి వసూళ్లు
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట లక్షలు కాజేత
- మోసపోయామని తెలుసుకున్న నిరుద్యోగులు
- పోలీసులను ఆశ్రయించిన ఆరుగురు బాధితులు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అని నమ్మించాడు.. రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షల వరకూ చెల్లిస్తే మంచి జీతంతో, పేరున్న కంపెనీలో ఉద్యోగమని ఎర వేశాడు.. నిరుద్యోగులు నమ్మారు.. అడిగినంత ఇచ్చుకున్నారు.. ఆన్‌లైన్ క్లాసులకు కూడా హాజరయ్యారు.. ఉద్యోగం ఎంతకూ రాకపోవడంతో అనుమానం వచ్చి ఆరా తీస్తే.. అసలు బాగోతం బయటపడింది. సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన ప్రకాశం జిల్లాకు చెందిన యువకుడి మోసం బయటపడింది. దీంతో విజయవాడ, గుంటూరుకు చెందిన ఆరుగురు బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

(ఆంధ్రజ్యోతి-విజయవాడ)

ఇంజనీరింగ్ పూర్తిచేసిన యువత పక్కదారులు వెతుకుతోంది. ఆయా కంపెనీల్లో ఉన్న హెచ్‌ఆర్ మేనేజర్లు, ప్రముఖుల సిఫార్సులతో సాఫ్ట్‌వేర్ కొలువుల్లో కూర్చోవాలనుకుంటున్నారు. ఇటువంటి వారికి టోకరా వేస్తున్నారు మాయగాళ్లు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో హెచ్‌ఆర్ మేనేజర్లమని చెప్పుకొని ఇంజనీరింగ్ చదివిన యువతను మోసం చేస్తున్నారు. ఇంజనీరింగ్ పట్టా పట్టుకుని నిరుద్యోగులుగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని మోసాలకు దిగుతున్నారు. తద్వారా లక్షలాది రూపాయలను వెనుకేసుకుంటున్నారు.

ప్రముఖ కంపెనీల పేర్లు చెప్పుకొని..

ఇన్ఫోసిస్, టీసీఎస్, కాగ్నిజెంట్, టెక్ మహేంద్ర.. వంటి ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో హెచ్‌ఆర్ మేనేజర్లుగా పనిచేస్తున్నామని మోసగాళ్లు వివిధ ప్రాంతాలకు తిరుగుతున్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరుకు చెందిన యాసిన్ అనే యువకుడు ఇలాగే విజయవాడలో పలువురిని మోసం చేశాడు. దీనికి సంబంధించిన బాధితులు న్యాయం చేయాలని పోలీసుల చుట్టూ తిరుగుతున్నారు. యాసిన్.. ఇన్ఫోసిస్‌లో హెచ్‌ఆర్ మేనేజర్‌గా పనిచేస్తున్నానని కొంతమందిని పరిచయం చేసుకున్నాడు. ఇంజనీరింగ్‌లో కంప్యూటర్స్ కోర్సు చేసిన వారికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ప్రగల్భాలు పలికాడు. అతడు చెప్పిన మాటలు నిజమేనని నిరుద్యోగులు విశ్వసించారు. తాను చెబుతున్న మాటలు నిజమో కాదో తెలుసుకోవడానికి బెంగళూరులో ఉంటున్న తన స్నేహితుడిని పరిచయం చేశాడు. ఒక్కో యువకుడి నుంచి రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షలు వసూలు చేశాడు. యువకుల తల్లిదండ్రులు కొంత మొత్తాన్ని నగదు రూపంలో, మిగిలిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లో పంపారు. డబ్బు ఇచ్చిన యువకులకు నెల రోజులపాటు ఆన్‌లైన్‌లో శిక్షణా తరగతులు నిర్వహించాడు. సాధారణంగా సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో శిక్షణా కాలంలో కొంత వేతనం చెల్లిస్తారు. యాసిన్ మాత్రం ఎలాంటి వేతనం చెల్లించలేదు. దీంతో అనుమానం వచ్చిన యువకుల తల్లిదండ్రులు అతడ్ని నిలదీశారు. తీసుకున్న డబ్బు ఇచ్చేస్తానని చెప్పి టంగుటూరుకు పిలిపించుకున్నాడు. అక్కడ వైసీపీ కార్యాలయం వద్ద పంచాయితీ పెట్టాలని భావించాడు. దీనికి బాధితులు ససేమిరా.. అనడంతో కొంతమంది యువకులతో ఇంటి వద్ద పంచాయితీ పెట్టాడు. త్వరలోనే డబ్బు చెల్లిస్తాడని హామీ ఇవ్వడంతో బాధితులు తిరిగి విజయవాడకు చేరుకున్నారు. అసలు యాసిన్ వ్యవహారాల గురించి ఆరా తీయగా, బెంగళూరులో ఉన్న స్నేహితుడితో కలిసి నిరుద్యోగ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు టోకరా వేసినట్టు తేలింది. బెంగళూరులో కొన్ని కంపెనీల పేర్లు ఉపయోగించుకుని నిరుద్యోగులను మోసం చేయడంతో యాసిన్ స్నేహితుడ్ని వైట్‌ఫీల్డ్ పోలీసులు అరెస్టు చేశారని తెలిసింది. యాసిన్ మాత్రం టంగుటూరు నుంచి వ్యవహారాలు నడుపుతున్నాడని సమాచారం. దీనిపై కృష్ణా, గుంటూరు జిల్లాకు చెందిన ఆరుగు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు.

అవీ..ఇవీ..

బెల్లంను కలసిన మాగుంట, దామచర్ల

టంగుటూరు, మార్చి 22 : మాజీ సర్పంచ్, పారిశ్రామికవేత్త బెల్లం జయంత్ బాబును శుక్రవారం ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యలు సమాలోచనలు చేశారు. తొలుత జయంత్‌బాబు వీరికి బొకే అందించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ టీడీపీ నుంచి తాను ఎంపీ అభ్యర్థిగా, డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఎమ్మెల్యేగా పోటీల్లో ఉన్నామని, మాకు మద్దతిచ్చి గెలిపించాలని కోరారు. తమను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, సీనియర్ నేత బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులు మక్కెన వెంకట్రావు, కుందేటి వెంకట్రావు, యజమాని, వాణీనగర్ శ్రీనివాసరావు, తోకల భారతి, శ్రీదేవి పాల్గొన్నారు.

గడపగడపకూ వెళ్లి ప్రచారం చేయండి

- వెంకటేశ్వరకాలనీ టీడీపీ నాయకులకు ఎమ్మెల్యే సూచన



ఎమ్మెల్యే స్వామిని సత్కరిస్తున్న వెంకటేశ్వరకాలనీ నాయకులు, కార్యకర్తలు

సింగరాయకొండ, మార్చి 22 : మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని చినవెంకటేశ్వరకాలనీకి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ ఒంగోలు పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం తూర్పునాయుడుపాలెంలో ఎమ్మెల్యే స్వామిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఇంటింటికీ వెళ్లి టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేటి కోటేశ్వరరావు, చొప్పర వంశీ, సురేష్, బ్రహ్మయ్య, యేసు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం

- సుమారు రూ.3లక్షల ఆస్తి నష్టం



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మార్కాపురం రూరల్, మార్చి 22: పట్టణంలోని కంభం రోడ్డులో శ్రీనివాస థియేటర్ సమీపంలోని పాత ప్లాస్టిక్ తయారీ కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. పట్టణానికి చెందిన సూరె సుబ్బారావు, చలువాది రమేష్‌లకు చెందిన ఈ ప్లాస్టిక్ తయారీ కేంద్రం తగలబడడంతో రూ.3లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ప్లాస్టిక్ ఫ్యాక్టరీలోని స్క్రాప్, గోడౌన్‌లోని గోతాలు కాలి బూడిద అయినట్లు తెలిపారు. రెండు అగ్నిమాపక వాహనాలతో సిబ్బంది మంటలను అదుపు చేసినట్లు తెలిపారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నారు.

మాగుంట సమక్షంలో టీడీపీలో చేరికలు



జయకేతనం చూపుతున్న మాగుంట రాఘవరెడ్డి, నారాయణరెడ్డి

మార్కాపురం రూరల్, మార్చి 22: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మండలంలోని పెద్దనాగులవరం గ్రామానికి చెందిన 70 వైసీపీ కుంటుంబాలు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవరెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరెడ్డి సమక్షంలో శుక్రవారం రాత్రి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. మార్కాపురం ప్రత్యేక జిల్లా టీడీపీ తోనే సాధ్యమన్నారు. కందుల, మాగుంట కుటుంబంతోనే ప్రత్యేక జిల్లా సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసిగిపోయారని, అధిక ధరల పెరుగుదలతో ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వైసీపీ నాయకుల ప్రజావ్యతిరేక విధానాలతో అక్రమ మద్యం, ఇసుక వ్యాపారాలు సాగుతున్నాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. యువతకు, మహిళలకు, రైతులకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, మాలపాటి వెంకటరెడ్డి, నాలి కొండయ్య యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడండి

- ఆ పార్టీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పిలుపు
- నియోజకవర్గంలో కొనసాగుతున్న చేరికల జోరు

గిద్దలూరు టౌన్, మార్చి 22 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో అర్థవీడు మండలం పెద్దకందుకూరు గ్రామ మాజీ సర్పంచ్, వైసీపీ నాయకుడు చేగిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 60 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ ముత్తుముల అశోక్‌రెడ్డికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా నియోజ కవర్గంలో టీడీపీని గెలిపించాలని తెలిపారు. పార్టీలో చేరిన వారితో ఆయా గ్రామాల్లో ఉండే సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు ఏ గ్రామంలో చూసినా టీడీపీకే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అదే స్ఫూర్తితో అందరూ సమష్టిగా కృషి చేసి తనను గెలిపించాలన్నారు.



పెద్దకందుకూరు కార్యకర్తలతో ముత్తుముల అశోక్‌రెడ్డి

పార్టీలో చేరిన చేగిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు.



టీడీపీలో చేరిన జేసీ అగ్రహారం కార్యకర్తలు

50 ముదిరాజ్ కుటుంబాలు చేరిక

బేస్తవారపేట మండలం జేసీ.అగ్రహారం గ్రామానికి చెందిన 50 ముదిరాజ్ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన ఏస బోయిన వెంకటరాముడు, గుండు వీరాంజనేయులు, దొంతర రాజశేఖర్, రమణయ్య, నాగరాజు, శ్రీకాంత్, మురళి, మెట్టెల రాజయ్య, కట్టా వీరాంజనేయులు, కట్టా కాశి, కోలా నారాయణ, సూరబోయిన వెంకటనారాయణ తదితరులు చేరగా మండలపార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్‌రెడ్డి, చేగిరెడ్డి పోతిరెడ్డి, నర్రా వెంకటేశ్వర రెడ్డి, పెద్దపోతిరెడ్డి, సూరబోయిన గురుచంద్ర తదితరులు ఉన్నారు.

అవీ..ఇవీ..

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

- రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్

మార్కాపురం వన్ టౌన్, మార్చి 22: ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకుందామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక పూలసుబ్బయ్య భవన్‌లో ఏఐటీయూసీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. దేశప్రజలకు విశిష్టమైన సేవలందిస్తున్న రైల్వే, విమానయాన, నౌకాశ్రయాలు, ఎల్‌ఐసీ తదితర లక్షల కోట్ల రూపాయల విలువచేసే జాతి సంపదను మోదీ ప్రభుత్వం నష్టాల బాట చూపుతూ అంబానీ, అదానీలకు దోచిపెడుతుందన్నారు. కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఎన్డీఏ కూటమిని ఓడించాలన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా నడుస్తుందన్నారు. జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక లోకం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటరెడ్డి, కాశీం, పెద్దన్న, సుబ్బారావు పాల్గొన్నారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

కంభం, మార్చి 22 : ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేష్ తెలిపారు. గతంలో బెట్టింగ్ నిర్వహించిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బెట్టింగ్‌పై పోలీసుల నిఘా ఎప్పటికీ ఉంటుందని, యువత వీటి మాయలో పడవద్దని, బెట్టింగ్ కూడా ఓ వ్యసనమన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్లకుండా యువత భవిష్యత్తును చూసుకోవాలని తెలిపారు.

అనుమతులు తీసుకోవాలి

గిద్దలూరు, మార్చి 22 : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూలు ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నట్లు గిద్దలూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి పి.నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీల వారు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు, అలాగే మైక్ పర్మిషన్ కోసం సువిధ ఆన్‌లైన్ పోర్టల్‌లో లేదా నేరుగా ఆన్‌లైన్‌లో గాని 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాల్‌పోస్టర్లు, జెండాలు, బ్యానర్లు, కరపత్రాలు ముందస్తు అనుమతి పొందిన తరువాతనే ప్రచార సంబంధ కార్యక్రమాలు నిర్వహించుకోవలసి ఉందన్నారు. అనుమతి లేకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తే, ఎన్నికల ప్రవర్తన నియమావళి, నియమ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

టీడీపీ అభ్యర్థి నారాయణరెడ్డి

తర్లుపాడు, మార్చి 22: ఒక్కసారి ఆశీర్వదిం చండి మార్కాపురాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని నాగెళ్లముడుపులో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను కూడా వివరించారు. కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురాన్ని జిల్లాగా చేయిస్తానని, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయించి సాగు, తాగునీరు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వైసీపీ నాయ కులు కల్లబొల్లి మాయమాటలు చెప్పి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారన్నారు. వైసీపీ నాయకుల మాటలు నమ్మి ఓటేస్తే ఏపీ 50 ఏళ్లు వెనక్కు పోతుందన్నారు. ప్రజలందరూ సమష్టిగా కృషి చేసి టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, సీఎంగా చంద్రబాబును గెలిపించాలని ప్రజల ను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ కార్యదర్శి కంచెర్ల కాశయ్య ఎంపీటీసీ మాజీ సభ్యుడు పి.గోపినాథ్ చౌదరి, మండల యూత్ అధ్యక్షులు మేకల వెంకట్, టీడీపీ నాయకులు బాలరాజు, గురవయ్య, చలమారెడ్డి, చిట్టిబాబు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాబుష్యూరిటీ కార్యక్రమంలో పాల్గొన్న కందుల నారాయణరెడ్డి

కీర్తి పురస్కారం అందజేత

గిద్దలూరు, మార్చి 22 : గిద్దలూరుకు చెందిన రచయిత్రి నామని సుజనదేవికి తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ రచయిత్రిగా కీర్తి పురస్కారాన్ని అందజేసింది. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్‌టీఆర్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర జుడిషియల్ అకాడమి డైరెక్టర్ రాజేందర్, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య కిషన్ రావులు సుజనదేవికి కీర్తి పురస్కారాన్ని అందజేశారు. 300కు పైగా కథలు, 100కు పైగా కవితలు, వ్యాసాలు రాసి, జాతీయంగా, అంతర్జాతీయంగా 110 బహుమతులు, 30కిపైగా పురస్కారాలు పొందిన సుజనదేవిని పలువురు అభినందించారు.



రచయిత్రి సుజనదేవిని సన్మానిస్తున్న అతిథులు

తాగునీటి పైపులైన్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కంభం, మార్చి 22 : కంభం మండలం కందులాపురం పంచాయతీ పరిధిలోని వైఎస్ఆర్ కాలనీలో కొంతమంది గొర్రెల కాపరులు కాలనీవాసుల కోసం ఏర్పాటు చేసిన కొళాయిలను, పైపులైన్‌ను ధ్వంసం చేశారు. దీంతో తమకు తాగేందుకు నీరు లేకుండా పోయిందన్నారు. పైపులైన్ల ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జక్కం సత్యానందం, డేవిడ్‌లు శుక్రవారం ఎంపీడీవో మస్తాన్ వలికి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యపై పంచాయతీ అధికారులకు చెప్పినా వారు పట్టించుకోలేదని, పైపులైన్‌ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.



వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

కవలకుంట్ల నుంచి టీడీపీలో చేరికలు

ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు, మార్చి 22:మండలంలోని వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతుంది.శుక్రవారం ఎర్రగొండపాలెంలోని టీడీపీ కార్యాలయంలో పుల్లలచెరువు మండలం కవలకుంట్ల గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 10 కుటుంబాలకు వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఐదేళ్ళ వైసీపీ పాలనలో కనిసం గ్రామంలో తట్ట మట్టి పోయలేదని అన్నారు. మంచి నీటి సమస్య తీవ్రంగా వున్న ప్రభుత్వం కనిసం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.వైసీపీ పాలనలో దాచుకోవడం దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలు సొనికుల్లా పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు రెంట పల్లి సుబ్బారెడ్డి,శనగా నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య ,కవలకుంట్ల సర్పంచులు వెంకటరెడ్డి,మాజీ సర్పంచి ఏసోబు, యూత్ నాయకులు ద్వారకచర్ల అంజిరెడ్డి, నారు వెంకట్రామిరెడ్డి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎరిక్షన్‌బాబు సమక్షంలో టీడీపీలో చేరిన కార్యకర్తలు

మోడల్ పోలింగ్ స్టేషన్ ప్రారంభం



ప్రతిజ్ఞ చేయిస్తున్న రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి

గిద్దలూరు, మార్చి 22 : గిద్దలూరులో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను నియోజకవర్గ ఎన్నికల అధికారి డి.నాగజ్యోతి ప్రారంభించారు. కొత్త ఓటర్లతో, యువఓటర్లతో ఈ సందర్భంగా ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ ఖచ్చితంగా తమ ఓటుహక్కును వినియోగించు కోవాలన్నారు. పోలింగ్ విధానంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.సిద్దార్థ, డీటీ జి.భారతీభాయి, వీఆర్‌వోలు రంగయ్య అచ్చయ్య, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మృతికి నివాళి

కొమరోలు, మార్చి 22: కొమరోలు మండలంలోని గోపానిపల్లి గ్రామానికి చెందిన గిద్దలూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గుర్రం అల్లూరయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. వారి మృతి విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి గోపానిపల్లికి చేరుకొని అల్లూరయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుమారుడు గుర్రం క్రిష్ణబాబు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గిద్దలూరు టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ అల్లూరయ్య సేవలను ప్రజలు గుర్తుంచుకోవాలని, ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యాక్రమంలో పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ నబీ, యరదేశి పాండు, విశ్రాంత ఉపాధ్యాయులు నక్కా వెంకటరమణ, కాంట్రాక్టర్ క్రిష్ణమోహన్‌రెడ్డి పాల్గోన్నారు.



నివాళి అర్పిస్తున్న అశోక్‌రెడ్డి

శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

ఫ్లాగ్ మార్చ్‌లో డీఎస్పీ బాలసుందరరావు

కంభం, మార్చి 22 : సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డీఎస్పీ బాల సుందరరావు, ట్రైనీ డీఎస్పీ షాబాద్ అహమ్మద్‌లు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం వీరి ఆధ్వర్యంలో కంభంలో సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కందులాపురం కూడలి నుండి ఆర్టీసీ బస్టాండ్, చౌక్ సెంటర్, మెయిన్ బజార్, వైజంక్షన్ మీదుగా పోలీసుస్టేషన్ వరకు సాయుధ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీతోపాటు కంభం సీఐ రామకోటయ్య, ఎస్సై పులి రాజేష్ పాల్గొన్నారు.



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు సాయుధ బలగాలు

హింసలేని ఎన్నికలే లక్ష్యం

పొదిలి : రానున్న సార్వత్రిక ఎన్నికలు హింసకు తావులేకుండా జరిగేందుకు ప్రజలు సహకరించాలని సీఐ మల్లిఖార్జునరావు అన్నారు. ఎస్ కోటయ్య ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పలపాడు, మాదాలవారిపాలెం, నందిపాలెం, ఏలూరు గ్రామాల్లో ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో పెద్దలు, యువకులు ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా ఏ పార్టీ నాయకుల మాటలు వినకుండా ఓటుహక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేవిధంగా సహకరించాల న్నారు. అదేవిధంగా ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు, రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని కోరారు. అంతే కాకుండా సామాజిక మాధ్యమాల్లో వచ్చే విషయాలను నిర్ధారించు కోకుండా మెసేజ్ చేయకూడదని తెలిపారు. అందువల్ల శాంతిభద్రతలకు భంగం కలిగినట్లైతే అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కనుక గ్రామాల్లో ఎలాంటి హింసకు తావులేకుండా ఎన్నికలు జరుపుకోవా లన్నారు.



ఉప్పలపాడులో మాట్లాడుతున్న సీఐ కోటయ్య

ఎన్నికలు సహకరించాలి

మార్కాపురం రూరల్, మార్చి 22: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామంలోని ప్రజలందరూ సహకరించాలని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని తిప్పాయపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామ ప్రజలకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా అందరూ సమన్వయంతో ఉండాలని కోరారు. ఎన్నికల సమయంలో ఘర్షణలకు దిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం కోసం ధర్నా

- డ్రమ్ముసీరు కొనాలంటే రూ.25 వెచ్చించాల్సిందే



రోడ్డుపై ధర్నా చేస్తున్న ప్రజలు

పొదిలి, మార్చి 22 : తాగునీటి సమస్య తీర్చాలంటూ శుక్రవారం నిర్మమహేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా ఒంగోలు, నంద్యాల, దర్శి ప్రధాన రహదారిపై సాగర్ నీటిసరఫరా సంపు వద్ద పలు గ్రామాల ప్రజలు ధర్నా చేశారు. మండలంలో తాగునీటి సమస్య రోజురోజుకు జఠిలం అవుతోంది. దీంతో పట్టణంతో పాటు గ్రామాల్లోనూ తాగునీటి ఎద్దడి తప్పడం లేదు. అధికారులు ఎప్పటికప్పుడు సమస్య పరిష్కరిస్తామని చెప్పి కాలాయపన చేయడం మినహా చేసిందేమి లేదు. దీంతో గత 15 రోజులుగా సాగర్‌నీరు రాకపోవడంతో ఒక్కసారిగా పలుగ్రామాల ప్రజలు సంప్ వద్దకు చేరుకున్నారు. అక్కడ అంతంత మాత్రంగా తాగునీరు వస్తుండటంతో రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపారు. వేసవికాలం సమీపిస్తున్నా., అధికారులు గ్రామాల్లో నీటి సమస్యకోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పట్టణ ప్రజలతోపాటు నిమ్మవరం, ఆముదాలపల్లి, అన్నవరం గ్రామాల నుండి వచ్చిన ప్రజలు ధర్నాకు దిగారు. 10 నుండి 12 కిలోమీటర్ల దూరం నుండి మోటార్‌బైకులపై వచ్చి తాగునీరు తీసుకెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నవరం, ఆముదాలపల్లి గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నీటి సమస్యపై ఎన్నిసార్లు రోడ్లపై రస్తారోకోలు చేసినా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులలో చలనం కలగడం లేదని నినాదాలు చేశారు. సమస్యపై ప్రజలు ఎన్నిసార్లు అధికారుల, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుండి సమస్యకు పరిష్కారం లభించలేదన్నారు. గ్రామాల్లో నీటి సమస్య ఉన్నా ట్యాంకర్ల ద్వారా సరఫరాను ఆపేశారని సాగర్‌నీరు కూడా 15రోజులకు ఒకసారి వస్తుందని తెలిపారు. నీటికోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, దాహార్తిని తీర్చాలంటూ నినాదాలు చేశారు. సుమారుగా అర గంటపాటు రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపారు. నీటిసమస్య తీవ్రంగా ఉందని సమస్యను ఎవరు పట్టించుకోవడం లేదని ట్యాంకర్లు నిలిపి వేయడంతో సమస్య తీవ్రమైంది. ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా డ్రమ్మునీరు రూ.25 వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తుందని వారంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ప్లాస్టిక్ తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం

- సుమారు రూ.3లక్షల ఆస్తి నష్టం



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మార్కాపురం రూరల్, మార్చి 22: పట్టణంలోని కంభం రోడ్డులో శ్రీనివాస థియేటర్ సమీపంలోని పాత ప్లాస్టిక్ తయారీ కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. పట్టణానికి చెందిన సూరె సుబ్బారావు, చలువాది రమేష్‌లకు చెందిన ఈ ప్లాస్టిక్ తయారీ కేంద్రం తగలబడడంతో రూ.3లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ప్లాస్టిక్ ఫ్యాక్టరీలోని స్క్రాప్, గోడౌన్‌లోని గోతాలు కాలి బూడిద అయినట్లు తెలిపారు. రెండు అగ్నిమాపక వాహనాలతో సిబ్బంది మంటలను అదుపు చేసినట్లు తెలిపారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నారు.

కెజ్రీవాల్‌ను విడుదల చేయాలి

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 22: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను వెంటనే విడుదల చేయాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ డిమాండ్ చేశారు. అరవింద కేజ్రీవాల్ అక్రమ అరెస్టును నిరసిస్తూ, స్థానిక కోర్టు సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలతో ఎన్నుకొని, ఢిల్లీ ప్రజ లకు సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసి ఏమి సాధించలేరన్నారు. బీజేపీ కుటిల నీతికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో ఎస్.రమణ, శేఖర్, రాజు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు

గ్రామాల్లో యథేచ్ఛగా బెల్టు షాపులు

నెల మామూళ్ల మత్తులో సెబ్ అధికారులు

తర్లుపాడు, మార్చి 22: గ్రామాల్లో యథేచ్ఛగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం సంబంధిత శాఖ సెబ్, పోలీసులకు తెలిసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. బెల్టుషాపుల నిర్వాహకుల వద్ద నుంచి నెలవారి మాముళ్లు సెబ్ అధికారులు తీసుకున్నట్లు సమాచారం. మండలంలో ఎక్కువగా తాడివారిపల్లి, కేతగుడిపి, బుడ్డపల్లి, చెన్నారెడ్డిపల్లి, కలుజువ్వలపాడు, గానుగపెంట లో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో దేవుడి పాటతో వేలం పాటలు నిర్వహించి బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. బెల్టు షాపు నిర్వాహకులు తర్లుపాడు, కలుజువ్వలపాడు ప్రభుత్వ దుకాణాల వద్ద నుంచి క్వార్టర్ బాటిల్‌కు ఎంఆర్‌పీ కంటే అదనంగా రూ.10 తీసుకుని వారికి కావాల్సినంత మద్యాన్ని ఇస్తున్నారు. తాడివారిపల్లిలో బెల్టు షాపు వేలం పెట్టగా రూ.2.25లక్షలకు ఒక యువకుడు పాట ను దక్కించుకున్నాడు. అదే విధంగా చెన్నారెడ్డి పల్లెలో కూడా వేలంపాట నిర్వహించి బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. కలుజువ్వలపాడులో కూడా 5 బెల్టు షాపులు ఉన్నాయి. కేతగుడిపి, తుమ్మలచెరువు, బుడ్డపల్లిలో కూడా ఎక్కువగా బెల్టుషాపులు ఉన్నాయి. బెల్టుషాపుల నిర్వాహ కులు బాటిల్‌కు రూ.50 నుంచి రూ.75 అదనం గా తీసుకుని మందుబాబులకు విక్రయిస్తుంటారు. వీరి వద్ద నుంచి నెలకొకసారి పొదిలి సెబ్ అధికారులు వచ్చి మామూళ్లు తీసుకెళ్తున్న ట్లు సమాచారం. కొన్నిసార్లు దాడులు చేసి కూడా కేసు నమోదు చేయకుండా భారీ స్థాయిలో ముడుపులు తీసుకుని వదిలేస్తున్నారు. ఇటీవల తర్లుపాడు పోలీసులు కూడా బుడ్డపల్లె, తుమ్మల చెరువులో బెల్టుషాపులు నిర్వాహకులను అదుపు లోకి తీసుకుని వారి వద్ద నుంచి మద్యంసీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయకుండా వదిలివేశారు. గురువారం రాత్రి నాగెళ్లముడుపు లో తర్లుపాడు పోలీసులు దాడి చేసి వారి వద్ద నున్న మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయకుండా వదిలివేశారు. దీంతో పోలీసులు, సెబ్ అధికారులు కూడా బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి ముడుపులు తీసుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. కలుజువ్వలపాడులో జాతీయ రహదా రి వెంబడి మందుబాబులకు కూర్చునేందుకు గుడిసెలు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తు న్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందు వలన బెల్టు షాపులపై సెబ్, పోలీసులు నిఘా పెట్టి బెల్టు షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఖాళీ మద్యం సీసాలు



కలుజువ్వలపాడులో ఏర్పాటు చేసిన బెల్టు షాపు



బాబు ష్యూరిటీ పత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు

అభివృద్ధికి చిరునామా చంద్రబాబు

పామూరు, మార్చి22 : వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో అభివృద్ధిని విస్మరించి సహజవనరులను దోచుకొని ప్రజలపై అప్పుల భారం మోపిందని, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి చేయాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అవుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర ఆదేశాలతో మండలంలోని తిరగళదిన్నె గ్రామంలో బాబు ష్యూరిటీ -భవిషత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలో చంద్రబాబు ప్రకటించిన మహిళాశక్తి సూపర్‌సిక్స్ పథకాలు అమలు కావాలంటే ఉగ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళా సాధికారత సాధించాలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి రావాలని సూచించారు. ఇంటింటికీ తిరుగుతూ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జి. దశరథరాములు, మాజీ సర్పంచ్ ఎం. గురుబ్రహ్మం, టీడీపీ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ అమీర్‌బాబు, వై. ప్రసాద్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి జి. శ్రీనివాసులు యాదవ్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఏ హరిప్రసాద్, దేవరపు మాల్యాద్రి, పువ్వాడి వెంకట్‌చౌదరి, బూత్ ఇన్‌చార్జి ఆవుల రమణమ్మ, ఎం. బాలబ్రహ్మం యాదవ్, నాగమణి, ఆవుల సుబ్బయ్య, స్థానికులు పాల్గొన్నారు.



దొనకొండలో బాణసంచా కాలుస్తున్న టీడీపీ నాయకులు

బీసీలకు సముచితం స్థానం కల్పించింది టీడీపీనే

దొనకొండ, మార్చి 22 : బీసీలకు అన్నిరంగాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుందని దర్శి నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు అన్నారు. చీరాల టీడీపీ అభ్యర్థిగా ఎంఎం కొండయ్యను అధిష్ఠానం ప్రకటించడం పట్ల దొనకొండలో టీడీపీ మద్దతుదారులు బాణసంచాకాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా మండలాధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడంతోపాటు ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు. గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ విజయబావుటా ఎగురవేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు బసవయ్య, పోతిపోగు చెన్నయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళా మేనిఫెస్టో విడుదల చేస్తున్న ఐద్వా నేతలు

మహిళాభివృద్ధిపై పార్టీల వైఖరిని ప్రకటించాలి

పామూరు, మార్చి 22 : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళాభివృద్ధికి అన్ని రాజకీయపార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని ఐద్వా జిల్లా కమిటీ అధ్యక్షురాలు సయ్యద్ షమ్మి డిమాండ్ చేశారు. పామూరు ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో మహిళా మేనిఫెస్టోను శుక్రవారం విడుదల చేశారు. ఓటర్లలో సగభాగం పైగా ఉన్న మహిళా సమస్యల పరిష్కారం పట్ల రాజకీయ పార్టీల వైఖరి ప్రకటించాలని సూచించారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికి మహిళలను ఓటు బ్యాంకు గానే పరిగణించబడుతుందని, ఎన్నికల అనంతరం మహిళా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా కమిటీ సూచించిన మేనిఫెస్టోను పరిశీలించి అన్ని రాజకీయ పార్టీలు చర్చించి మహిళా సాధికారత కోసం, మహిళా సమస్యలపై తమ విధానం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఐద్వా నాయకురాళ్లు రమీజా, ఎం కొండమ్మ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



శంకరాపురం వద్ద చెక్ పోస్టును పరిశీలిస్తున్న దర్శి నియోజక వర్గ ఎన్నికల అధికారి లోకేశ్వరరావు

చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం

దర్శి నియోజక వర్గ ఎన్నికల అధికారి లోకేశ్వరరావు

ముండ్లమూరు, మార్చి 22 : సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సరిహద్దు ఏరియాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని దర్శి నియోజక వర్గ ఎన్నికల అధికారి ఎన్‌వీఎస్ లోకేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని శంకరాపురం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలన్నారు. అన్ని వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఏదైనా అత్యవసర పని మీద ఆస్పత్రికి వెళ్తున్న వారికి తక్క ఎవ్వరికీ మినహాయింపు లేదన్నారు. ఒక్కొక్క వ్యక్తి వద్ద రూ. 50వేలకు పైగానగదు ఉంటే సీజ్ చేయాలన్నారు. అంతకు మించి నగదు తీసుకు వెళ్తుంటే ఇందుకు సంబందించిన పత్రాలు ఉండాలన్నారు. ఒక్క నగదే కాకుండా సరిహద్దు ప్రాంతాల నుంచి ఇతర జిల్లాలకు మద్యం తరలి వెళ్తున్నా కూడా పట్టు కోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత సిబ్బంది పై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. ఒక చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేసి వదిలి పెట్టిన వాహనం మరో చెక్ పోస్టు వద్ద నగదుతో పట్టుబడితే ఇందుకు బాధ్యులుగా చెక్ పోస్టు వద్ద డ్యూటీలో ఉన్న సిబ్బందే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, హెడ్ కానిస్టేబుల్ అంకారావు, సిబ్బంది ఏసుపాదం ఉన్నారు.

జగన్ రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు స్థావరంగా మార్చాడు..!

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మార్చి 22: వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి డ్రగ్స్‌కు స్థావరంగా మార్చాడని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలోని యువత భవిష్యత్‌ను చిదిమేస్తున్న డ్రగ్స్ మాఫియా వ్యక్తులను జగన్ పెంచి పోషిస్తున్నాడని విమర్శించారు. ఆ మాఫియాకు నాయకుడు వైసీపీ సీనియర్ నాయకుడు కూనం పూర్ణచంద్రరావుతో పాటు ఆయన కుటుంబం మొత్తం వైసీపీ వ్యవస్థాపక సభ్యులేనని ఆ ప్రకటనలో ఉగ్ర ఆరోపించారు. టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి గంజాయి, డ్రగ్స్ రవాణాకు నిలయంగా మార్చాడన్నారు. వైజాగ్‌ను రాష్ట్ర రాజధానిగా మారుస్తానని చెప్పి డ్రగ్స్ రాజధానిగా మార్చాడని ఆ ప్రకటనలో దుయ్యబట్టారు. దేశంలో గంజాయి ఎక్కడ పట్టుబడినా మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయన్నారు. డ్రగ్స్ రవాణా వెనుక జగన్‌రెడ్డితోపాటు విజయసాయిరెడ్డి పాత్రపై అనుమానాలు ఉన్నాయన్నారు. బ్రెజిల్‌నుంచి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారన్నారు. బ్రెజిల్ దేశాధ్యక్షుడికి విజయసాయిరెడ్డి ట్వీట్ చేయటంపై అనుమానం వ్యక్తం చేశారు. ఏపీ నుంచి కంటైనర్లకు కంటైనర్లు మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర మత్తు పదార్థాలు రవాణా జరిగినట్లు సంబంధిత అధికారులు అనుమానిస్తున్నారన్నారు. అందుకే ఈ విషయాలను సీబీఐ తమ నివేదికలో పొందుపరచిందన్నారు. జగన్‌రెడ్డి దోపిడీని యువత ప్రశ్నించకుండా ఉండటం కోసమే వారిని మత్తులో దించి జాతిని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన యువతను చూసి వారి తల్లిదండ్రులు కడుపుకోతతో అల్లాడుతున్నారని ఆ ప్రకటనలో డాక్టర్ ఉగ్ర ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రాన్ని డ్రగ్స్‌తో భ్రష్టు పట్టిస్తూ ఇప్పుడు ఆ నిందను తెలుగుదేశం పార్టీకి ఆపాదించే కుట్రకు తెరలేపారన్నారు. ఈమేరకు వారి సోషల్ మీడియాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. నిజానిజాలు త్వరలోనే తేలుతాయని, డ్రగ్స్ మాఫియా జైలుకెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారని, ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా టీడీపీ గెలుపును వచ్చే ఎన్నికల్లో ఆపలేరన్నారు.



వ్యవసాయమార్కెట్ యార్డులో స్ట్రాంగ్‌రూం ఏర్పాటుకు గోడౌన్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో జాన్‌ఇర్విన్

ప్రచారంలో ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొనడం నిషేధం

ఆర్డీవో జాన్‌ఇర్విన్

కనిగిరి, మార్చి 22: రాజకీయపార్టీల ప్రచారంలో ప్రభుత్వ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొనటం నిషేధించామని ఆర్డీవో జాన్‌ఇర్విన్ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం స్ట్రాంగ్‌రూంల ఏర్పాటు కోసం గోడౌన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల కోడ్ నియమావళిని ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా వలంటీర్లు ఎవరైనా పార్టీల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటే వారి ఫొటోలను తీసి విజిల్‌యాప్‌లో పంపిన వెంటనే వారిని తొలగిస్తామన్నారు. అదేవిధంగా పార్టీల పోస్టర్లు, చిత్రపటాలను బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శించినా కోడ్‌ను ఉల్లంఘించినట్లే అన్నారు. అనుమతి లేకుండా వాహనాలకు రాజకీయ నాయకుల ఫొటోలను ఉంచినట్లయితే ఆయా వాహనాలను సీజ్ చేస్తామన్నారు. అదేవిధంగా కనిగిరి చెక్‌పోస్టు వద్ద తనిఖీ సిబ్బంది గదిని పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పరాయి రాష్ట్రాలకు చెందిన వాహనాలను తప్పనిసరిగా తనిఖీలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

అదేవిధంగా ఏదైనా వాహనాలపై అనుమానం వస్తే తప్పనిసరిగా తనిఖీలు చేపట్టిన అనంతరమే వదలాలని సిబ్బందికి సూచించారు. బయటి ప్రాంతాల నుంచి కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానితులుగా గుర్తిస్తే ఆ విషయాన్ని పోలీసుశాఖకు సమాచారం చేరవేయాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవో వెంట డీఏఏ కిషోర్‌కుమార్, సీసీ రజనీ, తహసీల్దార్ సురేష్‌కుమార్, డీటీలు, ఆర్‌ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సరిహద్దు చెక్‌పోస్టుల తనిఖీ

పామూరు : మండలంలోని మార్కొండాపురం, తిరగళదిన్నె గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన బార్డర్ చెక్‌పోస్టులను ఆర్డీవో పాలపర్తి జాన్‌ఇర్విన్ శుక్రవారం పరిశీలించారు. అక్రమంగా నగదు, మద్యం రవాణా కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రూ, 50 వేల కంటే ఎక్కువ నగదును తరలించరాదన్నారు. అత్యవసరాలకు నగదు తరలించాలంటే తగిన ఆధారాలు చూపించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షాకీర్‌పాష పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు

దర్శి డీఎస్పీ అశోక్ వర్ధన్



మాట్లాడుతున్న డీఎస్పీ అశోక్‌వర్ధన్

ముండ్లమూరు, మార్చి 22 : సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడినందున ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని,ఎవ్వరూ కూడా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించ రాదని, అలా ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని దర్శి డీఎస్పీ టీ అశోక్ వర్ధన్ అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని శంకరాపురంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజక వర్గ ఎన్నికల అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ అశోక్ వర్ధన్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించినట్లయితే తీవ్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థులంతా ఐక్యంగా ఉండాలన్నారు ఇప్పటికే తీవ్ర, అతి తీవ్రత, సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తే చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామాల్లో జెండాలు, బ్యానర్లు స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. ఇందుకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. త్వరలో గ్రామాల్లో ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. దర్శి నియోజక వర్గ ఎన్నికల అధికారి ఎన్‌వీఎస్ లోకేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఆయా రాజకీయ పార్టీల నాయకులు సభలు, సమావేశాలు జరుపుకోవటానికి వీల్లేదన్నారు. ఏదైనా వాహనాల అనుమతి తీసుకోవాలన్నా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, గతంలో పాలించిన ప్రజా ప్రతినిధుల విగ్రహాలు ఉంటే పూర్తి స్థాయిలో ముసుగులు వేయాలన్నారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జే మధుబాబు, ఎస్ఐ వీ ఆంజనేయులు, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారులు, టీడీపీ, వైసీపీకి చెందిన నాయకులు ఉన్నారు.

మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలి



ఓపెన్ ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్

పామూరు, మార్చి 22 : పామూరు ప్రభుత్వ ఉన్నత, జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న ఓపెన్ ఇంటర్ పరీక్షాకేంద్రాలను తహసీల్దార్ షాకీర్‌పాష శుక్రవారం తనిఖీచేసారు. ఓపెన్ ఇంటర్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఇన్విజిలేటర్లకు సూచించారు. శుక్రవారం జరిగిన గణితం పరీక్షలకు జూనియర్ కాలేజీ సెంటర్‌లో 86 మందికిగాను 80 మంది పరీక్షలు రాయగా ఆరుగురు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ తిరుపతయ్య, డిపార్ట్‌మెంట్ అధికారి ఓంకార్ తెలిపారు. కాగా సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో భాగంగా స్థానిక బీసీ హాస్టల్‌ను తహసీల్దార్ తనిఖీ చేశారు.

సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై
నిరంతరం పర్యవేక్షించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసి, అధికారులు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 22 : సి-విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కారం అవుతున్న తీరును కలెక్టర్లు నిరంతరం వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ ఉండాలని రాష్ట్ర ఎన్నికలప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. ఎన్నికల సంబంధిత అంశాలపై శుక్రవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఓటర్లను ప్రభావితం చేసేలా వినియోగించే అవకాశం ఉన్న డబ్బు, ఇతర వస్తువులను సీజ్ చేసే విషయంలో ఎస్పీలతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారం అప్పగించేందుకు తక్షణమే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఎంసీసీ నివేదికలను సమగ్రంగా ప్రతిరోజు ఉదయం తమ దృష్టికి తీసుకోవాలన్నారు. పెండింగ్ క్లైయిమ్స్‌ను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ జిల్లాలో ఫారం-6 దరఖాస్తులు 5,850 ఉన్నాయని కమిషన్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈనెల 16వతేదీ వరకు ఫారం-7 దరఖాస్తులు 884, ఫారం-8 దరఖాస్తులు 865 పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వీటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డీఆర్వో ఆర్.శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మోహన్‌దాస్ ఏకగ్రీవం

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 22: బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది నాగిశెట్టి మోహన్‌దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలులోని జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ జరిగింది. అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఐదుగురు నామినేషన్లు దాఖలు చేయగా నలుగురు ఉపసంహరించుకోవడంతో మోహన్‌దాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధానకార్యదర్శి పదవికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా అందులో ఒకరు ఉపసంహరించుకోవడంతో ఏల్చూరి సురేంద్రబాబులు ఏకగ్రీవమయ్యారు

లో వోల్టేజీ సమస్య రాకుండా చర్యలు

ట్రాన్స్‌కో డీఈ కరీం



ముండ్లమూరు సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో డీఈ కరీం

ముండ్లమూరు, మార్చి 22 : వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో లోవోల్టేజి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని దర్శి డివిజన్ ట్రాన్స్‌కో డీఈ ఎస్‌ఏ కరీం అన్నారు. ఆయన శుక్రవారం ముండ్లమూరు సబ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో సమావేశమయ్యారు. మాట్లాడుతూ వేసవిలో ఏ గ్రామంలో కూడా లోవోల్టేజీ సమస్య ఉండకూడదన్నారు. సమస్య ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. మండలంలో పేరుకు పోయిన పెండింగ్ విద్యుత్ బకాయిలను ఈ నెలాఖరు లోగా వసూలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ కే పిచ్చయ్య, ఏఈ వీరబ్రహ్మం, లైన్ ఇన్‌స్పెక్టర్ సాంబయ్య, లైన్‌మెన్‌లు ఆంజనేయులు, నాయక్, కోటేశ్వరరావు ఉన్నారు.

ఆరోగ్య రక్షణకు పౌష్టికాహారం ఎంతో మేలు

పామూరు, మార్చి 22 : పిల్లల ఆరోగ్య రక్షణకు, పెరుగుదలకు బాలామృతంలో ఉండే పోషక విలువలు ఎంతో ముఖ్యమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పార్వతి తెలిపారు. మండలంలోని వగ్గంపల్లి సెక్టార్ మార్కొండాపురం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్‌పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే రాగిపిండి, బెల్లం, వేరుశనగచిక్కి, గుడ్లు, పాలు లాంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కల్యాణి, సుభాషిణి, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

పామూరు, మార్చి 22 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎవరైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకొంటామని కనిగిరి డీఎస్పీ రామరాజు హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మమ్మీడాడి సెంటర్‌లో మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గ్రామాల్లో పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ఓటర్లు నిర్భయంగా తమకు నచ్చిన పార్టీకి ఓట్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామానాయక్, ఎస్ఐ ఎం. సైదుబాబు, 40 మంది సాయుధ బలగాలు పాల్గొన్నాయి.



తుప్పుపట్టి ఒరిగిన టెలికాం కనెక్షన్ బాక్స్

పామూరు, మార్చి 22 : పట్టణంలోని స్థానిక పాత స్టేట్ బ్యాంకు లైన్‌లో భారత టెలీకాం సంస్థ ఏర్పాటు చేసిన టెలికాం కనెక్షన్ బాక్స్ తుప్పు పట్టి ఒరిగిపోయింది. దీంతో టెలీకాం సేవలకు తరుచూ అంతరాయం కలుగుతోంది. ఇలా పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన ఆసంస్థ బాక్స్‌లు మరమ్మతులకు గురై ఉన్నాయి. వాటి స్థానంలో నూతన బాక్స్‌లు ఏర్పాటు చేసి అసౌకర్యాలను తొలగించాలని టెలికాం వినియోగదారులకు కోరుతున్నారు.



పీసీపల్లిలో కవాతు చేస్తున్న సాయుధ బలగాలు (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న డీఎస్పీ రామరాజు

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించండి

- కనిగిరి డీఎస్పీ రామరాజు

పీసీపల్లి, మార్చి 22: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కనిగిరి డీఎస్పీ రామరాజు అన్నారు. మండలకేంద్రమైన పీసీపల్లిలో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు.అనంతరం స్థానిక బస్టాండు సెంటరులో గ్రామప్రజలను సమావేశపరిచి ఆయన మాట్లాడారు. అసాంఘిక శక్తుల ఆట కట్టించేందుకు ప్రజలకు రక్షణగా పోలీసులు పనిచేస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ప్రశాంతంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. అసాంఘిక శక్తుల వల్ల ఇబ్బందులు ఎదురైనా ఓటర్లను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించినా, ఓటర్లపై బెదిరింపులకు పాల్పడినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మండలానికి స్థానిక పోలీసులతో పాటు 20మంది కేంద్ర సాయుధ బలగాలు విధులు నిర్వహిస్తారని చెప్పారు. ఎవరూ ఘర్షణ పడవద్దని ముఖ్యంగా యువత ఎన్నికల సమయంలో కేసుల్లో ఇరుక్కుంటే వారి భవిష్యత్ ఎదుగుదలకు అవి ఆటంకంగా మారతాయని వివరించారు.అందువల్ల ప్రతిఒక్కరూ గ్రామాల్లో స్నేహ భావంతో కలిసిమెలసి ఉండి మీకు నచ్చిన వ్యక్తికి నిర్భయంగా ఓటు హక్కు ను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరరావు, పీసీపల్లి ఎస్సై రమేష్‌బాబు, హెచ్ఎంపాడు ఎస్సై శివనాగరాజు, సిబ్బంది ఉన్నారు.



టీడీపీలో.. జోష్



- నరసరావుపేట, చీరాల స్థానాలపై ఉత్కంఠకు తెర
- లోక్‌సభతో పాటు రెండు అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన
- ఇప్పటికే ప్రకటిత స్థానాల్లో ప్రచారాల్లో దూసుకెళ్తున్న అభ్యర్థులు

ఖరారైన టీడీపీ అభ్యర్థులు

ఎన్నికల బరిలో నిలిచే టీడీపీ కూటమి అభ్యర్థులు అందరూ ఖరారయ్యారు. దీంతో టీడీపీ కూటమి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇప్పటికే ఖరారైన అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తుండగా.. తాజాగా పెండింగ్‌లోని అభ్యర్థులను కూడా చంద్రబాబు ఖరారు చేశారు. ఈ మేరకు అటు అసెంబ్లీ.. ఇటు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల మూడో జాబితాను శుక్రవారం చంద్రబాబు ప్రకటించారు. గుంటూరు, బాపట్ల, నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థులతో పాటు పెండింగ్‌లో ఉన్న నరసరావుపేట (పల్నాడు), చీరాల(బాపట్ల) అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసేది ఎవరో తేలిపోయింది. తాజాగా ప్రకటించిన మూడో జాబితాతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా పరిధిలోని అన్ని స్థానాల్లో బరిలో నిలిచే టీడీపీ కూటమి అభ్యర్థులు ఖరారైనట్లే. ఖరారైన అభ్యర్థులను కూటమి పార్టీల శ్రేణులు, నాయకులతో పాటు వివిధ వర్గాల ప్రజలు కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో శనివారం నుంచి మరింత ఊపుగా ప్రచార కార్యక్రమాల్లో దూసు కెళ్లేందుకు అభ్యర్థులు సమాయత్తమయ్యారు. మూడు జిల్లాల్లోని అన్ని స్థానాల్లో అభ్యర్థులు ఖరారుతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో పాటు ఆయా అభ్యర్థుల అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

(గుంటూరు, నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గుంటూరు, బాపట్ల, నరసరావుపేట లోక్‌సభ స్థానాలతో పాటు, మూడు జిల్లాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి తరఫున బరిలో నిలిచే అభ్యర్థులు ఖరారయ్యారు. ఇప్పటికే వైసీపీ తమ అభ్యర్థులను ప్రకటించింది. దీంతో ఎన్నికల రణక్షేత్రంలో ఒకరినొకరు ఢీ కునేందుకు ఆయా అభ్యర్థులు సమాయ త్తమయ్యారు. గుంటూరు జిల్లాలో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీ స్థానాలు, బాపట్ల జిల్లాలో ఒక లోక్‌సభ, ఆరు అసెంబ్లీలు, పల్నాడులో ఒక లోక్‌సభ, ఏడు అసెంబ్లీ స్థానాల్లో ప్రధాన పార్టీలు అభ్యర్థులను బరిలో దింపాయి. అభ్యర్థులను ఖరారు చేసిన పార్టీలు ఎన్నికల వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇప్పటికే బాబు భరోసా ద్వారా టీడీపీ అభ్యర్థులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రచార పర్వంలో తెలుగు తమ్ముళ్లు దూసుకుపోతున్నారు. గడపగడపకు వైసీపీ పేరుతో ఆ పార్టీ అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాగా ఆయా నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేనల్లోకి వైసీపీ నుంచి భారీగా వలసలు జరుగుతున్నాయి. వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలు, అవినీతిని ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే ప్రధాన అజెండాగా టీడీపీ నాయకులు పనిచేస్తున్నారు. తమను గెలిపిస్తే నియోజకవర్గానికి చేయబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ టీడీపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇక వైసీపీలో కొన్ని నియోజకవర్గాల్లో అసమ్మతి అభ్యర్థులకు ప్రతిబంధకంగా మారింది.

బాపట్ల బరిలో.. విశ్రాంత ఐపీఎస్



- టీడీపీ లోక్‌సభ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్
- గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్పీగా రెండేళ్లు విధులు

బాపట్ల / గుంటూరు : రాజకీయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వివిధ రంగాల్లో ఉన్న వారికి అవకాశం కల్పిస్తూ వస్తున్న టీడీపీ ఈ దఫా విశ్రాంత ఐపీఎస్ తెన్నేటి కృష్ణప్రసాద్‌ను బాపట్ల ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. దళిత సామాజిక వర్గానికి చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్పీ నుంచి డీజీపీ స్థాయి వరకు వివిధ హోదాల్లో 34 ఏళ్ల విధులు నిర్వహించి సమర్థవంతమైన, అంకితభావం కలిగిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురం పరిధిలోని రాజోలు ఆయన తండ్రి సుబ్బయ్య స్వస్థలం. ఆయన తల్లి విజయలక్ష్మిది రాజానగరం పరిధిలోని వడసలేరు గ్రామం. కృష్ణప్రసాద్ వరంగల్ నిట్‌లో బీటెక్, అహ్మదాబాద్ ఐఐఎంలో ఎంబీఏ పూర్తి చేశారు. 1986లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. లా డిగ్రీ పూర్తి చేసిన ఆయన సస్టైనబుల్ అర్బన్ మొబిలిటీ అనే అంశంపై డాక్టరేట్ అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర రైల్వేస్ అండ్ రోడ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అండ్ డీజీపీ హోదాలో 2020 మార్చిన ఉద్యోగ విరమణ చేశారు. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం లేనప్పటికీ గతంలో టీడీపీలో ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఉన్న శమంతకమణి కుమార్తె శిరీష భర్తే తెన్నేటి కృష్ణ ప్రసాద్. ఎన్‌కౌంటర్లు వద్దు లొంగుబాట్లే ముద్దు అనే నినాదంతో ఆయన ఎస్పీగా, డీఐజీగా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికమౌలిక వసతుల కార్పొ రేషన్ (ఏ పీఐఐసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేసిన సమయంలోనూ ఆయన అనేక పారిశ్రామికీకరణ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. హైదరాబాదు ఔటర్ రింగ్ రోడ్డు ఫైనాన్షియల్ జిల్లా, కృష్ణపట్నం, గంగవరం పోర్టు వంటి పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన రూపకల్పన చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు 1996-98లో ఎస్పీగా పని చేసిన సమయంలో రౌడీ షీటర్లను సమర్థవంగా అణిచివేశారు. వరదలతో డెల్టా ప్రాంతం అతలాకుతలమవగా కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె పరిధిలోని లంకల్లోకి పడవలో స్వయంగా వెళ్లి సహాయ కార్యక్రమాలు అందించారు. కేపీ ఫౌండేషన్, మలుపు అనే పేర్లతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోవిడ్ సమయంలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్, కేపీ ఫౌండేషన్ సంయుక్తంగా 16 వేల ఆక్సిజన్ వెంటిలేటర్స్‌ను అందజేశారు. 23చోట్ల 100 పడకల ఆస్పత్రులను నిర్మించారు. సైబర్ నేరాలపై అవగాహనకు ఆయన గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ పాఠశాలను ప్రారంభించారు.

ప్రజలకు సేవ చేయాలనే రాజకీయాల్లోకి..

ఉద్యోగ విరమణ తర్వాత కేపీ ఫౌండేషన్, మలుపు అనే పేర్లతో సేవా కార్యక్రమాలు నిర్వహించాను. ఇంకా మరింత విస్తృతంగా ప్రజలకు సేవలు అందించాలనే దృక్పథంతోనే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయిం చుకున్నాను. టీడీపీ ఆ అవకాశం ఇచ్చింది. పార్టీ పటిష్ఠతకు, అదే విధంగా ఈ పార్టీ ద్వారా ప్రజా ప్రతినిధిగా లోక్‌సభలోకి అడుగుపెట్టి ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించడమే ధ్యేయం.

గుంటూరు లోక్‌సభ అభ్యర్థిగా.. డాక్టర్ పెమ్మసాని



టీడీపీ గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేరుని పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటించింది. డాక్టర్ చంద్రశేఖర్ తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామంలో పెమ్మసాని సాంబశివరావు, సువర్చల దంపతుల కుమారుడు. ఆయన సతీమణి శ్రీరత్న కూడా వైద్యురాలే. చంద్రశేఖర్ తండ్రి సాంబశివరావు నరసరావుపేటలో స్థిరపడి హోటల్ వ్యాపారం నిర్వహించేవారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పెమ్మసాని కుటుంబీకులు పార్టీలో కొనసాగుతున్నారు. చంద్రశేఖర్ పదో తరగతి వరకు నరసరావుపేట మున్సిపల్ హైస్కూల్‌లో, ఇంటర్మీడియట్ గుంటూరులో, పూర్తి చేశారు. 1993-94లో ఎంసెట్‌లో 27వ ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. పీజీ పూర్తి చేసిన తర్వాత అమెరికాకి వెళ్లి అక్కడ యూనైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ పరీక్ష (యూఎస్ఎంఎల్ఈ) పూర్తి చేశారు. అప్పట్లోనే ఆయనకు శిక్షణ కోసం రూ.5 వేల అమెరికన్ డాలర్లను వెచ్చించాల్సి వచ్చింది. తనలా అమెరికాకి వచ్చే వారు ఎవరూ ఇబ్బంది పడకూడదని భావించి శిక్షణ కోసం తాను రూపొందించుకున్న నోట్స్‌ని ముద్రించి అందరికి ఉపయోగపడాలని సంకల్పించారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ రంగం ఊపందుకున్న తరుణంలో ఆ పుస్తకాన్ని కంప్యూటరీకరించి అంతర్జాలంలో ఉంచారు. వైద్యవిద్య రంగం నుంచి ఈ పుస్తకానికి అపూర్వ మైన స్పందన రావడం డాక్టర్ పెమ్మ సాని జీవితం కొత్త మలుపు తీసుకునేలా చేసింది. అమెరికాలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వైద్య విద్యాబోధకుడిగా, ఫిజీషియన్‌గా సేవలందించారు. అమెరి కాలో లైసెన్సింగ్ ఎగ్జామ్స్‌కు హాజరయ్యే విద్యార్థుల కోసం యూవరల్డ్ పేరుతో ఆన్‌లైన్‌లో శిక్షణ సంస్థని స్థాపించారు. అనేక అవార్డ్ ... లు అందు ... కున్న ఆయన ప లు మీడియా సంస్థలకు వ్యాసరచయితగా కూడా వ్యవహరిస్తున్నారు. అమెరికాలో ఉన్నా మాతృభూమిపై మమకారంతో ప్రజల తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వగ్రామమైన బుర్రిపాలెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం భూ మిని ఉచితంగా ఇచ్చారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చదువుల కోసం ఆర్థిక సాయం అందిస్తున్నారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద విద్యా సేవలు అం దిస్తున్న ఎన్‌జీవో సంస్థలకు విరాళాలు అందిస్తూ సహకరిస్తున్నారు. ఎన్ఆర్ఐ వి భాగం నుంచి డాక్టర్ పెమ్మసాని అంది స్తున్న సేవలపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ల నుంచి అనేకసార్లు మన్ననలు అందుకున్నారు. పెమ్మసాని ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పాదయాత్ర సమయంలో స్వయంగా చూసిన చంద్రబాబు డాక్టర్ పెమ్మసానిని రాజకీయాల్లోకి వచ్చి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆహ్వానించారు. చంద్రబాబు విజ్ఞప్తి మేరకు 2014లోనే నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి పెమ్మసాని పోటీకి సిద్ధమయ్యారు. అయితే చివరి దశలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో రాయపాటి సాంబశివరావుకు టిక్కెట్ కేటాయించారు. అయినా పార్టీకి విధేయుడిగా కొనసాగుతూ ఉన్న ఆయనకు ఈ ఎన్నికల్లో గుంటూరు ఎంపీ స్థానం నుంచి పోటీకి అవకాశం వెతుక్కొంటూ వచ్చింది. ఆయన నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాల అభ్యర్థులను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రచారంలో దూసుకెళుతున్నారు.

నరసరావుపేట నుంచి.. సిట్టింగే



- గతంలో వైసీపీ నుంచి ఈ సారి టీడీపీ నుంచి..
- లోక్‌సభ అభ్యర్థిగా రెండో సారి బరిలో లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట: నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు రెండోసారి ఎన్నికల బరిలో దిగుతున్నారు. గతంలో వైసీపీ అభ్యర్థిగా గెలుపొందిన ఆయన ఈ సారి టీడీపీ నుంచి పోటీ చేయనున్నారు. టీడీపీ అభ్యర్థిగా లావు పేరును ఆ పార్టీ అధిష్ఠానం శుక్రవారం ఖరారు చేసింది. దాచేపల్లిలో ఇటీవల జరిగిన సభలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. నరసరావుపేట నుంచి గత ఎన్నికల్లో శ్రీకృష్ణదేవరాయలు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి రాయపాటి సాంబశివరావుపై 1,53,978 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎంపీగా పలు కీలక కేంద్ర పథకాలను మంజూరు చేయించడంలో విశేషంగా కృషి చేశారు. వరికపూడిశెల ప్రాజెక్టు సంబంధించి వన్యప్రాణి సంరక్షణ, అటవీ శాఖల అనుమతులు రావడం వెనుక ఆయన కృషి ఉంది. రైతుల ప్రయోజనాల కోసం ఇండో ఇజ్రాయిల్ ప్రాజెక్టు సాధించారు. జిల్లాలోని పలు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు ఆయన కృషి చేశారు. జిల్లాలో రెండు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయించారు. ఈ క్రమంలో రెండో సారి కూడా ఆయన నరసరావుపేట నుంచే టిక్కెట్‌ను ఆశించారు. అయితే వైసీపీ అధిష్ఠానం ఆయనకు టిక్కెట్ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. నాడు వైసీపీ, నేడు టీడీపీ అభ్యర్థిగా వరుసగా రెండో సారి లావు నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. పల్నాడును అభివృద్ధి పథంలో నడపడమే తన అ జెండా అని లావు తన ఎన్నికల ప్రచారంలో ప్రకటిస్తున్నారు.

లావు గురించి..

కృష్ణదేవరాయలు ఏప్రిల్ 29,1983లో జన్మించారు. గుంటూరులోని విజ్ఞాన్ సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, నిర్మల తల్లిదండ్రులు. భార్య మేఘన నేత్ర వైద్యులు. ఆయన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులు, ఆస్ట్రేలియాలో ట్రోబ్ యూరివర్సిటీలోమీడియాస్టడీస్,ఆర్ట్స్ పూర్తి చేశారు. లావు ఎడ్యుకే షనల్ సొసైటీ వైస్ చైర్మన్‌గా ఉన్నారు. ప్రజా సేవపై మక్కువతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు.

రెండో సారి.. అరవిందబాబు



నరసరావుపేట: నరసరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచేది ఎవరు.. ఎవరికి టికెట్ ఇస్తారు.. అని పార్టీ శ్రేణుల్లో కొంత కాలంగా నెలకొన్న ఉత్కంఠకు అధిష్ఠానం తెరదింపింది. బీసీ వర్గానికి చెందిన డాక్టర్ చదలవాడ అరవిందబాబును చంద్రబాబు శుక్రవారం ఖరారు చేశారు. వరుసగా రెండోసారి పోటీ చేసే అవకాశాన్ని పార్టీ కల్పించింది. 2019 ఎన్నికల్లో ఆయన పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఎన్నికల అనంతరం ఆయన్ను టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించింది. ఇన్‌చార్జిగా పార్టీ, ప్రజా వ్యతిరేక పోరాట కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టారు. టికెట్‌ను డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, నల్లపాటి రామచంద్రప్రసాద్ ఆశించగా బీసీలకు కేటాయించాలని భావించిన అధిష్ఠానం అరవిందబాబు వైపు మొగ్గి ఆయన పేరును ప్రకటించింది. అధిష్ఠానం నిర్ణయాన్ని స్వాగతించిన డాక్టర్ కడియాల, నల్లపాటి రాము డాక్టర్ అరవిందబాబు విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు. తనపై నమ్మకం ఉంచి రెండో సారి పోటీకి అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు విజయం సాధించి గిఫ్ట్‌గా ఇస్తానని అరవిందబాబు తెలిపారు.

చీరాల నుంచి.. ఎంఎం కొండయ్య



చీరాల: చీరాల నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఐక్య కూటమి అభ్యర్థి ఎవరు అన్న ఉత్కంఠకు తెరపడింది. ఇప్పటివరకు టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఎంఎం కొండయ్యకే పోటీ చేసే అవకాశం వచ్చింది. ఆయన పేరును శుక్రవారం టీడీపీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించింది. కొండయ్య పేరు తొలి జాబితాలోనే ప్రకటిస్తారని అందరూ ఆశించారు. మొదటి రెండు జాబితాల్లో బాపట్ల జిల్లాలోని అద్దంకి, పర్చూరు, బాపట్ల, వేమూరు, రేపల్లె అభ్యర్థులను ప్రకటించి, చీరాలను పెండింగ్‌లో పెట్టారు. ఈ క్రమంలో కొందరు ఆశావహులు తమకే టిక్కెట్ అంటూ వేసిన అడుగులతో శ్రేణుల్లో ఒకింత గందరగోళ పరిస్థితి నెలకొంది. తాజాగా మూడో జాబితాలో కూటమి అభ్యర్థిగా టీడీపీ అధిష్ఠానం కొండయ్య పేరును అధికారికంగా ప్రకటించటంతో ఉత్కంఠకు తెరపడింది. స్థానిక టీడీపీ కార్యాలయంలో కొండయ్యను కలసి అభినందనలు తెలిపేందుకు మూడు పార్టీల శ్రేణులు బారులుతీరాయి. సేవకులుగా పనిచేద్దాం.. సత్ఫలితాలు సాదిద్దామని కొండయ్య పార్టీల శ్రేణులకు పిలుపునిచ్చారు.

మద్యం, నగదు పంపిణీలను అరికట్టాలి

- మద్యం విక్రయాలపైనే దృష్టి సారించాలి
- 30 శాతం విక్రయాలు పెరిగిన మూడు దుకాణాల సీజ్
- ఎన్నికల అధికారుల సమావేశంలో కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల, మార్చి 22: ఓటర్లను ప్రలోభపెట్టే మద్యం, నగదు వంటి బహుమతుల పంపిణీని అరికట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. ఎన్నికల సీజర్ మేనేజ్‌మెంట్ విధానంపై ఎన్నికల నోడల్ అధికారులతో శుక్రవారం ఆయన తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నగదు, మద్యం, మాదకద్రవ్యాలను అరికట్టడానికి నోడల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దులు, చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలైన్స్ టీమ్‌ల తనిఖీలు మరింత పెరగాలన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా రాజకీయపార్టీలు, అభ్యర్థులు ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం విక్రయాలలో 30శాతం పెరిగితే సంబంధిత దుకాణాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నాటి నుంచి అలాంటివి మూడు దుకాణాలు గుర్తించి సీజ్ చేశామన్నారు. నిబంధనల మేరకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశంపై అధికారులు నిఘా ఉంచాలన్నారు. జిల్లా పరిధిలోని రెండు అటవీశాఖ చెక్‌పోస్ట్‌ల వద్ద పరిశీలన మరింత పెరగాలన్నారు. రైళ్ళు, ఆర్టీసి బస్సులలో తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. గడిచిన ఆరు రోజుల్లో రూ.22.40 లక్షలు విలువైన 9 వేల లీటర్ల అక్రమ మద్యం నిల్వలను, 450కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సరిహద్దులు, చెక్‌పోస్ట్‌ల వద్ద ప్రత్యేక బృందాలతో తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. సమావేశంలో ఏఎస్పీ విఠలేశ్వరరావు, డీఆర్వో సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు సీతారామయ్య, నోడల్ అధికారులు సైదానాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా

ప్రచారం చేస్తే చంపేస్తాం

- దారి కాచి.. కంట్లో కారం కొట్టి దాడి
- జనసేన నేతలపై వైసీపీ మూకలు దాడి
- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా ఆగని అరాచకాలు

నరసరావుపేట, మార్చి 22: టీడీపీ తరఫున ప్రచారం చేస్తే చంపేస్తాం.. ప్రచారం చేసేంత మగాళ్లారా మీరు.. మీ అంతు చూస్తాం.. అంటూ వైసీపీ మూకలు చెలరేగిపోయాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తరఫున ప్రచారం చేస్తున్న జనసేన నేతలే లక్ష్యంగా దాడికి పాల్పడి భయభ్రాంతులకు గురి చేసిన ఘటన గురువారం రాత్రి మండలం జంగమహేశ్వరపాడులో చోటుచేసుకుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా అధికార పార్టీ రౌడీ మూకలు ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందనేందుకు ఈ ఘటన ఓ నిదర్శనం. మాచర్లలో ఇటీవల టీడీపీ నేత కారుకు నిప్పు పెట్టి దహనం చేసిన సంఘటన మరువక ముందే దుర్గి మండలం జంగమహేశ్వరపాడులో జనసేన నేతలపై వైసీపీ నేత మన్నెయ్య పోలీసు పికెట్ సమీపంలోనే దాడి చేసి కారును ధ్వంసం చేశారు. మండలంలోని మించాలపాడుకు చెందిన జనసేన నేతలు దుర్గికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జంగమహేశ్వరపాడుకు చెందిన ఊరిబండి మన్నెయ్య, ఆయన సోదరుడు ఏగయ్యతోపాటు సుమారు 20 మంది, మరికొంత మంది మహిళలు కాపు కాచారు. అర్ధరాత్రి సమయంలో జనసేన నేతలు తిరిగి తమ స్వగ్రామం వెళ్తుండగా జంగమహేశ్వరపురం గ్రామం నడిబొడ్డున రాళ్లు అడ్డుగా పెట్టి వారి వాహనాన్ని నిలిపారు. వాహనంలో ప్రయాణిస్తున్న జనసేన నేతలు పసుపులేటి ప్రసాద్, సింగంశెట్టి మధు, పసుపులేటి హనుమంతురావు, దాసరి చెన్నయ్యలను వాహనం నుంచి బయటకు లాగి కళ్లల్లో కారం కొట్టి కర్రలు, రాడ్లతో దాడి చేశారు. ఆ సమయంలో అదే ప్రాంతంలోని పికెట్‌లో పోలీసులు ఉన్నా అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదు. జనసేన నేతల వాహనం టైర్లలో గాలి తీసి రాళ్లతో ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న గురజాల డీఎస్పీ పల్లపురాజు అక్కడకు వచ్చి జనసేన నేతలను దుర్గి పోలీస్‌స్టేషన్‌కు తరలించి స్టేట్‌మెంట్ తీసుకున్న అనంతరం చికిత్స నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ దాడి కేసులో 20 మందిని అరెస్టు చేసినట్లు సీఐ చినమల్లయ్య తెలిపారు. అరెస్టు అయిన వారిలో వైసీపీకి చెందిన ఊరిబండి ఏగయ్య, మన్నెయ్య, రమేష్, ఆవుల రమేష్, చిన బాదరయ్య, తెల్లమేకల కల్యాణ్‌బాబు, వాసు, పేరయ్య, అంగిరేకుల రాజారావు, కాయగోగుల వెంకటేశ్వర్లు, అశోక్, కృష్ణ, ఒంటేరు నాగరాజు, నాగం గురువులు, బాజి, బాషా, గాజుల వీరాంజి, కోటయ్య, పొందుగుల బ్రహ్మయ్య, గుడిపాటి శ్రీను ఉన్నారు.



వైసీపీ నాయకుల దాడిలో ధ్వంసమైన వాహనం

ఎస్‌ఐపై విచారణ వేగవంతం

- వైసీపీ నేత సన్మానంపై ముమ్మర దర్యాప్తు
- బల్లికురవ పీఎస్ సీసీ పుటేజ ఎస్పీ కార్యాలయంలో..

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): బల్లికురవ ఎస్ఐ నాగశివారెడ్డిపై వచ్చిన ఆరోపణలపై విచారణను ఎస్పీ కార్యాలయం వేగవంతం చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా గురువారం వైసీపీ నేత ఒకరు స్టేషన్‌లోనే ఎస్ఐకు సన్మానం చేసిన అంశాన్ని పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణించింది. అన్ని వైపుల నుంచి విమర్శలు రావడంతో సన్మానం ఇప్పటిది కాదని ఫిబ్రవరిలో జరిగిందనే పల్లవి ఎత్తుకున్నారు. అయినా ఈ వ్యవహారాన్ని ఎస్పీ సీరియస్‌గా తీసుకున్నారు. ఎస్పీ ఐటీ కోర్ వింగ్ ఎస్ఐ చేత స్టేషన్ సీసీ ఫుటేజ్‌ను ఎస్పీ కార్యాలయానికి శుక్రవారం తెప్పించారు. వైసీపీ నేత చేసిన సన్మానం ఎప్పుడు జరిగిందనే అంశంపై సాంకేతికంగా నిర్ధారిస్తున్నారు. దీనికి ఇటీవల టీడీపీ సానుభూతిపరుడైన ఓ వృద్ధుడిపై దాడి చేశారనే ఆరోపణకు సంబంధించి విచారణ ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. వీటన్నింటి విషయంలో వచ్చే తుది నివేదికలను బట్టి ఎస్ఐపై చర్యల విషయంలో శనివారం ఎస్పీ నిర్ణయం తీసుకోనున్నారని సమాచారం.

ఈసీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే రవికుమార్..

అద్దంకి నియోజకవర్గంలో ఇటీవల వెలుగుచూసిన ఫాం7ల అంశంతో పాటు, పోలీసుల అధికార దుర్వినియోగం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన వంటి అంశాలను సాక్ష్యాధారాలతో ఎన్నికల కమిషన్ దృష్టికి అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్ శుక్రవారం తీసుకెళ్లారు. వీటన్నింటి నేపథ్యంలో ఈసీ కన్నెర్ర చేయకముందే బాధ్యులైన వారిపై పోలీస్ శాఖ చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.



శింగరకొండ తిరునాళ్లపై ఎన్నికల కోడ్ ప్రభావం

- డ్యాన్స్‌లు, ఆర్కెస్ట్రాలకు అనుమతులు నిరాకరించిన పోలీస్ అధికారులు
- 68 సంవత్సరాలలో తొలిసారి వెలవెల
- ఒకే ఒక్క విద్యుత్ ప్రభతో సరి

అద్దంకి, మార్చి 22: శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్ల 69వ వార్షిక తిరునాళ్లకు ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ గట్టిగా తగలనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈఏడాది తిరునాళ్ల వెలవెలబోనుంది. ఏటా తిరునాళ్లకు లక్షన్నరకు పైగా ప్రజలు హాజరవుతుంటారు. ఈఏడాది ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో పోలీస్ అధికారులు ఒకింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. విద్యుత్ ప్రభలపై ఎలాంటి డ్యాన్స్‌లు, ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేయటానికి లేదని ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే నలుగురైదుగురు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమై వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది.

అయితే, అద్దంకి మున్సిపాలిటీలోని వైసీపీ కౌన్సిలర్‌ల ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ ప్రభను ఏర్పాటుచేస్తుండగా, మూడవ ఏడాది తప్పని సరిగా ఏర్పాటుచేయాలన్న సెంటిమెంట్‌తో ఏర్పాటుచేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. లక్షల రూపాయలు ఖర్చుచేసి ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు లేకుండా ఏర్పాటు చేయటం ఎందుకులే అని మిగిలిన అందరూ వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది. తిరుణాళ్ళ ఉత్సవాలు ప్రారంభమై 68 సంవత్సరాలు కాగా గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి రాలేదని పలువురు వృద్ధులు అభిప్రాయపడుతున్నారు. గతంలో గరిష్ఠంగా 20 విద్యుత్ ప్రభలు ఏర్పాటుచేయగా కనిష్ఠంగా ఐదారు ఏర్పాటుచేశారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కొవిడ్ సమయంలో కూడా తిరుణాళ్ళ జరిగిందని, గత ఎన్నికల సమయంలో కూడా కోడ్ అమలులో ఉన్నప్పటికీ రాజకీయ జెండాలు లేకుండా విద్యుత్ ప్రభల ఏర్పాటుజరిగిన విషయాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. ఈ ఏడాది పరిస్థితులు అంతా తారుమారు కావటంతో విద్యుత్ ప్రభల ఏర్పాటుకు వెనుకడుగు వేసినట్లు తెలుస్తుంది. పలుగ్రామాల నుంచి టీడీపీ సానుభూతిపరులు ఈ ఏడాది విద్యుత్ ప్రభలు ఏర్పాటుచేసేందుకు సమాయత్తం కాగా అధికారుల ఆంక్షలతో విరమించుకోవటమే ఉత్తమం అని పలువురు వెనుకడుగు వేసినట్లు తెలుస్తుంది. దీంతో భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఆదేసమయంలో పగలు సమయంలో స్వామి వార్ల ను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

నేటి నుంచి తిరునాళ్ల ఉత్సవాలు

శింగరకొండ 69వ వార్షిక తిరునాళ్ల ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రధాన తిరునాళ్ల 25వ తేది జరగనుంది. దీంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వామి వార్ల దర్శనం చేసుకునేందుకు రెండు దేవాలయాల వద్ద అధికారులు ప్రత్యేక ఏర్పాట్లుచేశారు. తిరునాళ్ల ఉత్సవాలు శనివారం రోజు ప్రారంభం కానుండటంతో ప్రారంభ పూజలకు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.


మాగుంట సమక్షంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

టీడీపీలోకి భారీగా వలసలు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 22 : ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సమక్షంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక రామ నగర్‌లోని మాగుంట కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేశవరాజు కుంటకు చెందిన రాయపాటి అంజయ్య ఆధ్వర్యంలో ఆ కాలనీకి చెందిన 50కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారందరికీ మాగుంట పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఓపెన్ కాపీయింగ్

- కొన్ని కేంద్రాలలో అక్రమాలు
- పాస్ గ్యారెంటీ పేరుతో భారీగా వసూలు

ఒంగోలు(విద్య), మార్చి 22: జిల్లాలో జరుగుతున్న ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షల్లో కొన్ని కేంద్రాల్లో జోరుగా కాపీయింగ్ జరుగుతుంది. కాపీయింగ్‌ను నిరోధించేందుకు కఠినచర్యలు తీసుకున్నామని అధికారులు చెప్తున్నా యథేచ్ఛగా అక్రమాలు జరుగుతూనే ఉంది. పరీక్షల ప్రారంభం రోజే సింగరాయకొండ, కంభం, రావిపాడు, గిద్దలూరు ప్రాంతాల్లో జోరుగా కాపీయింగ్ జరిగింది. కొందరు దళారులు ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల నుంచి పాస్ గ్యారెంటీ పేరుతో రూ.10వేల నుంచి రూ.15వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. పరీక్ష ప్రారంభం కాగానే ప్రశ్నపత్రాలలో వచ్చిన ప్రశ్నలు బయటకు తెచ్చి వాటికి సమాధానాలు రాసి లోపలికి పంపుతున్నారు. జిల్లాలో ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ 10వతరగతి పరీక్షలకు 16,60 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరికి తొమ్మిది కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాపీయింగ్ నిరోధించేందుకు తొమ్మిది ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ఇంటర్ పరీక్షలకు 5,258 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరికి 25 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓపెన్ స్కూలు సొసైటీ పరీక్షలపై ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా పరీక్షల్లో కాపీయింగ్, ఇతర అవకతవకలకు పాల్పడితే యాక్ట్ 25 ప్రకారం జైలుశిక్ష, ఇతర కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నా లెక్కచేయడం లేదు. కొన్ని కేంద్రాల్లో చీఫ్‌లు, డీఓలు, ఇన్విజిలేటర్లు కాపీయింగ్‌కు సహకరిస్తూ పరీక్షల ప్రక్రియను ప్రహసనంగా మార్చారన్న విమర్శలు ఉన్నాయి.


వైసీపీ ప్రచారంలో పాల్గొన్న వలంటీర్ ఆవుల మంద వెంకటేశ్వర్లు , పక్కన రాంబాబుతో ప్రచారంలో పాల్గొన్న వలంటీర్ జమ్ముల బాబు (వృత్తంలో..)

తాడివారిపల్లెలో వైసీపీ ప్రచారంలో వలంటీర్లు

తర్లుపాడు, మార్చి 22: మండలంలోని తాడివారిపల్లెలో మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇద్దరు వలంటీర్లు పాల్గొన్నారు. అన్నా రాంబాబు వెంట ఉండి తాడివారిపల్లె వలంటీర్లు ఆవులమంద వెంకటేశ్వర్లు, జమ్ముల బాబు ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వలంటీర్లు ఎలాంటి ప్రచార కార్యక్రమంలో పాల్గొనకూడదనే ప్రభుత్వ ఆదేశాల ఉన్నప్పటికీ వలంటీర్లు లెక్కచేయకుండా వైసీపీ నాయకులకు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మేయర్ ఆధ్వర్యంలో మళ్లీ ఆక్రమణలు..!

ఎన్నికల వేళ ఇష్టారాజ్యంగా ఇళ్ల నిర్మాణాలు

ఆ స్థలం విలువ రూ.5 కోట్లు పైమాటే

చెరువుకొమ్ముపాలెం రోడ్‌లో వారంరోజులుగా పనులు

పేదల ముసుగులో కబ్జా

ఒంగోలులో వైసీపీ నేతల భూకబ్జాలు మళ్లీ మొదలయ్యాయి. కొద్దినెలల క్రితం వరకు నగరలో ఖాళీస్థలం కనిపిస్తే కాజేసిన అధికారపార్టీ నేతలు ఆంధ్రజ్యోతి వరుస కథనాలతో అడ్డంగా బుక్కయ్యారు. అయితే గతం వారంరోజులుగా ఒకవైపు అధికారులు ఎన్నికల విధుల్లో హడావుడిగా ఉండగా, మరోవైపు అంతా ప్రచారంలో మునిగిపోయారు. దీంతో సందట్లో సడేమియా అన్నట్లుగా ఆక్రమణలకు తెరలేపారు. తాజాగా పేదల ముసుగులో మరో భూఆక్రమణ మొదలైంది. ఏకంగా మేయర్ గంగాడ సుజాత ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లో ఈ ఆక్రమణల తంతు నడుస్తోంది. దాదాపు రూ.5కోట్ల విలువైన భూమిని పేదలకు స్థలాల పేరుతో కాజేసే యత్నం జరుగుతోంది. అయితే అడ్డుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తిచూడకపోవడం గమనార్హం.


చెరువుకొమ్ముపాలెం వెళ్లే రహదారిలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలు

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 22: మేయర్ గంగాడ సుజాత ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లో మళ్లీ ఆక్రమణల పర్వం నడుస్తోంది. చెరువుకొమ్ముపాలెం వెళ్లే మార్గంలో జాతీయ రహదారి పక్కనే పెళ్లూరు సర్వే నెం.196లో 2.30 ఎకరాల స్థలంపై కన్నుపడింది. సుమారు రూ.5కోట్లు విలువ చేసే భూమిని కాజేందుకు గత వారం రోజులుగా రేయింబవళ్లు పనులు జరుగుతున్నాయి. అయితే మేయర్ ఇటీవల వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో త్రోవగుంట వద్ద మండువవారిపాలెం పంచాయతీ పరిధిలో మహానాడు భూమిని ఆక్రమించి కాజేసే ప్రయత్నం చేయగా, ఆంధ్రజ్యోతి ఆ అక్రమాన్ని వెలుగులోకి తెచ్చింది. అయితే తామేమీ ఆక్రమించలేదని, కేవలం బాధితునికి సహాయపడటానికి మాత్రమే జీపీఏ రాయించుకున్నామని ఆమె ప్రెస్‌మీట్లు పెట్టి మరీ బుకాయించిన విషయం తెలిసిందే. చివరకు పైనుంచి ఒత్తిళ్లు పెరగడంతో ఆ జీపీఏను రద్దుచేసుకుంటున్నట్లు ప్రకటించారు. అలాగే ఇటీవల కాలంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇటీవల కాలంలో సచివాలయ సెక్రటరీలను సమావేశానికి పిలిచి గిఫ్టులతో పాటు వస్త్రాలు పెట్టడం, దీనిపై ఎన్నికల కమిషన్ సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిబంధనలు ఉల్లంఘనపై పలువురు సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. పెద్దల ప్రాపకం కోసం చిరుద్యోగులను ఆమె బలిచేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

యథేచ్ఛగా పనులు.. కన్నెత్తిచూడని అధికారులు

ఇదిలా ఉంచితే తాజాగా చెరువుకొమ్ముపాలెం వెళ్లే మార్గంలో ఉత్తరం వైపున గతంలో కోర్టు వివాదంలో ఉన్న భూమిలో ఇళ్ల నిర్మించి, ఆక్రమించేందుకు ఆమె పూర్తి సహకారం అందించారు. ఇదే విషయాన్ని పలువురు ప్రశ్నించినా, అధికారాన్ని అడ్డుపెట్టుకుని మరీ యథేచ్ఛగా పనులు చేస్తుండటంపై ఇప్పుడు నగరంలో చర్చనీయాంశమైంది. అయితే రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులకు అన్నీ తెలిసినా కనీసం ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంపైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సాధారణంగా ఎవరైనా ఇల్లు నిర్మించుకుంటే వారి మధ్య ఒకటి, రెండు అడుగుల హద్దుల వివాదం నడుస్తుంటే అధికారులు ఇట్టే వచ్చి వాలిపోతారు. తాము పరిశీలించి, వాస్తవాలు తేల్చేవరకు నిర్మాణాలు చేపట్టకూడదంటారు. అలాంటి అధికారులు ఇప్పుడు పత్తా లేకుండాపోయారు. కళ్ల ముందు కోట్లు విలువ చేసే భూమి కబ్జాకు గురవుతుంటే కనీసం కన్నెత్తి చూడకపోవడంలో ఆంతర్యం ఏమిటనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో ఆ అధికారులకు వాటాలు ఉన్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకించి ప్రథమ మహిళ హోదాలో ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన మేయర్ ఏకంగా ఆక్రమణలకు అన్నీతానై అండదండలు అందించడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. వాస్తవానికి ప్రభుత్వ భూములకు రక్షణ కంచెలు వేసి, కాపాడాల్సిన అధికారులే మౌనం వహిస్తున్నారు. గత కొద్దిరోజులగా గుట్టుచప్పుడు కాకుండా జరిగిన ఆక్రమణలు ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఇక రెండు నెలలు తమను పట్టించుకునేవారు ఉండరు. ఆ వైపు వచ్చేవారు ఉండరనే ధీమాతో యథేచ్ఛగా పనులు చేపడుతున్నారు.

పేదలకు ఇళ్లు ఇవ్వాలన్నదే ఉద్దేశం: మేయర్

ఆక్రమణలపై మేయర్ గంగాడ సుజాతను వివరణ కోరగా, డివిజన్‌లోని చెరువుకొమ్ముపాలెంలోని కొందరు పేదలు తమకు సొంతిళ్లు లేవని, పట్టాలు ఇవ్వాలని తనను కోరారని తెలిపారు. పరిశీలించి అర్హులైన వారికి ఇస్తామని మాట ఇచ్చానని వెల్లడించారు. అందులోభాగంగానే వారు ఆ స్థలంలో ఇళ్లు నిర్మించుకుంటున్నారని స్పష్టం చేశారు. పట్టాలు కోరిన వారి ఆధార్, రేషన్‌కార్డు ఇవ్వాలని అడిగామన్నారు. వారి జాబితాను తహసీల్దారుకు పంపించి, అర్హులను గుర్తించి పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. అధికారులు సర్వే చేసి, లేఅవుట్ వేసి, పట్టాలు ఇచ్చిన తర్వాత ఇళ్లు కట్టుకోవాలి కదా.. ఇలా ఏమీ లేకుండా కోడ్ వచ్చాక ఆగమేఘాలపై నిర్మాణాలు చేపట్టడం ఆక్రమణల కిందకు వస్తుంది కదా అని అడగ్గా, అది వాస్తవమే కానీ, పట్టాలు ఇచ్చేవరకు వారు ఆగడం లేదని మేయర్ పేర్కొన్నారు. పైగా కొప్పోలు రోడ్‌లో కొన్నేళ్ళుగా ఆక్రమణలు జరుగుతున్నాయి. చాలాసార్లు ఫిర్యాదులు కూడా వచ్చాయి. మరి దాని గురించి ఎవరూ మాట్లాడటం లేదని మేయర్ ఎదురు ప్రశ్నించడం గమనార్హం.

ఆత్మీయ సమావేశాలు.. సాదర ఆహ్వానాలు

పాత వారిని కదిలిస్తూ... కొత్త వారిని చేర్చుకుంటూ

సాయంత్రం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

జోరుగా సాగుతున్న టీడీపీ అభ్యర్థులు


కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న దామచర్ల జనార్దనరావు

ఒంగోలు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో టీడీపీ అభ్యర్థులు జోరు మీద ఉన్నారు. రాత్రింబవళ్లు ఎన్నికల సంబంధ కార్యక్రమాలతోనే గడుపుతున్నారు. ఒకవైపు ఇప్పటికే పార్టీలో ఉన్న కార్యకర్తలు, క్షేత్రస్థాయి నాయకులను కదిలిస్తూ, మరోవైపు పార్టీలోకి వచ్చేవారికి సాదర ఆహ్వానం పలికి చేర్చుకుంటున్నారు. ఇలా పగటిపూట గడుపుతూ సాయంత్రమయ్యేసరికి ఏదో ఒక ప్రాంతంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలన, అభివృద్ధి లేమిని అలాగే టీడీపీ తరపున ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ సాగుతున్నారు. వివిధ వర్గాల ప్రజల నుంచి సానుకూల స్పందన లభించడంతోపాటు ఇప్పటివరకు స్తబ్ధతగా ఉన్న కేడర్ కూడా ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. జిల్లా అంతటా శుక్రవారం కూడా ఇలాంటి వాతావరణమే కనిపించింది. శుభకార్యాలు అధికంగా ఉండటంతో వాటికి హాజరవుతూనే ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కూడా సీరియస్‌గానే నిర్వహిస్తున్నారు.

ఒంగోలులో మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఉదయం 8, 9 డివిజన్లలో విడివిడిగా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. సాయంత్రం నగరంలోని అన్నవరప్పాడు ప్రాంతంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కొండపి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ స్వామి సింగరాయకొండ, జరుగుమల్లి మండలాల్లో నాయకులతో సమావేశాలు నిర్వహించగా యువనేత దామచర్ల సత్య టంగుటూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆత్మీయ స మావేశాలు నిర్వహించారు. టీడీపీ లోక్‌సభ అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న మాగుంట రాఘవరెడ్డి కూడా పాల్గొన్నారు సంతనూతలపాడు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో వివిధ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ ఆ సమయంలోనే స్థానిక నేతలతో భేటీలు నిర్వహించారు.


వైసీపీని వీడి టీడీపీలో చేరిన పెద్దకందుకూరు కార్యకర్తలతో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరులో మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సమక్షంలో భారీగా వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు. బేస్తవారపేట మండలం జేసీ అగ్రహారానికి చెందిన 50 కుటుంబాలు అలాగే అర్ధవీడు మండలం పెద్దకందుకూరుకు చెందిన మాజీ సర్పంచ్ చేగిరెడ్డి సుబ్బారెడ్డితోపాటు మరో 60 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. వైపాలెం అభ్యర్థి ఎరిక్షన్‌బాబు సమక్షంలో పుల్లలచెరువు మండలం కవలకుంట్లకు చెందిన పలువురు వైసీపీకి చెందిన వారు టీడీపీలో చేరారు. మార్కాపురంలో అక్కడి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరగ్గా పార్లమెంట్ అభ్యర్థి రాఘవరెడ్డి కూడా పాల్గొన్నారు. కనిగిరి నియోజకవర్గంలో కనిగిరి పట్టణం, పామూరులలో స్థానిక నేతలు బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు.

ఎస్‌ఐ దాడి ఘటనపై 'స్వేచ్ఛ' లీగల్ టీం విచారణ

- అస్వస్థతకు గురైన వృద్ధుడు నుంచి వివరాల సేకరణ
- వైసీపీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారని మనుమరాలు ఫిర్యాదు

బల్లికురవ. మార్చి 22: బల్లికురవ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి చిరు దుకాణం వద్ద ఉన్న శానంపూడి హనుమంతరావు అనే వృద్ధుడిపై ఎస్ఐ నాగశివారెడ్డి దాడి చేసిన ఘటనపై శుక్రవారం విజయవాడకు చెందిన స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ లీగల్ టీం సభ్యులు నిజ నిర్ధారణకు విచారణ చేపట్టారు. ఎస్ఐ దాడిలో గాయపడిన వృద్ధుడు హనుమంతురావు మనుమరాలు, టీడీపీ మద్దతుదారయిన పావులూరి దుర్గ తమకు జరిగిన అన్యాయంపై స్వేచ్ఛ సంస్థను ఆశ్రయించారు. దీనిపై ఆ సంస్థ కమిటీ బృందం ఘటన జరిగిన ప్రదేశాన్ని శుక్రవారం పరిశీలించారు. అసలు ఏమి జరిగింది, ఎస్ఐ ఏ సమయంలో వచ్చారు, ఏమి చేశారు అన్న వివరాలు సేకరించి వీడియోల ద్వారా రికార్డు చేశారు. ఈ సందర్భంగా వృద్ధుడు హనుమంతరావును వారు పరామర్శించి ధైర్యం చెప్పారు. భయపడాల్సిన అవసరం లేదని, తాము అండగా ఉంటామని తెలిపారు. ఈసందర్భంగా వృద్ధుడి మనుమరాలు, పంచాయతీ వార్డు మెంబరు పావులూరి దుర్గ మాట్లాడుతూ తనను పార్టీ మారాలని కొంతకాలం నుంచి పోలీసులచే తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. తన దుకాణంపై తరచూ దాడులు చేయిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులను తీసుకొనివచ్చి ఎస్ఐ నాగ శివారెడ్డి తనిఖీలు చేసి తన తాతను కొట్టి స్టేషన్‌కు తీసుకెళ్లి మద్యం అమ్మకాలు చేస్తున్నట్లు అక్రమ కేసు పెట్టారని తెలిపారు. తన దుకాణంలో మద్యం దొరకలేదని, కావాలంటే అధికారులు తన వద్ద సీసీ కెమెరాలను తనిఖీ చేయాలన్నారు. ఉద్దేశపూర్వకంగా తనను వేధింపులకు గురి చేస్తున్నారని ఆమె వాపోయారు. అనంతరం లీగల్ టీం సభ్యులు మాట్లాడుతూ మీకు మేము అండగా ఉంటామని చెప్పారు. ఎన్నికల కమిషన్ దృష్టికి సమస్యను తీసుకువెళతామని తెలిపారు. విచారణలో స్వేచ్ఛ సంస్థ సభ్యులు వి.శ్రీనివాసరావు, జి.కిశోర్, న్యాయవాదులు హరిష్, ఐశ్వర్య, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


బల్లికురవలో వృద్ధుడిపై ఎస్ఐ దాడిచేసిన దుకాణం వద్ద విచారణ చేస్తున్న స్వేచ్ఛ సంస్థ లీగల్ టీం సభ్యులు

అద్దంకిలో అధికార అరాచకాలు..!

ఇతర జిల్లాల వారికి ఓటు హక్కు కల్పించిన మునిసిపల్ అధికారుల

పోలీసు స్టేషన్‌లోనే వైసీపీ నేతలతో ఎస్ఐ చెట్టపట్టాల్

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న సీఐ

ఈసీకి ఫిర్యాదు చేసిన అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్

విచారణ సమయంలో తప్పుకున్న ఎస్ఐ

(ఒంగోలు, ఆంధ్రజ్యోతి)

అద్దంకి నియోజకవర్గంలో అధికారుల అరాచకాలు మితిమీరిపోతున్నాయి. ఓటమి భయంతో అధికార వైసీపీ నాయకుల సూచనలకు అనుగుణంగా దొంగ ఓట్లు చేర్చడం, టీడీపీ శ్రేణులను భయపెట్టే దురాగతాలకు యంత్రాంగం పాల్పడుతుంది. ఒక ఎస్ఐ పోలీసు స్టేషన్ సాక్షిగా అధికార పార్టీ నేతతో చెట్టాపట్టాలు వేసుకుని తిరగడమే కాక ఒక వృద్ధుడిపై దాడి చేశారు. వైసీపీ అభ్యర్థి స్వస్థలం అయిన పల్నాడు జిల్లాలోని కొందరిని అద్దంకిలో స్థానికులుగా ఓటు హక్కు కల్పించారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు విచారణ తూతూమంత్రంగా నిర్వహించి వారికి స్థానికంగా ఓటు హక్కు ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో టీడీపీ నుంచి రంగంలో ఉన్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పోలీసు దురాగతాలపై పోలీసు ఉన్నతాధికారులకు దొంగ ఓట్లు వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మీనాకు ఫిర్యాదు చేశారు. ఇదే తరహా అధికారుల అండతో మిగిలిన కొన్ని మండలాలలో కూడా అధికార పార్టీ అరాచకాలకు పాల్పడే ప్రయత్నాలు ప్రారంభించినట్లు నియోజకవర్గంలోని ప్రజానీకం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి ప్రకాశంజిల్లా అద్దంకి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి పెట్టని కోటగా ఉంది. ఇప్పటికి మూడుసార్లు అద్దంకి నుంచి గెలుపొందిన రవికుమార్ 2015 నుంచి టీడీపీలో ఉంటున్నారు. ఆయన పలుకుడి కూడా కలిసి టీడీపీ బలం మరింత పెరిగింది. ఈనేపథ్యంలో వైసీపీ స్థానికేతరుడైన పాణెం హనిమిరెడ్డిని ఆపార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. పల్నాడు జిల్లా పెదకూరపాడుకు చెందిన హనిమిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఆ పార్టీ శ్రేణులు కూడా జీర్ణించుకోలేకపోయారు. నిన్నమొన్నటి వరకు వైసీపీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గరటయ్య, ఆయన కుమారుడు కృష్ణచైతన్య కూడా తన అనుచరులతో ఇటీవల టీడీపీలో చేరారు. ఈకారణాలతో వైసీపీ శ్రేణులు, గ్రామస్థాయి నాయకులు పోలోమని టీడీపీలో చేరిపోతున్నారు. దీంతో ఆందోళనకు గురైన హనిమిరెడ్డి ఆరు రోజులపాటు నియోజకవర్గంలో కనిపించకుండా వెళ్ళారు. ఆపార్టీ అధిష్ఠానం హడావిడిగా జోక్యం చేసుకుని హనిమిరెడ్డిని పట్టుకుని తిరిగి నియోజకవర్గానికి పంపారు. ఈ నేపథ్యంలో ఆపార్టీ శ్రేణులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ టీడీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేయాలన్న ఉద్దేశంతో అధికారులతో అరాచకాలకు తెరలేపారు.

తొలుత బల్లికురవ ఎస్ఐ నాగశివారెడ్డిని పావుగా ఉపయోగించారు. నాలుగు రోజుల క్రితం ఎస్ఐ ప్రయివేటు డ్రైవర్ నివాస్‌తో కలిసి బల్లికురవ గ్రామంలోని పావులూరి దుర్గాభవాని నడుపుతున్న కిరాణా దుకాణంలోకి ప్రవేశించి దౌర్జన్యంగా వ్యవహరించారు. అక్కడఉన్న శానంపూడి హనుమంతరావు అనే వృద్ధుడిని పరుషపదజాలంతో దూషిస్తూ అతనిపై చేయిచేసుకున్నారు. అక్కడ ఎస్ఐ చేసిన దౌర్జన్య కాండ సీసీ కెమెరాలో రికార్డు అయింది. ఈసంఘటనపై దుర్గాభవాని కుటుంబ సభ్యులు బాపట్ల ఎస్పీకి ఫిర్యాదు కూడా చేశారు. దాడికి గురైన హనుమంతరావు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈవిషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళినా సదరు ఎస్ఐ పద్ధతి మార్చుకున్న దాఖలాలు లేవు. గురువారం రాత్రి బల్లికురవ పోలీసు స్టేషన్‌కు వెళ్లిన వైసీపీ నాయకులు ఎస్ఐ నాగశివారెడ్డిని స్టేషన్‌లోనే శాలువా కప్పి సత్కరించారు. తెలుగుదేశం శ్రేణులను భయభ్రాంతులకు గురి చేసిన నేపథ్యంలో వైసీపీ నాయకులు ఆయనను సన్మానించడం ద్వారా ఎస్ఐ వైసీపీ నేతల ఆదేశాలకు అనుగుణంగా టీడీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు పాల్పడుతున్నారని ప్రజలు భావిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం బాపట్ల నుంచి దిశ పోలీసు అధికారి బల్లికురవ పోలీసు స్టేషన్‌కు విచారణకు వచ్చారు. దీంతో విచారణ అధికారిని ఎస్ఐ కలవకపోవడం విశేషం. ఈనేపథ్యంలో అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణారెడ్డి నియామకాన్ని ప్రశ్నిస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఎమ్మెల్యే శుక్రవారం ఫిర్యాదు చేశారు. అద్దంకిలో ఆయన పనిచేయడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని పేర్కొన్నారు. 2019 నుంచి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పామూరు, ఒంగోలు తాలూకా, ఒంగోలు రూరల్, కనిగిరి, సంతమాగులూరు స్టేషన్‌లలో పనిచేస్తూ మధ్యలో ఇదే జిల్లాలో వీఆర్‌లో ఉన్న ఆయన ప్రస్తుతం అద్దంకిలో నియమించబడటాన్ని ప్రశ్నించారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగా అతనిని వెంటనే బదిలీ చేయాలని కోరారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సహకారంతోనే ఎస్ఐలు రెచ్చిపోతున్నారని ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం విశేషం.

మరోవైపు జిల్లాయేతర వృద్ధులు, మరికొందరిని ఓటర్లుగా చేర్పించే తంతు కూడా వివాదాస్పదంగా మారింది. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా హనిమిరెడ్డి నియమితులైన తర్వాత ఆయన స్వంత స్థలమైన పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని దుద్దేలరు పోలింగ్ బూత్‌లలో ఉన్న ఓటర్లు ఫాం- 8 ద్వారా అద్దంకి బదిలీ చేయించుకున్నారు. వారు స్థానికులు కాదనే విషయాన్ని ఈఏడాది జనవరి 29న ఒకసారి, ఫిబ్రవరి 5న మరోసారి, అదే నెల 21న ఇంకోసారి ఎన్నికల సంఘానికి రవికుమార్ ఫిర్యాదు చేశారు. వారు స్థానికేతరులు అనే విషయంపై పూర్తి ఆధారాలను కూడా ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆ ఫిర్యాదుపై విచారణ చేసి మూడు రోజులో నివేదిక ఇవ్వాలని ఈసీ మునిసిపల్ అధికారులను కోరింది. అయితే, పదిహేను రోజులు అయినా ఎలాంటి విచారణ జరపలేదు. ఆతర్వాత మరలా ఫిర్యాదు చేయడంతో బదిలీకాబడిన ఓటర్లు అందరు స్థానికంగా ఉంటున్నారని అధికారులు పేర్కొనడం వివాదాస్పదంగా మారింది. మునిసిపల్ కమిషనర్, మేనేజరు, బీఎల్వోలు ఈ తప్పుడు పనికి కారకులుగా రవికుమార్ ఫిర్యాదు చేశారు. వారి తప్పులను వారిచేతనే విచారణ చేయించడం విశేషం. స్థానికేతులనే విషయం బహిరంగ రహస్యం అయినప్పటికీ వారి ఓట్లను తొలగించకపోవడం మరింత దారుణం. ఈవిషయం నిగ్గుతేల్చాలని రవికుమార్ ఎన్నికల కమిషన్‌ను కోరారు.

తాజాగా మరో విచిత్ర సంఘటనలు నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్నాయి. తాము స్థానికంగా ఉండటం లేదని తమ ఓటును తొలగించాలని కొందరు సంబంధిత అధికారులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఇలా వచ్చిన దరఖాస్తులన్నీ టీడీపీ సానుభూతిపరులే కావడం విశేషం. అదీ వారికి తెలియకుండా వారి పేరుతో దరఖాస్తులు అందడం వాటిని అమలు చేసేందుకు అధికారులు చర్యలు ప్రారంభించడం అధికారిక అరాచకాలపై ప్రజల్లో ఆందోళన పెరిగింది. ఈవిషయాన్ని కూడా శుక్రవారం రవికుమార్ రాష్ట్ర ఎన్నికల అధికారులను కోరారు.

చీరాల టీడీపీలో జోష్

» కూటమి అభ్యర్థిగా ఎంఎం కొండయ్య

చీరాల, మార్చి 22: చీరాల నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఐక్యకూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు తటస్థుల్లో నెలకొన్న ఉత్కంఠకు తె రపడింది. టీడీపీలో జోష్ పెరిగింది. ఐక్య కూటమిలో ఆనందం ప్రస్ఫుటమైంది. ఇప్పటివరకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంఎం కొండయ్యను కూటమి అభ్యర్థిగా శుక్రవారం టీడీపీ అధికారికంగా ప్రకటించింది.

కొండయ్య పేరు తొలి జాబితాలోనే ప్రకటిస్తారని అందరూ ఆశించారు. అయితే మొదటి రెండు జాబితాల్లో బాపట్ల జిల్లాలోని అద్దంకి, పర్చూరు, బాపట్ల, వేమూరు, రేపల్లె నియోజకర్గాలకు సంబంధించిన అభ్యర్థుల పేర్లను ప్రకటించి, చీరాలను పెండింగ్‌లో పెట్టారు. ఈక్ర మంలో కొందరు ఆశావ హులు తమకే టిక్కెట్ అంటూ వేసిన అడుగులతో శ్రేణుల్లో ఒకింత గందరగోళ పరిస్థితి నెలకొంది. తాజాగా మూడో జాబితాలో కూటమి అభ్యర్థి గా టీడీపీ అధిష్ఠానం కొండయ్య పేరును అధికారికంగా ప్రకటించటంతో ఉత్కంఠకు తెరపడింది.

కొండయ్య పేరును టీడీపీ అధికారికంగా ప్రకటించటంతో కూటమిలో ఆనందం నెలకొంది. స్థానిక టీడీపీ కార్యాలయంలో కొండయ్యను కలసి అభి నందనలు తెలిపేందుకు మూడు పార్టీల శ్రేణులు బారులుతీరారు. పుష్ప గుచ్ఛాలు ఇస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో పోటీచేసేందుకు అవకాశం కల్పించిన టీడీపీ, జనసే, బీజేపీ నేతలకు, అందుకు సహకరించిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. సేవకులుగా పనిచేద్దాం.. సత్ఫలితాలు సాధిద్దామని పిలుపునిచ్చారు. అందరం సమిష్టిగా ముందుకు సాగుతూ భావసారూప్యం ఉన్న ప్రతి ఒక్కరిని కలుపుకుని ప్రయాణం చేద్దామని పిలుపునిచ్చారు.

కలిసొచ్చే ప్రతి ఒక్కరిని కలుపునకుపోదాం

వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల తోపాటు కలిసొచ్చే ప్రతి ఒక్కరిని కలుపుకుపోతూ సత్ఫలితాలు సాధిద్దామని టీడీపీ చీరాల నియో జకవర్గ అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. ఉమ్మడి అభ్యర్థిగా టీడీపీ అధి ష్ఠానం తన పేరును ప్రకటించిన అనంతరం శ్రేణులతో మాట్లాడిన తరువాత మొదటగా గొల్లపాలెంలోని గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొ న్నారు. అనంతరం అమరావారివీధిలో వినాయకుని గుడిలో పూజల్లో పాల్గొని ఆశీ ర్వాదం పొందారు. తదనంతరం డాక్టర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరా వు పూలే విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఆత రువాత మసీదులో, సెయింట్‌మార్క్స్ లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థ నల్లో పా ల్గొన్నారు. తదనంతరం వేటపాలెం మండలం దేశాయిపేటలో పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. పార్టీల శ్రేణులతో మాట్లాడారు.



కొండయ్య, ఆయన కుమారుడు గౌరీఅమర్‌నాథ్‌ను సత్కరిస్తున్న అభిమానులు, పార్టీ శ్రేణులు

బయోడేటా



చీరాల, మార్చి 22: టీడీపీ, జన సేన, బీజేపీ కూటమి చీ రాల నియోజకవర్గ అభ్యర్థిగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్యను శుక్రవారం ఆపార్టీ అధి ష్ఠానం ప్రకటించింది.

పూర్తి పేరు: మద్దులూరి మాలకొండయ్య
పుట్టిన తేది : 22-06-1961
స్వగ్రామం: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పొన్నలూరు మండలం మాలెపాడు
విద్యార్హత: బీకాం
భార్య పేరు : బాలకొండమ్మ
సంతానం: కొడుకులు గౌరీ అమర్నాధ్, మహేం ద్రనాథ్, కుమార్తె శివన్‌నారాయణదేవి
కుటుంబ నేపథ్యం: పెద్ద కొడుకు గౌరీఅమర్నాథ్ ప్రముఖ హీరో నిఖిల్ చెల్లిని వివాహమాడారు. ఆర్‌కే ఇంజనీరింగ్ కాలేజి ట్రెజరర్‌గా చేస్తున్నా రు. చిన్న కొడుకు డాక్టర్ మహేంద్రనాథ్ ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీగా ఉన్నారు. అ ల్లుడు గోరిపత్రి త్రినాధ్‌కుమార్ ఐఎఫ్ఎస్ అధి కారి.
రాజకీయ నేపథ్యం: 1995 నుంచి 2001 వరకు మాలెపాడు సర్పంచ్‌గా పనిచేశారు. 2001 నుం చి 2006 వరకు కొండయ్య భార్య బాలకొండమ్మ పొన్నలూరు మండల ఎంపీపీ(టీడీపీ)గా గెలు పొంది పదవీ బాధ్యతలు నిర్వహించారు. 2006 లో బాలకొండమ్మ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ రేసులో నిలిచి ఓటమి చవిచూశారు. 2009లో ఎంఎం కొండయ్య ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి గా(టీడీపీ) పోటీచేసి ఓటమి చెందారు. ఆ తరువాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉ న్నారు. రియల్ ఎస్టేట్, విద్యాసంస్థల నిర్వహణ లో బిజీ అయ్యారు. 2022 ఏప్రిల్ 26న టీడీపీ చీరాల నియోజవకర్గ ఇన్‌చార్జ్‌గా నియమితు లయ్యారు.

తాజాగా చీరాల నియోజకవర్గ కూటమి అభ్య ర్థిగా టీడీపీ అధిష్ఠానం ప్రకటించింది.

హనుమంతరావు ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న రవికుమార్



మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావుకు నివాళి

యద్దనపూడి(మార్టూరు), మార్చి 22: మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు 27వ వర్ధంతి కార్యక్రమాలను శుక్రవారం యద్దనపూడి గ్రామంలో కుటుంబసభ్యులు నిర్వహించారు. ఉదయం గొట్టిపాటి హనుమంతరావు ఘాట్ వద్ద నివాళులర్పిం చారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, దివంగత నేత గొట్టిపాటి నరసయ్య కుమారుడు భరత్, కమలకిషోర్, హనుమంతరావు సోదరుడు, మాజీ ఎంపీపీ గొట్టి పాటి రాంబాబు తదితరులు ఘాట్ వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మండలంలోని పలుగ్రామాల నాయకులు, గొట్టిపాటి అభిమానులు, సన్ని హితులు, మార్టూరు మండలానికి చెందినవారు యద్దనపూడి గ్రామానికి వచ్చి హనుమంతరావుతో తమకున్న పరిచయాన్ని, సాన్నిహిత్యాన్ని గుర్తుకు చేసుకున్నారు. ఆయన జీవితం నేటి తరం రాజకీయనాయకులకు ఆదర్శమని పలువురు ఆయన సహచరులు చర్చించుకున్నారు. రాష్ట్రంలోనే యద్దనపూడి అంటే హనుమంతరావు గుర్తుకు వస్తారన్నారు. అనంతరం గ్రామంలో భారీగా అన్న సంతర్పణ చేశారు.

ప్రతిభచూపిన సబ్ జూనియర్ కబడ్డీ జట్టు



మెడల్ సాధించిన ఆంధ్ర కబడ్డీ సబ్ జూనియర్ జట్టు

చినగంజాం, మార్చి 22: బీహార్ రాష్ట్రంలో ఈనెల 16 నుంచి 20 వరకు జరిగిన 33వ జాతీయ సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్‌లో ఆంధ్ర రాష్ట్ర సబ్ జూనియర్ క బడ్డీ జట్టు 3వ స్థానం స్థానించి మెడల్ కైవసం చేసుకున్నట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ జట్టు కోచ్ చెరుకూరి పుల్లయ్య శుక్రవారం తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ జట్టులో చినగంజాం మండలానికి చెందిన అట్ల అభిలాష్‌రెడ్డి, బో గిరెడ్డి భవానీశంకర్‌రెడ్డి, అట్ల ఆశోక్‌రెడ్డి పాల్గొని క్రీడా ప్రతిభను చాటినట్లు తెలి పారు. 17 ఏళ్ల తరువాత ఆంధ్ర సబ్ జూనియర్ కబడ్డీ జట్టు 3వ స్థానం సాధించి నట్లు పుల్లయ్య తెలిపారు. ఈసందర్భంగా క్రీడాకారులకు ఆంధ్ర రాష్ట్ర కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకటరెడ్డి, యలమంచిలి శ్రీకాంత్, ఉమ్మడి ప్రకా శం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్, అధ్యక్షుడు పి.భాస్కర్, ఎస్.అర్జునరావు, సెక్ర టరీ ఆమంచి వెంకటేశ్వరరావు, కోచ్ చెరుకూరి పుల్లయ్య, సీనియర్ కబడ్డీ క్రీడాకా రులు పి.రామచంద్రారావు, టి.పద్మారావు, ఎస్.శ్రీనివాసరెడ్డి, స్వామిరెడ్డి, రమణారెడ్డి, ఎం.కోటేశ్వరరావు, చినగంజాం జడ్పీ పాఠశాల పీడీ గంటా అంకమ్మలు అభినంద నలు తెలిపారు.

టీడీపీలో పలువురు చేరిక



క్యాంపు కార్యాలయంలో ఏలూరి సమక్షంలో చేరిన విజయ్‌నగర్ వాసులు

మార్టూరు, మార్చి 22: మార్టూరులోని విజయ్‌నగర్ కాలనీ వాసులు శుక్రవారం సాయంత్రం మండలంలోని ఇసుకదర్శిలో గల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో పార్టీలో చేరారు. ఎంపీటీసీ తన్నీరు కొండమ్మ భ ర్త మహేష్ తో పాటు పలువురు పార్టీలో చేరారు. వారికి మెడలో పార్టీ కండువాలు వేసి ఏలూరి స్వాగతించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్ని కల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. మొదటి నుంచి బీసీ ల సంక్షేమం కోసం కృషి చేసింది తెలుగుదేశం పార్టీనేనని ఏలూరి అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను మేనిఫెస్టోలో ఏర్పాటుచేయడానికి బీసీ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశమే ప్రధాన కారణమన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సర్వనాశ నం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని చెప్పారు. మరలా చంద్రబా బు, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కార్యకర్తలందరూ పట్టుదలతో పని చేయాలన్నారు. అందరూ సమిష్టిగా పనిచేసి చంద్రబాబును సీఎం గా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఎన్నికలు ముగిసేంతవరకు పార్టీ కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో తన్నీరు బూదయ్య, కొమెర వీరబ్రహ్మం, కొమెర శ్రీను, తొగటి వెంకటసుబ్బయ్య, తుమ్మల వెంకట్రావు, నల్లూరి అంజిబాబు, తన్నీరు ఏడు కొండలు, తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొనడంతో కంటైనర్ బోల్తా

మేదరమెట్ల , మార్చి 22: జాతీయ రహదారిలోని మేదరమెట్ల బైపాస్‌లో కంటైనర్ లారీని మరో లారీ ఢీకొనడంతో బోల్తాపడింది. శుక్రవారం వేకువజామున విజయవా డ నుంచి ప్లైవుడ్ లోడుతో వెళ్తున్న కంటైనర్ లారీని మరో లారీ పక్కనుంచి ఢీకొన్న సంఘటనలో కంటైనర్ లారీ డివైడర్‌పై బోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డు నిర్మాణ సంస్థకు చెందిన సిబ్బంది రాకపోకలకు అం తరాయం లేకుండా చేశారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వెంకటేష్



మహాలక్ష్మమ్మ అమ్మవారి చెట్టు వద్ద పూజల్లో కరణం వెంకటేష్ తదితరులు

చీరాల, మార్చి 22: స్థానిక ముత్యాలపేట లోని మహాలక్ష్మమ్మ అ మ్మవారి చెట్టువద్ద శు క్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వైసీపీ అభ్యర్థి కరణం వెంకటే ష్ పాల్గొన్నారు. అంత కుముందు ఎంజీసీ మార్కెట్‌లోని అమ్మవా రి ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో పురప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ఓ రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తున్న పోలీసులు

» రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

» ఇతర జిల్లాల ఓట్లు అద్దంకి నియోజకవర్గంలో చేర్పు, అధికారుల తీరుపై వినతిపత్రాలు అందజేత

అద్దంకి, మార్చి 22: ఇతర జిల్లాల ఓట్లను అద్దంకి నియోజకవర్గంలో దొడ్డిదారిన చేర్చటం, విచారణలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిం చటం, పోలీస్ అధికారులు ఒక రాజకీయపార్టీకి కొమ్ముకాస్తూ వ్యవహరిం చటం తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని శుక్రవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కలిసి వినతిపత్రాలు అందజేశారు. పల్నా డు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం దొడ్లేరుకు చెందిన 19 ఓట్ల ను నిబంధనలకు విరుద్ధంగా ఆధార్‌కార్డుల అడ్రస్‌లను మార్పుచేసి అద్దంకి నియోజకవర్గంలో ఓటర్లుగా చేర్చటం, దీనికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రవికుమార్ కోరారు. గతంలో చేసిన ఫి ర్యాదులపై విచారణకు ఆదేశించగా, క్షేత్ర స్థాయి అధికారులు నీరుగార్చే విధంగా వ్యవహరించి తప్పుడు నివేదిక ఇవ్వటంపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరా రు. ఓటర్లకు తెలియకుండా తప్పుడు స్వీయ ఫాం- 7లు దాఖలు చేసిన వ్యక్తులపై కూడా చర్యలు చేపట్టాలని కోరినట్లు ఎమ్మెల్యే రవికుమార్ తె లిపారు. అద్దంకి నియోజకవర్గంలో టీడీపీ సానుభూతిపరులుగా ఉన్న సుమారు వెయ్యి మందికి పైగా ఓటర్ల ఓట్లు తొలగింపునకు ఫాం- 7లు దాఖలుపై అధికారులు విచారణ చేశారు. ఓటర్లకు తెలియకుండానే ఫాం- 7లు దాఖలు చేసినట్లు తేలిన విషయాన్ని కూడా రవికుమార్ వివ రించారు.

బల్లికురవ మండలంలో ఓ రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తూ టీడీపీ సానుభూతిపరులను భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలుస్తుంది. బల్లికురవలో కిరాణా దుకాణంలో ఉన్న వృద్ధుడు శానంపూడి హనుమంతరావును కొట్టడంతో పాటు బెదిరించిన ఎస్సై నాగశివారెడ్డిపై తీరు పై ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటనకు సంబంధించి సీసీ ఫుటేజ్ తొలగించకపోతే రౌడీషీట్ తెరుస్తానని బెదిరించిన విషయం కూడా వివరించారు. ఇందుకుసంబం ధించిన ఆధారాలను కూడా అందజేసినట్లు తెలుస్తుంది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ పోలీస్ స్టేషన్‌లో గ్రామ వైసీపీ నాయకుడు చేత సన్మానం చే యించుకున్న విషయాన్ని కూడా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకుపోయారు. వెంటనే ఎస్సై నాగశివారెడ్డి పై చర్యలు తీసుకొని ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

అద్దంకి రూరల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న శివరామకృష్ణారెడ్డి ఉ మ్మడి ప్రకాశం జిల్లాలో వివిధ ప్రాంతాలలో గత నాలుగున్నర సంవత్స రాలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ బదిలీ చేయకుండా ఉంచటంపై కూడా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు.

పేదల నడ్డివిరిచిన జగన్

» ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధ్వజం

మేదరమెట్ల , మార్చి 22: విద్యుత్ చార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెంచి జగన్‌మోహన్‌రెడ్డి పేదల పై పెనుభారం మోపారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్ర వారం ముప్పవరంలో పార్టీ కార్యాలయంలో కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల, తిమ్మనపాలెం, అనమనమూరు, తమ్మవరం, యర్రబాలెం, బొడ్డువానిపాలెం, పి.గుడిపాడు గ్రామాల పార్టీ శ్రేణులతో ఆయన విడివి డిగా సమావేశమయ్యారు. ఓటరు జాబితా పట్ల అప్రమత్తత, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామలలోని తా జా రాజకీయ పరిస్థితుల గురించి ఆయన చర్చించారు. ఈసందర్భంగా ర వికుమార్ మాట్లాడుతూ 51 రోజులలో టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం ఖాయమన్నారు. జగన్‌రెడ్డి అహంకారమే ఆ యన రాజకీయ అంతానికి దారితీసే పరిస్థితి నెలకొందన్నారు. వ్యవస్థలను మెనేజ్ చేయడంతో పాటు రాష్ట్రంలో ఉన్న పరిపాలనను భ్రష్టు పట్టించారన్నారు. ఐదేళ్లలో అభివృద్ధి మచ్చుకు కూడా కనిపించలేదన్నారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని దివాళా తీయించడంతో పాటు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు నమోదుచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.



మేదరమెట్ల టీడీపీ నాయకులు, బూత్ ఇన్‌చార్జ్‌లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

చంద్రబాబునాయుడు యువతకు ఉన్నత విద్య అవకాశాలతో పాటు ప్రపంచంతో పోటీపడే నైపుణ్యాలను నేర్పించారన్నారు. అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఓడించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల బూత్ కన్వీనర్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, కుటుంబసారథులు, పేజి నేస్తం సభ్యులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

28న దేవతామూర్తుల ప్రతిష్ఠ

» జాగర్లమూడివారిపాలెంలో సర్వాంగ సుందరంగా కోదండ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణం




నల్లరాతితో నిర్మితమైన కోదండ రామచంద్రస్వామి ఆలయం

పంగులూరు, మార్చి 22: మండ లంలోని జాగర్లమూడివారిపాలెం గ్రామంలో శ్రీహనుమత్ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండ రామచంద్రస్వా మి ఆలయం సర్వాంగ సుందరం గా రూపుదిద్దుకుంది. సుమారు మూడు కోట్ల వ్యయ అంచనాతో గ్రా మస్థులు నాలుగేళ్ళ క్రితం ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రా మ ప్రజలు అందించిన భారీ విరా ళాలతో ఆలయ అభివృద్ధి కమిటీ ని ర్మాణం చేపట్టారు. దేవతా మూర్తు లు కొలువు దీరనున్న ప్రధాన ఆల యం పూర్తిగా నల్లరాతితో నిర్మించగా, ఆలయ ముఖమండపం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది. నూతన ఆలయంలో దేవతామూ ర్తుల ప్రతిష్ఠా మహోత్సవం ఈనెల 28వ తేదీ ఉదయం 7.40 గంటల నుంచి 8.20 గంటల మధ్య నిర్ణయించిన దివ్య ముహూర్తంలో జరుగుతుం దని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. 26 నుంచి వేద పండి తు లు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయ సమీ పంలో క్రతువు నిర్వహణకు అవసరమైన యాగశాల నిర్మితంకాగా, ప్రము ఖ వేద పండితులు శతాధిక ప్రతిష్ఠాపనాచార్యులు రొంపిచర్ల వెంక ట సత్యనారాయణాచార్యులు శాస్త్రోక్తంగా ఈప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించనున్నారు. దేవతామూర్తుల ప్రతిష్ఠానంతరం ఈ మహోత్సవా న్ని తిలకించడానికి విచ్చేసే వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

వైభవంగా కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ

మార్టూరు, మార్చి 22: మార్టూరులోని బొడ్డురాయి సెంటరు సమీపంలో ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండు వగా జరిగింది. గత రెండు రోజుల నుంచి అ మ్మవారి దేవస్థానంలో ప్ర త్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు అర్చకులు నిర్వహించారు. వేద పండితులు శాస్త్రోయుక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో పూర్తిచేశారు. అలా గే వినాయకుని విగ్రహం, గోపుర కలశం , మహావతార్ బాబాజీ విగ్ర హాలను ప్రతిష్ఠించారు. ఈకార్యక్రమాలను కారంచేటి వెంకటపిచ్చయ్య శా స్త్రి, కారంచేటి వెంకటప్రసన్న అచ్యుత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. తదనంతరం భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నా రు. అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పొత్తూరి వెంకటరావు, శ్రీరాం శేషగిరిరావు, గుడివాడ సుబ్రమణ్యం, కె.వెంకట మారుతిరావు, చేబ్రోలు నారాయణ మూర్తి, పొత్తూరి శివ, గుర్రం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహం



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి

గుండ్లకమ్మ నది సంరక్షణలో అధికారులు విఫలం



సేవ్ గుండ్లకమ్మ కరపత్రాలు చూపిస్తున్న పలు ప్రజా సంఘాల ప్రతినిధులు

అద్దంకి, మార్చి22: గుండ్లకమ్మ నదిని సంరక్షించటంలో అధికారులు పూర్తిగా విఫ లమయ్యారని పొల్యూషన్ కంట్రోల్, రివర్ కన్జర్వేషన్ కమిటీ కన్వీనర్ మన్నం త్రిమూ ర్తులు అన్నారు. గుండ్లకమ్మ నది సంరక్షణ పై ప్రీలీగల్ ఎయిడ్ షేక్ మహ్మద్ రఫీకి శు క్రవారం కోర్టు ఆవరణలో వినతిపత్రం అం దజేశారు. ఈసందర్భంగా పలువురు ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ జీవనదిగా ఉన్న గుండ్లకమ్మ నదిని అన్నివిధాలుగా కాపాడాలని పలుశాఖల అధికా రులకు ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో గుండ్లకమ్మ నది డంపింగ్ యార్డు గా మారిందన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలతో 1985లో నిర్మించిన బ్రి డ్జికి ప్రమాదం పొంచి ఉందన్నారు. సంబం ధిత శాఖల అధికారులు స్పందించకపోతే గ్రీన్ ట్రిబునల్‌కు వెళతామని చెప్పారు. గుండ్లకమ్మ నది దుస్థితిపై పలుసార్లు ప్ర చురితమైన క్లిప్పింగ్‌లను కూడా వినతిప త్రంతో జతచేశారు. కార్యక్రమంలో పలు ప్ర జాసంఘాల ప్రతినిధులు మన్నం త్రిమూ ర్తులు, జ్యోతి చంద్రమౌళి, ఏజీపీ యర్ర మోతు రమేష్, అన్నమనేని వెంకటరావు, చెన్నుపాటి రామాంజనేయులు, చిన్ని మురళీకృష్ణ, మంగమూరి చిరంజీవి, వారణాసి రఘురామశర్మ, పు ట్టంరాజు తులసీదాస్, తదితరులు ఉన్నారు.

ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలి

చీరాలటౌన్, మార్చి 22: విద్యుత్ అధికారులు కచ్చితంగా ఎన్నికల నిబంధన లు పాటిస్తూ విధులు నిర్వహించాలని ఎస్ఈ కె.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. నిరంతరం నాణ్యమైన వి ద్యుత్ సేవలు అందించాలన్నారు. వినియోగదారుల నుంచి బకాయిలు వసూ లు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ జాన్ థామ స్, అన్ని డివిజన్‌లకు చెందిన డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

పంగులూరు: ఎన్నికల నిబంధనలు ప్రతిఒక్కరూ విధిగా పాటిం చాలని ఎస్ఐ తిరుపతిరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డారు. అనుమతులు లేకుండా రాజకీయ పార్టీల గుర్తులు, వ్రాతలు, నాయకుల ఫొటోలు కలిగిన ఫ్లెక్సీలు పెట్టడం, జండాలు కట్టడం, గోడలమీద బొమ్మలు వే యడం, ప్రచారం కోసం వాహనాలు ఉపయోగించరాదన్నారు. 30 పోలీస్ యా క్ట్ అమలులో ఉన్నందున చీరాల డీఎస్పీ వ్రాతపూర్వ అనుమతి లేకుండా సభ లు, ర్యాలీలు, ధర్నాలు, ప్రచార కార్యక్రమాలు చేయరాదని చెప్పారు. మైక్ వా డేందుకు అనుమతి పొంది ఉండాలని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తిరుపతిరావు తెలిపారు.

టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

మార్టూరు, మార్చి 22: మార్టూరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగ ణంలో ఎంఈసీసీ తూర్పు బజారు ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ సా యి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 48 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమ తులుగా రూ.20,116, రూ.15,116, రూ.10,116 అందజేస్తున్నట్లు కమిటీ సభ్యు లు తెలిపారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అద్దంకిటౌన్, మార్చి 22: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతల కు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగపర్చుకుని ఆరోగ్యంగా ఉండాలని సీడీపీవో ఏ.కృష్ణకుమారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాజులపాలెంలో పౌ ష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ జయసింహ ఆ రోగ్యపరంగా మహిళలు, బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివ రించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కె.రమాదేవి, బి.ఇందిరమ్మ, ఏ.అరుణా దేవి, కె.ఇందిర, ఎస్.పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మార్చి 22: మార్టూరు పంచాయతీ పరిధిలోని బండి నాగేశ్వర రావు కాలనీకి చెందిన టీడీపీ నాయకుడు బండి అయ్యన్న సతీమణి చింపిర మ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శుక్రవారం ఆమె వర్ధంతి సంద ర్భంగా టీడీపీ బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. నివాళులర్పించిన వారిలో బండి నాగేశ్వరరావు, తాటి నాగేశ్వరరావు, క మ్మ శివనాగేశ్వరరావు, కామినేని జనార్దన్, మిన్నెకంటి రవికుమార్, తదితరులు ఉన్నారు.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

ఈపూరుపాలెం(చీరాలటౌన్), మార్చి 22: ఎన్నికలు నిబంధనలను ప్రతిఒక్క రూ పాటించాలని రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ శికుమార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి మండల పరిధిలోని ఈపూరుపాలెం సెంటర్‌లో ప్రజలతో అవగాహన కార్యక్రమం, నేర నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడరాదని సూచించారు.

టీడీపీలో బీసీలకు సముచిత స్థానం

పర్చూరు, మార్చి 22: బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత తెలు గుదేశం పార్టీదేనని ఆపార్టీ యాదవ జేఏసీ కన్వీనర్ పాలేరు నాగరాజు అన్నా రు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మూడో జాబితాలో చీరాల నియోజకవర్గ అభ్యర్థిగా ఎంఎం కొండయ్యను ఎంపిక చేయటం పట్ల స్థానిక పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసంద ర్భంగా నాగరాజు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమన్నారు. కొండయ్యకు సీటు కేటాయించటంతో సహకారం అందిం చిన బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మానం హరిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, గనిపిశెట్టి కోటేశ్వరరావు, గ్రంధి రాజేంద్ర, నూతనపాటి ఇబ్రాయిల్, షేక్ గౌస్, హైటెక్ సుభానీ, పఠాన్ బాజీ, దరియా, చేజర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో గడ్డివామి దగ్ధం

కుంకులమర్రు(పర్చూరు), మార్చి 22: కారంచేడు మండలం కుంకలమర్రు లో జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డివామి దగ్ధమైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కాకాని విష్ణు కాలువగట్టు మసీదు సెంట ర్ సమీపంలో ఏర్పాటు చేసుకున్న గడ్డివామి అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. మంటలు చెలరేగటంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న చీరాల అగ్నిమాపక సిబ్బంది మంటలకు ఆర్పేప్రయత్నం చేయగా అప్పటికే కాలిబూడిదయింది. ఈప్రమాదంలో రూ.1.5 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితులు వాపోతున్నారు. ప్రమాదవశాత్తు జరిగిందా, మరి ఇతర కారణాల వల్ల అగ్నిప్రమాదం జరిగిందన్న విషయం తెలియాల్సి ఉంది.

ఇడుపులపాడులో పోలీసుల కవాతు

ఇంకొల్లు, మార్చి 22: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బీఎస్ఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది మండలంలోని ఇడుపులపాడులో శుక్రవారం రాత్రి కవాతు నిర్వహిం చారు. ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు ఎటువంటి అ వాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ మల్లికార్జునరావు తెలిపారు.

రోటరీ వితరణ

పర్చూరు, మార్చి 22: మెరుగైన పారిశుధ్య కార్యాక్రమాలు చేపట్టేవిధంగా రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.70వేలు విలువ చేసే డస్ట్‌బిన్‌లను పారిశుధ్య కార్మికులకు అందజేశారు. స్థానిక రోటరీ భవనం లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాస రావు నేతృత్వంలో అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సీనియర్ రోటరీ సభ్యులు పాబోలు ఉదయ భాస్కర్, కోడూరి సుబ్రహ్మణ్యా చారి, అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో నేత్రదానం

ఇంకొల్లు, మార్చి 22: ఇంకొల్లులో నేత్రదానం జరిగింది. గొల్లపాలెం గ్రామా నికి చెందిన కోటపాటి శ్రీనివాసరావు(57) మృతి చెందగా, శుక్రవారం రోటరీ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు మృతుని నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన మృతుని కుటుం బసభ్యులు సుధారాణి, ఈశ్వర్, ప్రణీతలను రోటరీ సభ్యులు అభినందించారు.

కూటమి సంబరాలు

చీరాల, మార్చి 22: టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా ఎంఎం కొండయ్యను శుక్రవారం ప్రకటించంతో ఆయాపార్టీల శ్రేణులు స్థానిక గడియార స్తంభం సెంటర్లో పెద్దఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. మి ఠాయిలు పంచి పెట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, జనసేనాని పవన్‌కల్యాణ్‌ల చిత్రాలతో యువకులు సందడి చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ ఫుటేజ్‌లను స్వాధీనం చేసుకొన్న ఎస్పీ కార్యాలయ ఎస్ఐ

బల్లికురవ, మార్చి 22: బల్లికురవ పోలీసు స్టేషన్‌లో రికార్డు అయిఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌లను శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయ ఐటీ కోర్ ఎస్ఐ నాయ బ్ రసూల్ స్వాధీనం చేసుకొన్నారు. ఎన్నికల కోడ్ అమలులోఉన్నా బల్లికురవ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నాగశివారెడ్డిని కొమ్మినేనివారిపాలెం వైసీపీ నేత కలిసి శాలువాలతో సత్కరించినట్లు పత్రికలలో వచ్చిన కథనాలపై ఎస్పీ స్పందించా రు. బల్లికురవ పోలీసుస్టేషన్‌లో గత రెండు రోజుల నుంచి రికార్డు అయిన సీసీ ఫుటేజ్ వివరాలను తనిఖీచేసి వెంటనే వాటిని తీసుకోవాలని ఆదేశించా రు. దీంతో బాపట్ల నుంచి వచ్చిన ఎస్ఐ సీసీ ఫుటేజ్ హార్డు డిస్కును తీసుకెళ్లారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బల్లికురవ, మార్చి 22: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండా లని గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి భారతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కూకట్లపల్లిలో జరిగిన వైద్య శిబిరంలో 106 మందికి పరీక్షలు చేశారు.సీజనల్ జ్వరాలు అధికంగా ఉన్నట్లు వచ్చిన సమాచారం మేర కు వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యాధికారిణి తెలిపారు.


విధుల నుంచి వలంటీర్ల తొలగింపు

అనంతసాగరం/కావలిరూరల్ : ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వలంటీర్లపై వేటు పడుతోంది. అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న అనంతసాగరం మండలం చిలకలమర్రికి చెందినహేమంత్, గోగులపల్లికి చెందిన చుక్క విజయ్ వలంటీర్లను విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీవో తాజ్‌మస్రూర్ తెలిపారు. అలాగే వైసీపీ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న కావలి మండలం ఆముదాలదిన్నె వలంటీర్ తాతా ప్రవీణ్‌ను కూడా విధుల నుంచి తొలగించారు. అంతేగాక 1వ పట్టణ సీఐ రాజేష్ సదరు వలంటీరుపై కేసు నమోదు చేశారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు

జిల్లా వార్తలు

శనివారం 23 మార్చి 2024

రంజాన్ వేళలు ఇఫ్తార్ (శనివారం) : 6.22 | సహరి (ఆదివారం) : 4.52

ఉష్ణోగ్రతలు నెల్లూరు : 34.6 26.2 | కావలి : 34.0 24.0 | కందుకూరు : 33.0 25.0 | ఆత్మకూరు : 36.0 24.0 | ఉదయగిరి : 34.0 22.0

పెంచులోరి సన్నిధిలో
చంద్రన్న

స్వామి, అమ్మవార్లను దర్శించుకొని పూజలు

ఘన స్వాగతం పలికిన టీడీపీ నేతలు

రాపూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. సుమారు ఇరవై నిముషాలపాటు ఆలయంలో గడిపిన చంద్రబాబు సంప్రదాయం ప్రకారం అర్చకులు ఆయన గోత్రనామాలతో పూజలు చేశారు. శ్రీవారి కండువాను చంద్రబాబు మెడలో వేసి ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం ఎదుట ఉన్న హనుమంతుడిని కూడా దర్శనం చేసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాదు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో చంద్రబాబు రాపూరు మండలం గోనుపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. సర్వేపల్లి, వెంకటగిరి, సూళ్లూరుపేట అభ్యర్థులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, లక్ష్మీ సాయి ప్రియ, నెలవల విజయశ్రీలతోపాటు కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, హేమలత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావు, నాయకులు పరసారత్నం, నెలవల సుబ్రహ్మణ్యం, వేనాటి సతీష్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కేవీటీ ప్రసాద్‌నాయుడు తదితరులు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన చంద్రబాబు పెంచలకోనకు చేరుకున్నారు. సంప్రదాయ దుస్తులతో వచ్చిన చంద్రబాబు ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించు కున్నారు. చంద్రబాబును చూసేందుకు భక్తులు, టీడీపీ కార్యకర్తలు ఆసక్తి చూపారు. అనం తరం 4.30 గంటల ప్రాంతంలో హెలికాప్టర్‌లో ఉండవల్లికి తిరుగు పయనమయ్యారు. చంద్రబాబు రాక నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు.

నేడు నారా భువనేశ్వరి రాక

వెంకటాచలం: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శనివారం వెంకటాచలం మండలానికి రానున్నారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా పుంజులూరుపాడు, కురిచెర్లపాడు గ్రామాలలో ఉదయం ఆమె పర్యటించనున్నారు చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనోవేదనకు గురై మృతి చెందిన ఆర్ని నారాయణరెడ్డి, సుబ్బానాయుడు రెండు కుటుంబాలను ఆమె పరామర్శిస్తారన్నారు.



శ్రీవారి ఆలయంలో చంద్రబాబు











సూర్యప్రభ, హంస వాహనాల్లో శ్రీరంగనాథుడి చిద్విలాసం

శ్రీరంగడికి సూర్య తేజం

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 22 : తల్పగిరి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై పేట ఉత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం హంస వాహనంలో స్వామివారికి నగరోత్సవం జరిగింది. ఉభయదాతలుగా రంగాచారి వెంకటేష్, హేమ దంపతులు, కంచర్ల సతీష్ చంద్రగుప్తా, మాలిని దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సహాయ కమిషనర్ కే జనార్దన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు, ధర్మకర్తలు, ఆలయ సహాయ కమిషనర్, ఈవో డబ్బుగుంట వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం సింహ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహన సేవ జరగనున్నాయి. కాగా, ఈనెల 27వతేదీ స్వామి వారికి రథోత్సవం జరగనుంది. ఇందుకుగాను శనివారం ఉదయం 11.30 గంటలకు రథంపై కలశ స్థాపన, పూజ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ వర్గాలు తెలిపాయి.

18 ప్రాంతాల్లో చెక్‌పోస్టులు

నెల్లూరు (హరనాథపురం) : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు అక్రమ రవాణా జరగకుండా జిల్లాలోని 18 ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా శుక్రవారం సచివాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించగా, కలెక్టర్ తన చాంబర్ నుంచి పాల్గొన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై మీనాకు వివరిస్తూ పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

'మోహిని'గా మురిసి..
గరుడుడిపై మెరిసి!

బ్రహ్మోత్సవాల్లో ప్రసన్నుడి వైభోగం

చిట్రగుంట, మార్చి 22 : బిలకూట క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రసన్న వేంకటేశ్వర స్వామివారు మోహినీ అవతారంలో దర్శనమిచ్చారు. శిష్టరక్షణ దుష్టశిక్షణకై రాక్షస బారి నుంచి దేవతలను రక్షించేందుకు మహావిష్ణువు మోహినీ అవతారం ఎత్తారని ఆలయ ప్రధాన అర్చకుడు వీపూరి సత్యనారాయణ భక్తులకు వివరించారు. స్వామివారి మోహినీ అవతార ముఖాన్ని అద్దంలో చూసిన భక్తులు ఎంతగానో మురిసి పోయారు. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం స్వామి అమ్మవార్ల మూల విరాట్‌లకు పూలంగిసేవ భక్తులకు కనువిందు చేసింది.



మోహిని అవతారంలో దర్శనమిచ్చిన ప్రసన్నుడు

● **గరుడుడిపై కొలువుదీరి..**

రాత్రి గరుడుడిపై కొలువుదీరిన స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. విశాఖ నుంచి చెన్నై వరకు ఉన్న తూర్పు తీరప్రాంతాల్లోని 81 గ్రామాల శంభుని కుల సమాజం సహకారంతో ఈ మహోత్సవం వేడుకగా సాగింది. ఆలయ పాలక మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఈవో రాధాకృష్ణ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● **శ్రీవారిపాదాలకు ప్రత్యేక పూజలు**

విశ్వనాథరావుపేట, తాళ్ళూరు పంచాయతీల మధ్య అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీవారి నిజపాదాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. దాతల సహకారంతో మూడు రోజులపాటు అన్నసంతర్పణ కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు. కాగా, కావలికి చెందిన జేఎంసీ కన్స్ట్రక్షన్స్ అధినేత జనిగర్లమహేంద్ర యాదవ్ బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు భక్తులకు అన్నదానం జరుగుతోంది. అలాగే శేషసాయి మందిరం, నాంచారమ్మ బ్రాహ్మణ ఆర్యవైశ్యుల సత్రాల్లో అన్నదానం జరుగుతోంది.

పార్లమెంట్‌కు వీపీఆర్..
సర్వేపల్లికి సోమిరెడ్డి!

● మూడో జాబితా విడుదల చేసిన టీడీపీ





నెల్లూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిల పేర్లను ఆ పార్టీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించింది. ఈ రెండు స్థానాల అభ్యర్థుల ప్రకటనతో జిల్లాలోని అన్ని స్థానాలకు టీడీపీ అభ్యర్థులు ఖరారయ్యారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి (వీపీఆర్) జిల్లా ప్రజలకు సుపరిచితులు. ప్రముఖ పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందిన వీపీఆర్ ధార్మిక, సేవా కార్యక్రమాల ద్వారా జిల్లావాసులకు దగ్గరయ్యారు. వీపీఆర్ ట్రస్టు ద్వారా వందలాది గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి దాహార్తి తీరుస్తున్నారు. నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నారు. ఈయన సమాజానికి చేస్తున్న సేవల ఫలితంగా ఈయనకు రాజ్యసభ సభ్యత్వం లభించింది. రాజ్యసభ సభ్యుడిగా ఆరేళ్లపాటు సేవలందించారు. ఈ ఎన్నికలలో నెల్లూరు పార్లమెంట్‌కు టీడీపీ అభ్యర్థిగా ప్రత్యక్ష బరిలో నిలుస్తున్నారు.

● ఇక సర్వేపల్లి టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఖరారయ్యారు. టీడీపీ సీనియర్ నాయకుడు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అయిన సోమిరెడ్డి పేరు తొలి జాబితాలోనే ప్రకటించాల్సి ఉంది. కొన్ని ప్రత్యేక కారణాల నేపథ్యంలో అధిష్ఠానం పెండింగ్‌లో ఉంచింది. ఈ క్రమంలో అభ్యర్థి విషయమై రకరకాల పుకార్లు వచ్చాయి. అయితే సోమిరెడ్డి పార్టీకి చేసిన సేవలను, సీనియారిటీని దృష్టిలో ఉంచుకొని పార్టీ పెద్దలు ఆయన్నే సర్వేపల్లి అభ్యర్థిగా ప్రకటించింది. కాగా, జిల్లాలోని నెల్లూరు నగరం, రూరల్, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు, కోవూరు నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లను ఒకటి, రెండు జాబితాల్లో ప్రటించిన విషయం తెలిసిందే.

పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకి చర్యలు

నెల్లూరు, (జడ్పీ), మార్చి 22: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకి చర్యలు చేపట్టినట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ తెలిపారు. జిల్లాలోని డీఈఈ, ఏఈఈలతో శుక్రవారం అయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గూడూరు సబ్ డివిజన్‌లో 434, కోవూరు డివిజన్‌లో 386, నాయుడు పేట డివిజన్ 463, నెల్లూరు రూరల్ 509, నెల్లూరు నగరంలో 298 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికల జిల్లా అధికారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ప్రతి కేంద్రంలో విద్యుత్ సరఫరా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలకు
న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్!



కందుకూరు, మార్చి 22 : స్థానిక తిక్కవరపు రామిరెడ్డి (టీఆర్ఆర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ దక్కిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 14, 15వ తేదీలలో న్యాక్ బృందం కళాశాలను సందర్శించినట్లు తెలిపారు. కళాశాలలో బోధనా పద్ధతులు, పరిశోధనా సామర్థ్యం, మౌలిక వసతులు, విద్యార్థుల క్రీడా, సాంస్కృతిక సామర్థ్యాలు, కళాశాల నిర్వహణ, హరితవనాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఏ ప్లస్ గ్రేడ్‌ను కేటాయించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ రాజగోపాలబాబు, అధ్యాపకులు, సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు.

12 వేల టన్నుల
క్వార్ట్జ్ సీజ్!

- పొదలకూరు, సైదాపురం మండలాల్లో దాడులు
- ఈ సరుకు విలువ రూ.50 కోట్లు!
- ఎట్టకేలకు కదిలిన అధికార యంత్రాంగం
- బాధ్యులను గుర్తించాలంటూ పోలీసులకు ఫిర్యాదు

నెల్లూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల కోడ్ రావడం, ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేయడం ప్రారంభించడంతో ఎట్టకేలకు జిల్లా అధికార యంత్రాంగం కదిలింది. గడిచిన మూడు రోజుల వ్యవధిలోనే సుమారు 12 వేల టన్నుల క్వార్ట్జ్‌ను అధికారులు సీజ్ చేశారు. ప్రభుత్వ, పట్టా భూముల్లో అనధికారికంగా తవ్వకాలు జరిపి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన క్వార్ట్జ్‌నూ గుర్తించారు. పొదలకూరు మండలం మొగళ్లూరులో ఒకచోట 3 వేల టన్నులు, మరో చోట వెయ్యి టన్నుల అక్రమ క్వార్ట్జ్‌ను సీజ్ చేశారు. మరుపూరులో 2,990 టన్నుల క్వార్ట్జ్‌ను పట్టుకున్నారు. పొదలకూరు మండలంలోని గురవాయపాలెంలో ఓ చోట 1200 టన్నులు, మరో చోట 450 టన్నుల మైకా క్వార్ట్జ్‌ను సీజ్ చేశారు. ఇక సైదాపురం మండలం జోగుపల్లి వద్ద కూడా మరో 3 వేల టన్నుల క్వార్ట్జ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకు విలువ సుమారు రూ.50 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఈ సరుకును స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగించారు. అలానే పొదలకూరు, సైదాపురం పోలీసు స్టేషన్లలో కూడా కేసులు పెట్టారు. ఆ క్వార్ట్జ్‌ను అక్రమంగా తవ్విన వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని ఫిర్యాదుల్లో మైనింగ్ అధికారులు పేర్కొన్నట్లు తెలిసింది.

● **తెర వెనుక ఎవరు?**

ఇంత భారీ మొత్తంలో అక్రమంగా తవ్విన క్వార్ట్జ్‌ను అధికారులు సీజ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ సరుకంతా ఎవరిది? ఎవరి ప్రమేయంతో ఇంత బరితెగించి అక్రమ తవ్వకాలు జరిపారు? తెరవెనుక ఉన్న డాన్‌లు ఎవరు? అన్నది ఆసక్తిగా మారింది. వైసీపీ కీలక నేతల కనుసన్నల్లో ఈ అక్రమ క్వార్ట్జ్ తవ్వకాలు జరిగినట్లు స్థానికులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. మరి ఆ నేతలపై కేసులు నమోదు చేస్తారా లేక తూతూమంత్రంగా ఎవరో ఒకరిపై చిన్నపాటి కేసులు పెట్టి వదిలేస్తారా!? లేక అసలు కేసే లేకుండా చేస్తారా!? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఓ వైపు అక్రమ క్వార్ట్జ్ తవ్వకాలను ప్రతిపక్షాలు ఆధారాలతో సహా నిరూపిస్తుండగా, మరోవైపు అధికారులు దాడులు చేస్తూ ఆ క్వార్ట్జ్‌ను సీజ్ చేస్తున్నారు. అయినా వైసీపీ నేతలు అక్రమ తవ్వకాలు జరగలేదంటూ ఎదురుదాడులు చేస్తుండటం ప్రజలను విస్తుగొలుపుతోంది. ఇప్పుడు అధికారులు దాడులు చేసి సరుకు సీజ్ చేస్తున్నారు సరే.. మరి ఇప్పటివరకు జరిగిన అక్రమాల మాటేమిటన్న ప్రశ్న తలెత్తుతోంది.



పొదలకూరు మండలం మొగళ్లూరులో అధికారులు సీజ్ చేసిన క్వార్ట్జ్

కలిసి కట్టుగా విజయం సాధిద్దాం

● జనసైనికులకు పిలుపునిచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



జనసేన పార్టీ కార్యాలయంలో వీపీఆర్, ప్రశాంతి, ఆనం, కాకర్ల, అజీజ్, మనుక్రాంత్ తదితరులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మార్చి 22: జిల్లాలో, రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. నెల్లూరులోని జనసేన జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడటంతోనే గెలుపు ఖాయమైందన్నారు. నారా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసు కోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి, నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి జనసైనికులందరూ సహకరించాలని కోరారు. టీడీపీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కొన్ని సమీకరణల వల్ల కూటమి పార్టీలకు జిల్లాలో సీటు కేటాయించలేక పోయామన్నారు. రాష్ట్రాన్ని జగన్మోహన్‌రెడ్డి కబంధ హస్తాల నుంచి రక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఆనం రంగమయూర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీకేల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

● జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి

కలువాయి, మార్చి 22: వారంరోజుల్లో ప్రతి రైతుభరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి తెలిపారు. శుక్రవారం వెరుబొట్లపల్లిలో నూర్పిడి చేసిన వరి ధాన్యంను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కేంద్రాలకు రైతులు ధాన్యంను తీసుకొచ్చి మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. తెలంగాణా మసూరి రకం ధాన్యంను చైన్నైలోని రెడ్‌హిల్స్ మార్కెట్‌లో పుట్టి రూ.21 వేల అమ్ముకుంటున్నామని రైతులు ఆమెకు తెలిపారు. జొన్నలు కూడా మార్కెఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి ప్రతాప్ ఉన్నారు.

ఆత్మకూరు: ప్రతి రైతుభరోసా కేంద్రంలో ధాన్యం కొనగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని మండల వ్యవసాయశాఖాధికారి కిషోర్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు అమ్ముకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పుట్టికి(850 కేజీలు) రూ.18,725 లెక్కన, కెఎన్ఎం-1638, ఆర్ఎన్ఆర్-15048 మొదలైన గ్రేడు-ఏ రకాలను కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం తరలింపునకు గోనె సంచులను ఉచితంగా సరఫరా చేయడంతో పాటు లేబర్ చార్జీలు, ధాన్యం రవాణా ఖర్చులు సైతం ప్రభుత్వం భరిస్తుందని వివరించారు.

చేజర్ల : రైతులు పండించిన జొన్న పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి తెలిపారు. శుక్రవారం చిత్తలూరులో రైతులు పండించిన జొన్నలను పరిశీలించారు. బయట మార్కెట్‌లో దళారులను బతిమలాడితే క్వింటం కేవలం రూ.2 నుంచి రూ.3వేలు వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని వ్యవసాయశాఖ అధికారి ముందు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తేమశాతం, నాణ్యతా ప్రమాణాలకు తగినట్లుగా ఉంటే మార్కెఫెడ్‌తో క్వింటం రూ.3180కు కొనుగోలు చేస్తారని తెలిపారు. జొన్నలు పండించిన రైతులు అర్‌బీకేలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వరి ధాన్యానికి కూడా మద్దతు ధర బాగుందని రైతులెవ్వరూ దళారులను నమ్మి మోసపోకుండా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏడీఏ నర్సోజీరావు, ఎఈవో వెంకటేశ్వర్లు, వీఏఏ, రైతులు పాల్గొన్నారు.



చిత్తలూరులో జొన్నలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి



ఆత్మకూరు: రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎంఏవో కిశోర్‌బాబు

ఎన్నికల నియమావళి పాటించండి

సీతారామపురం, మార్చి 21: పంచాయతీలోని బస్టాండ్ సెంటర్, మెయిన్‌బజార్, పరమటివీధి, కోటవీధి, రాజుగారి వీధి, నారాయణంపేట, పాండ్రంగి, కొటాల్, సంగసానిపల్లి ప్రాంతాల్లో శుక్రవారం మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ అధికారి అబ్దుల్ కలాం ఆజాద్, ఈవోపీఆర్డీ భార్గవి పర్యటించారు. రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లు, స్టిక్కర్లు ఉండరాదని కార్యదర్శి జీవన్‌కుమార్‌కు సూచించారు. అనంతరం సీతారామపుర పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. దివ్యాంగులకు ర్యాంపుల ఏర్పాటుపై చర్చించారు.

నైపుణ్యాలను వెలికితీయాలి



విద్యార్థి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

ఉదయగిరి రూరల్, మార్చి 22: విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలు, నైపుణ్యాలను వెలికితీసేలా బోధన చేయాలని ఎంఈవో-1 షేక్ మస్తాన్‌వలి సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌బీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని, రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పాఠశాలల్లో రాజకీయ నాయకుల ఫోటోలు లేకుండా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఏప్రిల్‌లో జరిగే ఎస్ఏ-2 పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రంగులు మాయం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వరికుంటపాడు, మార్చి 22: మండలంలో ఎన్నికల కోడ్ అమలు తీరుపై శుక్రవారం ఆంధ్ర జ్యోతిలో ప్రచురితమైన నామమాత్రపు పర్యవేక్షణ కథనానికి అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. మండల కార్యాలయంలోని పార్టీ రంగులు కనిపించకుండా బెంచీలకు తెల్ల సున్నం వేయించారు. అలాగే గ్రామాల్లో సమగ్రంగా పరిశీలించి కోడ్ అమలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.



గుర్తులు కనిపించకుండా వేసిన సున్నం

ట్రైనీ కలెక్టర్ గండిపాలెం జలాశయం పరిశీలన

ఉదయగిరి రూరల్, మార్చి 22: పొన్నెబోయిన చెంచురామయ్య గండిపాలెం జలాశయాన్ని శుక్రవారం ట్రైనీ కలెక్టర్ సంజనాసిన్హా జలవనరుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జలాశయ నిర్మాణాన్ని ఎప్పుడు ప్రారంభించారు. ఎప్పటికీ పూర్తయ్యిందని, జలాశయానికి నీరు ఎక్కడ వస్తుందని, జలాశయం కింద ఆయకట్టు సాగు ఎంత ఉందని అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం జలాశయ గేట్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జలాశయం పరిధిలో విధులు నిర్వహించే లస్కర్లు వారిని కలిశారు. కొన్నినెలలుగా తమకు వేతనాలు ఇవ్వలేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ దృష్టికి వెళ్లి మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉదయగిరి ఆనకట్ట, పెద్దచెరువులను పరిశీలించారు. ఆయన వెంట జలవనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ చంద్రమౌళి, ఏఈలు సురేష్, వేణు, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న సంజనా సిన్హా

క్షయవ్యాధిపై అప్రమత్తత అవసరం

దుత్తలూరు (ఉదయగిరి రూరల్), మార్చి 22: ఒకటి, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం ఉంటే క్షయవ్యాధిగా అనుమానించి పరీక్షలు చేయించుకొని అప్రమత్తంగా ఉండాలని వైద్యులు మనోజ్ఞ, అయూబ్‌అప్సర్, హరీష్‌లు సూచించారు. శుక్రవారం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్రవాడ, దుత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన సదస్సు లు, గ్రామాల్లో నినాదాలతో కూడిన ర్యాలీ చేపట్టారు. క్షయవ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స పూర్తయ్యే వరకు ఉచితంగా మందులతో పాటు ఆ వ్యక్తికి నెలకు రూ.500లు పోషకాహార నిమిత్తం నగదు అందజేస్తామన్నారు. 2025 నాటికి క్షయవ్యాధిని పూర్తిగా అంతం చేయడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. సీహెచ్‌వో ఓంకారయ్య, ఎంపీహెచ్‌వోలు రియాజ్, ఖాజామొహిద్దీన్, షఫీ, శివ, షబ్బీర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● **ఉదయగిరి :** స్థానిక బాలాజీనగర్, నాగులబావివీధి, ఆంజనేయస్వామి గుడి, బ్రాహ్మణవీధి, మెయిన్‌బజార్ మీదుగా ప్రపంచ క్షయవ్యాధి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గండిపాళెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి శివకల్పన మాట్లాడారు. ప్రతిఒక్కరూ క్షయవ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నౌషాద్, సూపర్‌వైజర్లు బోగ్యం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఉదయగిరిలో ర్యాలీ చేపడుతున్న వైద్యఆరోగ్య సిబ్బంది

పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తే క్రిమినల్ చర్యలు

● ఎన్నికల అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్

వరికుంటపాడు, మార్చి 22: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగులతో సహా వలంటీర్లు, ఉపాధిహామీ సిబ్బంది రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. బీఎల్వోలు సైతం పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ప్రతి ఉద్యోగి రోజువారీ విధులతో పాటు ఎన్నికల విధులను నిర్వర్తించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోను ఓటర్లకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలన్నారు. ఆయన వెంట తహసీల్దారు అరుణాదేవి, ఎంపీడీవో వెంకటకృష్ణ కుమారి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజారమేష్ ప్రేమ్‌కుమార్

మర్రిపాడులో టీడీపీ నాయకుల ప్రచారం

సంగం, మార్చి 22: మర్రిపాడులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంపై శుక్రవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. వారివెంట టీడీపీ నాయకులు గొల్లపల్లి హజరత్‌బాబు ఉన్నారు.

అటవీ శాఖ ఫ్లెక్సీల ఏర్పాటు

ఉదయగిరి, మార్చి 22: ఉదయగిరి అటవీరేంజ్ అధికారి ఉమామహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది శుక్రవారం వివిధ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రేంజ్ పరిధిలోని బస్సు సెంటర్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. అడవుల్లో ప్రయాణించే సమయంలో సిగరెట్, బీడీ తాగరాదన్నారు. వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అడవి జంతవులను వేటాడితే శిక్షార్హులవుతారన్నారు. అడవుల్లో మద్యం సేవించి ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించరాదన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా చూడాలన్నారు.



ఉదయగిరి బస్టాండ్‌లో అటవీ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు

వింజమూరు, మార్చి 22: మండలంలోని చెరువుల్లోని మట్టిని కొందరు అక్రమంగా మట్టిని తర లించడం వలన పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయం గా ఉన్నాయి. వానకాలంలో నీరు వచ్చి చెరువులో చేరినా గుంతలతో పంటలకు చేరవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగుల్లో కూడా ఇలా పెద్ద గోతు లు ఏర్పాటు చేయడం వలన నీరు ఎక్కడికక్కడే ఇంకిపోతు న్నాయి. వీరికి ప్రభుత్వ స్థలం ఎక్కడ కనపడ్డా కూడా జేసీబీలు పెట్టి టిప్పర్లతో మట్టిని తవ్వి తరలి స్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు. ఈ సమస్యతో సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే మట్టిని బేస్ మట్టంలో నింపేందుకు నా నా తంటాలు పడాల్సి వస్తుంది. మట్టి మాఫియా ఒక ట్రాక్టర్ మట్టిని రూ.700 నుంచి రూ.వెయ్యి వసూలు చేస్తున్నారు. మట్టి మాఫియా ప్రభుత్వానికి పైసా కట్టకుండా రాత్రి వేళల్లో సెలవుదినాల్లో మట్టిని తరిస్తూ రూ.లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు.



చెరువులో మట్టిని తవ్వడంతో ఏర్పడిన గుంతలు

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

కమ్ముకున్న కరువు!



చుక్క నీరు లేకుండా ఎండిన దాదినీడి చెరువు

● ఒట్టిపోయిన బోర్లు, బావులు, చెరువులు ● బీడుగా మారిన మాగాణి భూములు ● ఎండుతున్న పండ్ల తోటలు ● మూగజీవాలకు పశుగ్రాసం, తాగునీటి కొరత

వలేటివారిపాలెం, మార్చి 22 : మండలంలో కరువు కరాళ నృత్యం చేస్తోంది. వందలాది మంది కూలీలకు పనులు కల్పిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న అన్నదాతలు వర్షాలు లేక పదేళ్ల నుంచి కరువు దాటికి విలవిల్లాడుతున్నారు. పంటలు పండక రైతులే కూలీలుగా మారి బతుకుదెరువు కోసం దూరప్రాంతాలకు వలస వెళ్తున్నారు. చుండి, వలేటివారిపాలెం, అయ్యవారిపల్లె అంకభూపాలపురం, కళవళ్ల, నలదలపూరు తదితర గ్రామాలలో చెరువులు వర్షాలు లేక ఎండిపోయాయి. దీంతో ఆయా చెరువుల కింద ఉన్న మాగాణి భూములలో చిల్లచెట్లు పెరిగి బీడు భూములుగా మారాయి. వర్షాలు లేక బోర్లు బావులు ఒట్టిపోయాయి. అలాగే నిమ్మ, బత్తాయి, మామిడి తదితర పండ్ల తోటలు నిలువునా ఎండిపోతున్నాయి. మూగజీవాలు తాగునీరు, పశుగ్రాసం కొరతతో అల్లాడిపోతున్నాయి. రాళ్లపాడు రోళ్లపాడు, చుండి చెర్లోపాలెం రక్షిత మంనీటి పథకాల నుండి పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా లేక నీటిని కొనుగోలు చేసి తాగుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువులకు పశుగ్రాసం అందజేసి తాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు.



దాదినీడి చెరువు కింద మాగాణి భూముల్లో చెట్లు

ముసుగు దొంగలు మళ్లీ హల్‌చల్

● దోపిడీకి యత్నించిన ఇంటికి పట్టపగలే వచ్చి బెదిరింపు
● స్థానికులు అడ్డగించడంతో పరార్

కందుకూరు, మార్చి 22: కందుకూరు పట్టణంలో వారం రోజుల క్రితం ఓ ఇంట్లో దోపిడీకి విఫలయత్నం చేసి ఆ కుటుంబంలోని వారిని కొట్టి గాయపరిచి వెళ్లిన ముసుగు దొంగలు శుక్రవారం మళ్లీ హల్‌చల్ చేశారు. పట్టపగలే ఉదయం 9 గంటల ప్రాంతంలో తిరిగి అదే ఇంటికి వచ్చిన ముసుగుదొంగలు కత్తులతో బెదిరించి నగదు, బంగారం ఇస్తారా చంపేయమంటారా అంటూ హల్‌చల్ చేశారు. చుట్టుపక్కల వారు పరిస్థితిని గుర్తించి ముసుగుదొంగలను ప్రతిఘటించడంతో కత్తులతో బెదిరించి పరారయ్యారు. దోపిడీ దొంగలు ఇంత నిర్భీతిగా వ్యవహరించడంతో ప్రజల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతోన్నాయి. పట్టణంలోని కనిగిరి రోడ్డులో నివాసం ఉండే వ్యాపారి కనుమర్లపూడి శివరామకృష్ణ ఇంట్లో ఈనెల 16న అర్ధరాత్రి నలుగురు ముసుగు దొంగలు దోపిడీకి విఫలయత్నం చేసిన విషయం తెలిసిందే. ఆ దొంగల్లోనే ఇద్దరు శుక్రవారం ఉదయం ముసుగులు వేసుకుని మోటారుసైకిల్‌పై వచ్చి ఒకరు రోడ్డుపై ఉండగా మరొకరు మొదటి అంతస్తులోని శివరామకృష్ణ ఇంట్లోకి వెళ్లి కత్తితో బెదిరించి నానా హంగామా చేశాడు. పదిహేను నిమిషాల పాటు ముసుగుదొంగ ఇంట్లో నానా బీభత్సం చేయగా పరిస్థితిని గుర్తించిన చుట్టుపక్కల వారు ఒక్కొక్కరు గుమిగూడి పెద్దగా కేకలు వేసి ప్రతిఘటించడంతో ఆ దొంగ దర్జాగా కిందకు దిగివచ్చి దగ్గరకొస్తే పొడిచేస్తానని కత్తితో బెదిరించి మోటారుసైకిల్‌పై పరారయ్యారు. పట్టపగలు పట్టణ నడిబొడ్డున ఇంత దారుణం జరిగినా దొంగలు పరారయ్యేవరకు పోలీసులు ఆవైపు రాకపోవటం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారం రోజులుగా పోలీసు చర్యలు లేకపోవడం వల్లే దోపిడీ దొంగలు పట్టపగలే తెగబడ్డారని ప్రజలు విమర్శిస్తున్నారు. దొంగలు పరారైన మోటారుసైకిల్ నెంబరు ఆధారంగా పరిశీలించగా అది నకిలీ నెంబరని తేలింది.

ఇంటూరి పరామర్శ : టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం కనమర్లపూడి శివరామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలీసులు తక్షణం వారిని అరెస్టు చేయకుంటే రెండు మూడు రోజుల్లో డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ముసుగు దొంగల బరితెగింపుపై బీజేపీ నాయకులు గట్టమనేని హరిబాబు తదితరులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.



దోపిడీకి యత్నించి పరారవుతున్ననిందితులు

ప్రతి ఇంటికి పదిసార్లు వెళ్లి ఓటు అడగండి : బీద

● 200 మందికిపైగా టీడీపీలో చేరిక

అల్లూరు, మార్చి 22 : ఎన్నికల సమయానికి ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి పదిసార్లు వెళ్లి టీడీపీకి ఓటు వేయాలని అభ్యర్థించాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. అల్లూరు పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఆయన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీపై వ్యతిరేకత ఉందిలే అన్నట్టు నిర్లక్ష్యంగా వ్యవహిస్తే కుదరదని ప్రతి ఓటును కీలకంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బీద రవిచంద్ర, కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో మండలంఓని సింగపేట గ్రామానికి చెందిన వైసీపీ కీలక నాయకుడు బండి అమర్‌రెడ్డి తన అనుచరవర్గంతో, అల్లూరు బలిజపాలెంకు చెందిన మంగిశెట్టి సురేష్ ఆధ్వర్యంలో 15 మంది వైసీపీ కార్యకర్తలు, మండలంలోని పలు ప్రాంతాల నుంచి దాదాపు 200 మందికిపైగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రూప్‌కుమార్ యాదవ్, వేమిరెడ్డి కోటారెడ్డి, బీద గిరిధర్, బుల్లా కృష్ణారెడ్డి, రఫీమాలిక్, బండి శ్రీనివాసులు రెడ్డి, నీలపరెడ్డి హరీష్ రెడ్డి, మేడా శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పొనకా అర్షిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన బండి వర్గంతో బీద, కావ్య

బోడిగుడిపాడు సర్పంచు, మాజీ సర్పంచు...

దగదర్తి,(కావలి) : దగదర్తి మండలం బోడిగుడిపాడు సర్పంచు బొలిగర్ల రత్నం, మాజీ సర్పంచు బత్తల హజరత్తయ్యలు మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి టీడీపీలో చేరారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిలు వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నాయకులు అల్లం హనుమంతురావు, చేజర్ల ఇబ్రహీం, బొమ్మి సురేంద్ర, మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఆర్డీవో

బిట్రగుంట, మార్చి 22: బోగోలు మండలంలోని విశ్వనాథరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోగోలు ప్రాథమిక పాఠశాల, నాగులవరం ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కావలి ఆర్డీవో శీనానాయక్ శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలన్నారు. ఆయన వెంట తహసీల్దారు వెంకటరత్నం, ఎంపీడీవో జమీ ఉల్లా, ఆర్ఐ వాజీద్, వీఆర్వో కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో

ఒంటరి పోరాటం చేస్తున్నా.. ఆశీర్వదించండి!

అల్లూరు, మార్చి 22 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరి పోరాటం చేస్తున్న నన్ను ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి అల్లూరు పట్టణ పరిధిలోని చాకిరేవుగుంట, చింతగుంట, ఉడ్‌హౌస్‌పేట ప్రాంతాల్లో ఆయన తన సతీమణి శివప్రియతో కలసి ప్రచారం నిర్వహించారు.

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన



ముసునూరులో వైసీపీ రంగులు



వాయునందన ప్రెస్‌వీధిలో వైసీపీ జెండాలు

కావలి, మార్చి 22: కావలి పట్టణంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతోంది. కోడ్ అమలుకు అధికారపార్టీ అంటే అధికారులకు ఇంకా భయం పోయినట్లు లేదు. 50 ఇళ్లకు ఒక వలంటీరు, ప్రతి ప్రాంతానికి ఒక సచివాలయం, అందులో 10 మంది సిబ్బంది ఉన్నా ఎన్నికల్ కోడ్‌ను అమలు పరచాలంటే ఎందుకో భయపడుతున్నారు. రోడ్ల పైన ఉన్న ఫ్లెక్సీలను మాత్రం తొలగించారు. ఆ తర్వాత కోడ్‌ను అమలు పరచడంలో వెనుకంజ వేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదులు చేస్తేనే వాటిని తొలగిస్తున్నారే తప్ప ఎంసీసీ కమిటీ సభ్యులు ఎక్కడా తిరిగి చర్యలు చేపట్టడంలేదనే విమర్శలు ఉన్నాయి. స్థానిక వాయునందనప్రెస్ వీధిలోని ప్రధాన రోడ్డులో అందరికీ కనిపించేలా ఒక ఇంటిపై వైసీపీ జెండాలు రెపరెపలాడుతున్నా వాటిని తొలగించలేదు. ముసునూరు ట్రంకురోడ్డులో మాహాలక్ష్మమ్మ గుడి పక్కనే ఉన్న ఓ ఇంటి ప్రహరీకి వైసీపీ రంగులు వేసి ఉన్నా, ఆ ఇంటి ముందు పార్టీ జెండా దిమ్మెకు వైసీపీ రంగులు వేసి ఉన్నా పట్టించుకోవటంలేదు.

కేంద్ర బలగాల కవాతు

లింగసముద్రం, మార్చి 22 : మండలంలోని చినపవని, పెదపవని, ముత్యాలపాడు గ్రామాలలో శుక్రవారం గుడ్లూరు సీఐ బీవీవీ సుబ్బారావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం ఎస్సై బాలు మహేంద్రనాయక్, పాల్గొన్నారు.

కాకర్ల, వేమిరెడ్డిలను గెలిపించండి

జలదంకి, మార్చి 22: టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ ఐటీడీపీ నేత ఏగూరి రఘు ఆధ్వర్యంలో టీడీపీ బూత్ కన్వీనర్లు జలదంకి పంచాయతీలో శుక్రవారం శంఖారావం పేరుతో ఇంటింటి ప్రచారం చేశారు. మహదేవ, రాజా, జెన్నిబాబు, ఇస్మాయిల్, విక్రమ్ పాల్గొన్నారు.

కందుకూరులో ఇంటింటి ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న ఇంటూరి సౌజన్య, మహిళలు

కందుకూరు, మార్చి 22: తెలుగుదేశం శంఖారావం కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య శుక్రవారం పట్టణంలోని 21వ వార్డు పరిధిలో వెంకయ్యనాయుడు హాస్పటల్ సెంటర్, కాళిదాసువారి వీధి ప్రాంతాలలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వడ్లమూడి చెంచునారాయణ, పాకల మల్లికార్జున, వలేటి వెంకటేశ్వర్లు, యోగేశ్వరరావు, చీదెళ్ల పిచ్చయ్య, రాయుడు, సంగా పాండురంగారావు, రమణమ్మ, నారాయణమ్మ, విజయలక్ష్మి, సోమమ్మ పాల్గొన్నారు.

నన్ను నమ్మండి!

జలదంకి, మార్చి 22: దేవుడి మీద ప్రమాణం చేస్తున్నా... నన్ను నమ్మండి.. అందరికీ అందుబాటులో ఉంటా.. మళ్లీ మన ప్రభుత్వం వస్తే ఇళ్ల స్థలాల చదును బిల్లులు ఇప్పిస్తానని వైసీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం మండలంలోని జమ్ములపాలెంలో జరిగిన ఉదయగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తానరావు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, జడ్పీటీసీ మేదరమెట్ల శివలీల, సొసైటీ అధ్యక్షుడు కేతిరెడ్డి రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణక్రాకకు బైక్‌ర్యాలీ నిర్వహించి అక్కడ బహిరంగసభలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డిపై విమర్శలు చేశారు.

రామాంజనేయులుపై దాడి దుర్మార్గం

కందుకూరు, మార్చి 22: మాజీ ఐఏఎస్ అధికారి, పత్తిపాడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులుపై వైసీపీ రౌడీమూకలు దాడిచేయడం దుర్మార్గమైన చర్య అని టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఎన్నికల విధులకు వలంటీర్లను దూరంగా ఉంచాలని ఎన్నికల కమిషన్ ఆదేశించినా పట్టించుకోకుండా వైసీపీ అభ్యర్థులు వలంటీర్లు ద్వారా తాయిలాలు పంపిణీ చేయించడాన్ని ప్రశ్నిస్తే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు, నాయకులపై దాడిచేయటం అప్రజాస్వామికమని ఆందోళన వ్యక్తం చేశారు. దాడిచేసిన వైసీపీ రౌడీమూకలను, వారికి సహకరించిన ఆపార్టీ అభ్యర్థి బలసాని కిరణ్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్‌ఆర్ పాలెంలో వైద్య శిబిరం

లింగసముద్రం, మార్చి 22 : మండలంలోని ఆర్‌ఆర్ పాలెంలో పది రోజుల నుంచి జ్వరాలు వ్యాపిస్తుండడంతో లింగసముద్రం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇంటింటికి తిరిగి జ్వరపీడితులను గుర్తించి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని శుక్రవారం కూడా కొనసాగించారు. వైద్యాధికారి డాక్టర్ అనురాధ, సిబ్బంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ నెల 24న జరుగు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని 16 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార సంచులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సూపర్‌వైజర్ శ్రీమన్నారాయణ, సీహెచ్‌వో జి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల ప్రతిజ్ఞ

బిట్రగుంట, మార్చి 22: బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలియచేయడమే లక్ష్యమని అంగన్వాడీ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం బోగోలు మండలం చెంచులక్ష్మీపురంలోని అంగన్వాడీ-2 కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు జరిగాయి. పౌష్టికాహారం తీసుకోక పోవడం వలన జరిగే నష్టాలను సూపర్ వైజర్ కోటేశ్వరి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జోత్స్న, ఎంఎల్‌హెచ్‌పీ జాన్, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మాఫియాలో దొరికిపోవడంతో టీడీపీపై అసత్య ప్రచారాలు

కందుకూరు, మార్చి 22: వైజాగ్ పోర్టులో సీబీఐకి దొరికిన దాదాపు రూ.50 లక్షల విలువైన డ్రగ్స్ వెనుక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డిల హస్తం ఉందని, అడ్డంగా దొరికిపోయామనే భయంతోనే తెలుగుదేశం పార్టీ నేతలపై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ విమర్శించారు. ఇంటర్‌పోల్ ద్వారా వచ్చిన సమాచారంతో సీబీఐ అధికారులు తనిఖీలు చేస్తుంటే రాష్ట్ర అధికారులు అడ్డుపడాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీనివెనుక ఉన్న పెద్దలెవరో బయటకు తీయాలని డిమాండ్ చేశారు. విశాఖను పరిపాలనా రాజధానిగా కాదు డ్రగ్స్‌కు రాజధానిగా చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని, డ్రగ్స్ మాఫియా వెనుక ఉన్న విజయసాయిరెడ్డి నెల్లూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్నందున ఆయనను ఓడించేందుకు తెలుగుయువత కంకణం కట్టుకుంటుందని పేర్కొన్నారు.